WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

సంపుటి - 21 | పేజీలు -12 + 8 | సంచిక 320 | వెల - 7

సోమవారం, ఆగస్టు 4, 2025

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సమాజం బాగుంటేనే మనం బాగుంటాం



- మన ఆలోచన తీరు మారితేనే మార్పు సాధ్యం
- ఐ- ఫోకస్ మిషన్ "మైత్రి వారధి"లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):** మన చుట్టూ ఉండే సమాజం బాగుంటేనే మనం బాగుంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే మన ఆలోచన తీరు మారాలని అభిప్రాయపడ్డారు. ఆది వారం "ఐ- ఫోకస్" మిషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ మిని శిల్పారామంలో నిర్వహించిన "మైత్రి వారధి" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2లో



### 968 టీఎంసీల వాటా వినియోగించుకునేలా

# ప్రాజెక్టుల నిర్మాణం

**పెద్దపల్లి ప్రతినిధి /గోదావరి ఖని, ఆగస్టు 03(నినాదం):**

- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం
- తుమ్మిడి హెట్టి, ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహా దారు వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామ గుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మె ల్యే లు మేడిపల్లి సత్యం,చింతకుంట విజయ రమణారావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అంబే ద్కర్ చౌరస్తాలోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామ గుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక ▸▸వివరాలు 2లో

8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ
రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధర్మపురి లో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు 11 లో

### మహిళల ఆర్థిక స్వావలంబనకై

# ప్రభుత్వం చేయూత

- జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క





**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం):** మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ▸▸వివరాలు 2లో

### ప్రజలకు చేరువయ్యేందుకే

# పాదయాత్రలు



- నిజామాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం
- మాజీ సీఎం అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్, (నినాదం):** స్థానికల సంస్థల ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే ఆధారంగా స్థానిక ఎన్నికల్లో గెలిచే వారికే సీట్లు ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు ఇస్తామని ఉద్ఘాటించారు. కొత్త వారు వచ్చినా పాత నేతలకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ఆదివారం నిజామాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. పాలనలో మహిళా సాధికారతకు ▸▸వివరాలు 2లో

### సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లు

# చరిత్ర సృష్టించాయి

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**హైదరాబాద్, (నినాదం):** భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. భారతదేశం ఏ దేశం మీద కావాలని దాడి చేయదని.. ఆత్మరక్షణ కోసం మాత్రమే దాడి చేస్తుం దని చెప్పుకొచ్చారు. ఆదివారం గచ్చిబౌలిలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఆర్టీవో చైర్మన్ సతీష్‌రెడ్డి, ▸▸వివరాలు 2లో



# హృదయవిదారకం

- కాలువలోకి దూసుకెళ్లిన వాహనం
- డ్రైవర్ సేఫ్, బలైపోయిన 11 మంది
- స్పందించిన సీఎం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

**ఉత్తరప్రదేశ్ , (నినాదం):** ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో జరిగిన హృదయవిదారక ప్రమా దం అందరినీ కలచివేస్తుంది. పృథ్వీనాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు బొలెరో కారులో బయలుదేరిన 15 మంది ప్రయాణికులు, ఊహించని విధంగా ఘోర దుర్ఘటనకు గురయ్యారు.

వివరాలు 2లో..

### రికార్డులన్నీ

# మాయం

### ధర్మస్థలలో మరో షాకింగ్ ఘటన

### దేశవ్యాప్తంగా ఆందోళన



**బెంగళూరు, (నినాదం):** ధర్మస్థల ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో మరో సంచలనం చోటు చేసుకుంది. ఈ ధర్మస్థలలో దాదాపు 15 ఏళ్లలో చోటు చేసుకున్న అసహజ మరణాలకు సంబంధించిన రికార్డులన్నీ మాయమయ్యాయి. ▸▸వివరాలు 2లో



### నీటి చుక్క కూడా తెలంగాణ వాటా

# వదులుకునే ప్రసక్తే లేదు

- కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం
- బనకచర్ల ప్రాజెక్టును ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది
- గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం/ ముదిగొండ, నినాదం:** కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదనిడిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ▸▸వివరాలు 2లో

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



**హైదరాబాద్, (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ▸▸వివరాలు 2లో

# ఎవరూ తప్పించుకోలేరు

### మంత్రి టీజీ భరత్...



**కర్నూలు, (నినాదం):** మద్యం కేసులో మంత్రి టీజీ భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నూటికి నూరు శాతం లిక్కర్ స్కాం జరిగిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ప్రవేశపెట్టి ప్రజలను నిలువునా దోచుకుందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ

### బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం

# కావాలనే నాన్చుతుంది

- ఎల్బీనగర్ ప్రాంతంలో ప్రజల ట్రాఫిక్ కష్టాలు నాకు తెలుసు
- ఎంపీగా ఉన్నప్పుడే రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేశాను
- ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం 541 కోట్లు మంజూరు చేయించాను
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** ఎల్బీనగర్ నుండి పెద్ద అంబర్ పేట వరకు సుమారు 650 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే 6కి.మీ ఎలివేటెడ్ కారిడార్ కు సంబంధించి వనస్థలిపురం జంక్షన్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. NH ఎస్.ఈ ధర్మారెడ్డి, పలువురు ఆర్ అండ్ బి అధికారులు ఎలివేటెడ్ కారిడార్ ప్రపోజల్స్, ▸▸వివరాలు 2లో

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం

*జిల్లాలోని బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు. మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం.*

- క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతి
- ఘటనపై విచారణ జరపాలి: సీఎం చంద్రబాబు
- ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి కొలుసు
- బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర



వివరాలు 5లో..



**బాపట్ల, (నినాదం):** వెంటనే అప్రమత్తమైన అధికారులు క్వారీలో సహాయక చర్యలు చేపట్టారు. బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగటం సర్వసాధారణం అయిపోయింది. క్వారీల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీ ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో పాటు మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

### సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లు

# చరిత్ర సృష్టించాయి

పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. పెహల్గాం దాడుల్లో అమరులైన వీరులను స్మరిస్తూ వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమని కొనియాడారు వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని వెంకయ్య నాయుడు తెలిపారు. కులాన్ని, మతాన్ని, భాషను, వర్గాన్ని ఉపయోగించి కొన్ని సంస్థలు గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నీరు, నింగి, నేల ప్రతి దానికి శక్తి ఉందని తెలిపారు. భారతదేశానికి పోరాడే శక్తి ఉంది.. భారత ప్రభుత్వం ఎప్పటికీ మన దేశ పౌరుల కోసం మాత్రమే పనిచేస్తోంది.. ఇతర దేశాల ఒత్తిడికి లొంగదని ఉద్ఘాటించారు. ఎవరి పని వాళ్లు చిత్తశుద్ధితో చేస్తే అదే దేశభక్తి అవుతుందని సూచించారు. సిందూర్, మహదేవ్ ఆపరేషన్లలో పాల్గొన్న త్రివిధ దళాలకు శుభాకాంక్షలు తెలిపారు. 22 నిమిషాల్లోనే లక్ష్యాన్ని చేదించడం, సిందూర్, మహదేవ్ ఆపరేషన్లని ముగించడం అద్భుతమని ప్రశంసించారు. ఏబీఆర్ఎస్ఎం అనేది ఒక టీచర్స్ యూనియన్ అని.. అయినప్పటికీ ఈ సంస్థ దేశభక్తి కోసం కృషి చేయడం అభినందనీయమని కీర్తించారు. ఆపరేషన్ సిందూర్ కొత్త చరిత్రను సృష్టించిందని ఉద్ఘాటించారు. పెహల్గాంకు బదులుగా భారత సైన్యం ఆపరేషన్ మహదేవ్ చేపట్టి పెహల్గాం ఉగ్రవాదులను మట్టుపెట్టారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. ఆపరేషన్ సిందూర్ కేవలం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం కాదని వెంకయ్య నాయుడు వెల్లడించారు. సాధారణ పౌరులకు ప్రమాదం లేకుండా ఆపరేషన్ చేపట్టడం త్రివిధ దళాల ప్రతిభకు నిదర్శనంగా చెప్పొచ్చని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు చాలా దేశాలు ఇండియాకు మద్దతివ్వడాన్ని చెప్పుకొచ్చారు. మూడు దేశాలు మాత్రమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించాయని తెలిపారు. పాకిస్తాన్ చేసే ఎదురు దాడులను భారత త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ఆత్మ నిర్భర్ భారత్ ప్రాజెక్టుకు ఆదర్శంగా నిలిచిందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# హృదయవిదారకం

భారీ వర్షాల మధ్య, ఇటియాథోక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్వా బహుతా రెహ్రా మోడ్ సమీపంలో కారు అదుపు తప్పి సరయు కాలువలో దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మోతీగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహాగావ్ నివాసితులు. వీరిలో ఐదుగురు మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారు. బీనా (35), కాజల్ (22), మహక్ (12), దుర్గేష్, నందిని, అంకిత్, శుభ్, సంజు వర్మ, అంజు, సౌమ్య వంటి వారు ఈ ప్రమాదంలో మరణించారు. ఎక్కువ మంది ఒకే కుటుంబానికి చెందినవారు కావడం ఈ దుర్ఘటనను మరింత విషాదకరంగా మార్చింది. డ్రైవర్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. స్థానికులు చెప్పిన ప్రకారం, కారు డోరు తెరుచుకోక పోవడంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. లోపల ఉన్నవారు తమ ప్రాణాల కోసం వేడుకున్నా, కారు అద్దాలు పగలగొట్టి కొందరిని రక్షించే ప్రయత్నం జరిగినప్పటికీ, చాలా మందిని కాపాడలేకపోయారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. స్పందించిన సీఎం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఘటన గురించి తెలుసుకుని, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆదేశించారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి, సరైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు సూచించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ దుర్ఘటన రోడ్డు భద్రతపై మరోసారి ఆలోచించేలా చేస్తోంది. భారీ వర్షాల సమయంలో రోడ్లు జారుడుగా మారడం, వాహనాల అదుపు కోల్పోవడం వంటి సమస్యలు ఇలాంటి విషాదాలకు దారితీస్తున్నాయి. ఈ ఘటన బాధిత కుటుంబాలకు మాత్రమే కాక, అనేక మందికి ఒక హెచ్చరికలా మారింది.

## ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు

ప్రాధాన్యం ఇస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీపై అధ్యయనం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలతోనే పాదయాత్ర ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఈ పాదయాత్రపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్రలు చేస్తున్నామని ఉద్ఘాటించారు మహేష్ కుమార్ గౌడ్. మాజీ సీఎం కేసీఆర్ అప్పులు చేసి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్‌వి కుల రాజకీయాలని ఆక్షేపించారు. బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా ఎల్లో జర్నలిజం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ఏనాడైనా బీసీల గురించి కవిత మాట్లాడారా అని మహేష్ కుమార్ గౌడ్ నిలదీశారు.

# రికార్డులన్నీ మాయం

ఈ విషయం ఆర్టీఐ చట్టం ద్వారా ఆదివారం బహిర్గతమైంది. 2000 నుంచి 2015 మధ్య బెళ్తంగడి పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమైన మహిళలు, యువతులు, బాలికలకు చెందిన రికార్డులన్నీ గల్లంతయ్యాయి. ఈ మేరకు ఆర్టీఐ కార్యకర్త జయంత్ ఆదివారం వెల్లడించారు. ఇదే సమయంలో అనుమానాస్పద మరణాలపై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయని ఆయన గుర్తు చేశారు. అయితే తాను వందకు పైగా మహిళలు, యువతుల మృతదేహాలను పూడ్చిపెట్టానంటూ ఒక పారిశుద్ధ్య కార్మికులు ప్రకటించిన వేళ.. పోలీస్ స్టేషన్‌లో రికార్డులు మాయం కావడం సంచలనం సృష్టిస్తోంది. అదీకాక.. ఈ రికార్డులన్నీ ఒక క్రమ పద్ధతిలో మాయం చేసినట్లు ఆర్టీఐ దరఖాస్తు ద్వారా వెల్లడైందని జయంత్ పేర్కొన్నారు. అయితే ఇదే అంశంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)కు ఫిర్యాదు చేసినట్లు జయంత్ వివరించారు. ఒక యువతి మృతదేహాన్ని అక్రమంగా పాతపెట్టడం తాను చూశానని.. అధికారులు సైతం అక్కడే ఉన్నారని జయంత్ సంచలన విషయం వెల్లడించారు. ఈ నేపథ్యంలో సదరు మృతదేహాన్ని సిట్ అధికారులు వెలికి తీయాల్సి ఉందన్నారు. అయితే ఈ యువతుల గల్లంతుపై పోలీసుల పనితీరు తెలుసుకోవడానికి చాలా కాలంగా ఆర్టీఐను ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. ఆ క్రమంలో ఆచూకీ గల్లంతైన వ్యక్తులు, వారి ఫొటోలను తాను చాలా కాలం క్రితమే బెళ్తంగడి పోలీసులను అడిగినట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫొటోలు, వాల్ పోస్టర్లు, పోస్ట్‌మార్టం నివేదికలు అన్ని ఒక పథకం ప్రకారం పోలీసులు నాశనం చేశారని వివరించారు జయంత్. దీనిపై శనివారం సిట్ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. గతంలో యువతి మృతదేహం పోలీసులకు లభించిందని.. అయితే వారు ఆ మృతదేహాన్ని అత్యంత దారుణంగా పాతిపెట్టారని చెప్పారు. ఇప్పుడు మృతదేహాలకు సంబంధించిన అవశేషాలు లభించినా.. వాటిని వేటితో సరి పోల్చుతారని ఆర్టీఐ కార్యకర్త జయంత్ ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. దీనిపై ఇంతగా ఎవరు ప్రభావం చూపించారని ప్రశ్నించారు. ఈ రికార్డులను కంప్యూటర్ బ్యాక్ అప్ ద్వారా వెనక్కి తీయాల్సిన అవసరం ఉందని జయంత్ అభిప్రాయపడ్డారు. దేనికి ఆధారం లేకుండా నాశనం చేశారంటే ఎలా నమ్మాలని, దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపాలన్నారు. మరోవైపు తన వెనుక ఎవరూ లేరని ఆర్టీఐ కమిషనర్ కుండబద్దలు కొట్టారు. ఈ అంశం తనపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. అందుకే వీటిని తేల్చాలని తాను నిర్ణయించుకున్నానని స్పష్టం చేశారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా, ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతుల తో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి నిధులు సిద్ధంగా ఉన్నాయని, లబ్దిదారులు నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి ఆయా దశలను అనుసరిస్తూ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పూర్తిగా మాఫీ చేస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. కాగా, పోడు పట్టాలను ఇప్పటికే అర్హులను గుర్తించి పంపిణీ చేశామని, ఇంకనూ కొంతమంది అర్హులు మిగిలి ఉన్నందున వారికి కూడా పోడు పట్టాలు అందించేందుకు చొరవ చూపాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరగా, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ★ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు.(ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటి లో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..... 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్‌లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# 968 టీఎంసీల వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం



రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మూరు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల, పొట్యాల పురం మొదలగు గ్రామాలకు,17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం మంత్రి శ్రీధర్ బాబు సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు.ఏ.పీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని,దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం,పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు.సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ,నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం,పెద్దపల్లి ఉన్నాయని,ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు.ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు.8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని, రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రిగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి,సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్,కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని, ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు.లారీ యాజమానులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని,ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సమాజం బాగుంటేనే మనం బాగుంటాం

మనం నడక నేర్చింది మొదలు చివరి శ్వాస వరకూ మన కోసం పరుగులు పెడుతూనే ఉన్నామని, ఈ ప్రయాణంలో సమాజం గురించి పట్టించుకునే తీరిక ఉండటం లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సమాజం అంటే కేవలం నలుగురు మనుషులు కాదు. మన చుట్టూ ఉండే మనుషులు అని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మనలో చాలా మంది సమాజం కోసం ఏదో చేయాలని అనుకుంటారని , కానీ... నా ఒక్కడి వల్ల ఏమవుతుందిలే అనుకుంటూ వెనకడుగు వేస్తుంటారన్నారు. అదే మన పెద్ద బలహీనత అన్నారు. నిజానికి ఒంటరిగా ఏం సాధించలేమని, అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే మార్పు సాధ్యం అవుతుందన్నారు. యువత తలుచుకుంటే అసాధ్యం అంటూ ఏదీ లేదన్నారు. వారు తమ శక్తిని వెలికి తీసి, దాన్ని సమాజం కోసం వినియోగిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయన్నారు. ఆ దిశగా అడుగు వేయాలని యువతకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికి యువ శక్తి తోడైతే శక్తిమంతమైన, ఆదర్శవంతమైన తెలంగాణ నిర్మితమవుతుందన్నారు. మీ కలలు నిజమయ్యేలా మా ప్రభుత్వం ఒక వారధిగా ఉంటుందని యువతకు హామీ ఇచ్చారు. మీరు ముందుకు నడవండి... కొత్త ఆలోచనలకు పదును పెట్టండి... సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. సమాజం కోసం ఐ ఫోకస్ మిషన్ పాటు పడుతున్న తీరు ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఈ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. కార్యక్రమం లో ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వర రావు, ఐ–ఫోకస్ మిషన్ నిర్వాహకులు వాసుదేవ శర్మ పాల్గొన్నారు.


# రష్యాలో భారీ విస్ఫోటనం

రష్యా: ఇటీవల రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే రష్యాలోని కురిల్ దీవులలో ఆదివారం మరో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రత నమోదైనట్లు జపాన్ వాతావరణ శాఖ, యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ నిర్ధారించాయి. అంతకుముందు, శనివారం అర్ధరాత్రి కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం బద్ధలైంది. గతవారం ఏర్పడిన భూకంప ప్రకంపన వల్లే 600 ఏళ్ల తర్వాత ఈ విస్ఫోటనం జరిగినట్లు తెలుస్తోంది.స్మిత్సోనియన్ ఇన్స్టిట్యూషన్ గ్లోబల్ వాల్కనో ప్రకారం 1550 సంవత్సరం తర్వాత తొలిసారి క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం పేలింది. రష్యన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసిన వీడియోలో అగ్నిపర్వతం నుంచి భారీ బూడిద మేఘం వెలువడటం గమనించవచ్చు. దీంతో ఆ చుట్టుపట్ల ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. ఈ విస్ఫోటనం తర్వాత రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీని కారణంగా అనేక విమానాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.

### బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం

# కావాలనే నాన్చుతుంది

డిజైన్స్ మంత్రికి వివరించారు. ప్రపోజల్స్,డిజైన్స్ పరిశీలించిన మంత్రి త్వరగా కేంద్రం అనుమతి పొంది,పనులు ప్రారంభించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై NH అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్డీసి(రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్)చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, పలువురు కార్పొరేటర్లు,స్థానిక నేతలు మంత్రి వెంట కాలినడకన నడుస్తూ మంత్రి దృష్టికి పలు అంశాలు తీసుకువచ్చారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి మంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గౌరెల్లి,వలిగొండ భద్రాచలం గ్రీన్ ఫీల్డ్ హైవే,బాట సింగారం,బండరావిరాల ప్రాంతాల జాతీయ రోడ్లు టెండర్ ప్రక్రియకు చేరుకున్నాయని అన్నారు. ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో రోడ్ల కనెక్టివిటీ పెంచి, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మంత్రి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో రోడ్లకు క్లియరెన్స్ ఇప్పిస్తూ,నిధులు మంజూరు చేయిస్తున్నారని మంత్రి కోమటి రెడ్డి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్బీనగర్ ప్రాంత ప్రజల ట్రాఫిక్ కష్టాలు తనకు తెలుసనీ, ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేశాననీ మంత్రి గుర్తు చేశారు. ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం 541 కోట్లు మంజూరు చేయించానన్నారు. 6లేన్ల రోడ్డు మంజూరు కాగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అందులో నాలుగు వెహికల్ అండర్ పాస్ లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.ఇప్పుడు రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా ఉన్నాను కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా సుమారు 650 కోట్ల వ్యయంతో ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపడతామని, ఈ కారిడార్ ప్రత్యేకమైందని,ఎల్బీనగర్ నుండి హయత్ నగర్,పెద్ద అంబర్ పేట వరకు,ఓ ఆర్ ఆర్ మీదుగా ఎలివేటెడ్ కారిడార్ ఉంటుందని పేర్కొన్నారు. వనస్థలిపురం నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు సుమారు 6కి.మీ మెట్రో రైలు మార్గం గుండా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీనీ కలుస్తామని అన్నారు.2300 కోట్లతో గౌరెల్లి, వలిగొండ, భద్రాచలం గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరైందని, ఇప్పటికే వలిగొండ తొర్రూరు మధ్య నిర్మాణ పనులు పూర్తయ్యాయి అన్నారు. తొర్రూరు భద్రాచలం మధ్య రోడ్డు పనుల కోసం టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఆందోల్ మైసమ్మ నుండి విజయవాడ వరకు 375 కోట్లతో రోడ్డు నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని ఈ మధ్య 17 బ్లాక్ స్పాట్స్ (యాక్సిడెంట్ స్పాట్స్) గుర్తించామని,యాక్సిడెంట్ జరిగి ఏ ఒక్క ప్రాణం పోకుండా రోడ్డు నిర్మాణం చేయడమే తమకు అత్యంత ప్రాధాన్యం అన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లేందుకు విమాన ప్రయాణం ద్వారా మొత్తం 5 గంటల సమయం పడుతుందని,కానీ రోడ్డు మార్గం ద్వారానే రెండు గంటల్లో చేరుకునేలా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేయబోతున్నామని తెలిపారు.



# క్రమశిక్షణతో కూడిన అభ్యాసం అభివృద్ధికి సోపానం

**డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్**

**ఘనంగా మహేంద్ర వర్శిటీ స్నాతకోత్సవం**

**956 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టా, 21 మందికి బంగారు పతకాలు ప్రదానం**










**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** 'ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన అభ్యాసం అభివృద్ధికి సోపానమని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. ఈ ప్రపంచంలో ప్రతి వ్యక్తి ఎదుగుదలకు, కాలానుగుణంగా శాస్త్ర సాంకేతిక విజ్ఞానమును నేర్చుకోవడం అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహీంద్రా యూనివర్సిటీ నాలుగో స్నాతకోత్సవ వేడుకలు బహుదూర్‌పల్లి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, తన కలలు సహకారం చేసుకోవాలని ఆశలతో ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారని పేర్కొన్నారు. కలలు సాకారం కావాలంటే కఠోరమైన దీక్ష, సమయస్ఫూర్తి, సహనం, ఓర్పుతోపాటు ఇతరులతో కలసి పని చేయడం, తాను చేసే పనిలో నైపుణ్యం అలవర్చుకోవడం నేర్చుకోవాలని సూచించారు. తాను నిర్వహించే విధులలో అవరోధాలు కలియకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకుంటూ నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం కనిపించాలని ఆయన తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఒకే దిశగా వలస వెళ్లే పక్షుల్లా కలిసి విధులు నిర్వహిస్తూ కావలసిన నైపుణ్యాన్ని అభివృద్ధి పరుచుకుంటూ జీవిత లక్ష్యాలను చేరుకొనుటకు ఎదగాలన్నారు. ప్రతి వ్యక్తిలో స్వీయ నమ్మకాలను జయించగల సామర్థ్యం ఉందన్న విశ్వాసం ఉండాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లు ధైర్యంగా ఎదుర్కొంటేనే మన లక్ష్యాలను చేరుకొనుటకు ఆలోచనలను అమలు చేయుటకు ఎంతగానో దోహదపడతాయని మనలోని నైపుణ్యాలను వెలికి తీసి మహనీయులుగా మలిచే విధంగా మనల్ని మనలా మారుస్తాయన్నారు. అనంతరం మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా తీర్చిదిద్ది ఉజ్వల భవిష్యత్తు కలిగిన రూప శిల్పులుగా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు. యువత మనోధైర్యంతో లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ లక్ష్యాలను చేరుకొనుటకు అనువైన విజ్ఞానమును అందిపుచ్చుకొని మెరుగైన ప్రపంచ నిర్మాణం వైపు అడుగులు వేయాలన్నారు. కరుణ, విమర్శనాత్మక ఆలోచన, నైతికత వంటి విలువలు అలవర్చుకోవాలన్నారు. విశ్వాసం, ఆచరణ అనేవి ప్రపంచాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలన్నారు. విద్యార్థులు విలువలకు కట్టుబడి జీవించాలని కోరారు. సుస్థిరత, సమ్మిళితత్వం, న్యాయం వంటి వాటిపై ఆధారపడిన ప్రపంచాన్ని నిర్మించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులూ మేదురి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కీర్తి ప్రతిష్ట ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందేలా చూడవలసిన బాధ్యత నేటి యువతరం పైనే ఉన్నదని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాలను చేరుకొనుటకు, ఉత్తమమైన భవిష్యత్తు ఏర్పరచుకొనుటకు క్రమశిక్షణతో కూడిన విద్య, దూరదృష్టి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి సమస్యను నేర్పరితనముతో అలవోకగా పరిష్కరించుకునే నైపుణ్యం అలవర్చుకుంటే ఎంతటి కఠినతరమైన సమస్య ఉత్పన్నమైన సమయస్ఫూర్తితో, నేర్పరితనముతో పరిష్కారం పొందవచ్చు అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లుగా గొప్పగా కలలు కనాలని ఆ కలలను సాకారం చేసుకొనుటకు కావలసిన శ్రమను అలవర్చుకోవాలని అప్పుడే కలలు సాకారం అవుతాయని సూచించారు. మహీంద్రా యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులను ఉన్నత లక్ష్యాలు చేరుకొనుటకు వారి కలలను సాకారం చేసుకునే విధంగా ఆలోచనా శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. మా విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా, సరికొత్త ప్రపంచ నిర్మాణానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎంబీఏ (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), ఎల్ఎల్బీ (బాచిలర్ ఆఫ్ లా), ఎంఏ (మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్), బీటెక్ నానో టెక్నాలజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఇది తొలి స్నాతకోత్సవం అన్నారు. మహీంద్రా యూనివర్సిటీ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు, టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి మాట్లాడుతూ విభాగాల మధ్య అనుసంధానం చేసే వాళ్లు, వ్యవస్థలను ప్రశ్నించే వాళ్లు, నూతన ఆవిష్కరణలు చేసే యువత అవసరం అధికంగా ఉందన్నారు. పరిశ్రమలతో సహకారం మరింత బలపడే దిశగా ముందుకు సాగుతోందన్నారు. టెక్ మహీంద్రా ఈ విషయంలో భాగం కావడం గర్వంగా ఉందని వివరించారు. ఈ స్నాతకోత్సవ వేడుకల సందర్భంగా ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎడ్యుకేషన్ స్కూల్స్‌కి చెందిన 943 మంది విద్యార్థులకు, 13 మంది పీహెచ్‌డీ స్కాలర్లకు డిగ్రీలు ప్రదానం చేశారు. అత్యంత ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు.

ఈ సందర్భంగా బయోటెక్నాలజీ ల్యాబ్స్‌ను జీవీ ప్రసాద్, ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. సెంటర్ ఫర్ రిస్క్ మేనేజ్‌మెంట్‌ను ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. ఈ స్నాతకోత్సవానికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, అతిథులు హాజరయ్యారు.

పంకజ్ పాలిమర్స్ లిమిటెడ్
CIN: L24134TG1992PLCO14419
రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105 సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ-500003. టెలిఫోన్ నెం. (040) 27897743/27897744
వెబ్‌సైట్: www.pankajpolymers.com, ఇ-మెయిల్: info@pankajpolymers.com

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు

కంపెనీలు (నిర్వహణ & పరిపాలన) రూల్స్, 2014తో చదవబడు కంపెనీల చట్టము 2013లోని సెక్షన్ 110ని అనుసరిస్తూ తేది: 27 జూన్, 2025 గల పోస్టల్ బ్యాలెట్ నోటీసు ప్రకారం ప్రతిపాదించిన విధంగా తీర్మానాలు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ రూపములో కంపెనీ యొక్క సభ్యులచే ఆమోదించబడినవి.
మెస్సర్స్ ఎన్. మాధవి & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ యొక్క తేది: 1 ఆగస్టు, 2025 గల స్క్రూటినైజర్స్ నివేదికపై ఆధారపడి పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయము వద్ద 2 ఆగస్టు, 2025న మ. 02.30 గం॥లకు ప్రకటించబడినవి.

| వివరములు | షేర్ హోల్డర్ల సంఖ్య | ఈక్విటీ షేర్ల సంఖ్య | ఈక్విటీ షేర్ల యొక్క పెయిడ్‌అప్ వాల్యూ (రూ.లలో) | మొత్తం పెయిడ్‌అప్ ఈక్విటీ క్యాపిటల్ యొక్క % |
|---|---|---|---|---|
| (ఎ) స్వీకరించబడిన మొత్తం ఓట్లు | 80 | 165937 | 1659370 | 2.99 |
| (బి) తగ్గించిన: చెల్లని ఓట్లు | 0 | 0 | 0 | 0.00 |
| (సి) తగ్గించిన: గైర్హాజరైన ఓట్లు | 1 | 1 | 10 | 0.00 |
| (డి) నికరముగా చెల్లుబాటయ్యే ఓట్లు | 79 | 165936 | 1659360 | 2.99 |

స్క్రూటినైజర్ నివేదిక ప్రకారం తీర్మానానికి సంబంధించి మొత్తం చెల్లుబాటగు ఓట్లకు వ్యతిరేకముగా మరియు అనుకూలముగా ఓట్ల యొక్క పూర్తి శాతం, వారి పేరున నమోదు చేయబడిన షేర్ల యొక్క చెల్లించిన విలువపై ఆధారపడి షేర్ హోల్డర్ల యొక్క ఓటింగ్ హక్కుల లెక్కింపు దిగువ విధంగా ఉన్నవి.

| తీర్మాణ నెం. | మొత్తం చెల్లుబాటగు ఓట్లు (ఎ) | అనుకూలముగా పడిన ఓట్లు (బి) | వ్యతిరేకంగా పడిన ఓట్లు (సి) | అనుకూలముగా పడిన ఓట్ల శాతం (బి/ఎ*100) | వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం (సి/ఎ*100) |
|---|---|---|---|---|---|
| 1 | 165936 | 165696 | 240 | 99.86 | 0.14 |
| 2 | 165936 | 165696 | 240 | 99.86 | 0.14 |

తీర్మాణాలు అవసరమైన మెజార్టీతో షేర్ హోల్డర్లచే ఆమోదించబడినవి.

పంకజ్ పాలిమర్స్ లిమిటెడ్ తరఫున
సం/-
పరాస్ గోయల్
Jt. మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 2 ఆగస్టు, 2025

IN THE COURT OF THE II ADDLSENIOR CIVIL JUDGE, MEDCHAL- MALKAJIGIRI DISTRICT, :AT KUSHAIGUDA
O.S.No. 501 OF 2025

BETWEEN:
1. Siddula Narsamma, W/o. Late. Siddula Yadagiri,Aged about 74 years, Occ: House wife,
2. Siddula Dhanalaxmi, W/o. Late Siddula Narender,Aged about 45 years, Occ: Pvt. Employee,
3. Siddula Yashahwini, D/o. Late Siddula Narender,Aged about 25 years, Occ: Student,
4. Siddula Yashwanth Sai, S/o. Late Siddula Narender,Aged about 23 years, Occ: Student.All are R/o. H.No. 1-93/1/4/B, Veera Reddy Nagar,Boduppal, Medipally Mandal,Medchal-Malkajigiri District-500092.

... Plaintiffs

AND

Bantu Srishailam & 2 others.

...Defendants

NOTICE

To,
D-3) All Concerned,
WHEREAS the above-named plaintiffs filed the above suit against you and another's for declaring the plaintiffs as legal heir of late Siddula Yadagiri, in respect of the below schedule property:

SCHEDULE PROPERTY
All that piece and parcel House bearing No.1-93/1/4/B, Plot No.2 part, inSy.No.261, admeasuring 133 Sq.yards or 111.18 Sq.mtrs, situated at Boduppal Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajigiri District and bounded by :-
North: Plot No.1, South: Plot No.2/part
East: 30' wide Road, West: Plot No.5

PLEASE take notice that the suit stands posted to 22.08.2025 for your appearance.If having any objections from anybody, you are required to appear before the Hon'bleCourt on 22.08.2025 at 10-30 AM in person or through an Advocate, failing which, thematter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-
CH. VENKAT REDDY
Advocate
Counsel for the plaintiffs
Cell.No.9396693690

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM XIV ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT: ATHAYATHNAGAR

Between: O.S.No.644 of 2025
Nilesh Kumar Adatiya

...Plaintiffs

AND
1.The Tahasildar, Abdullapurmet Mandal, R.R.District
2.All Concerned

...Defendants

NOTICE

To,
All Concerned.
Please take notice that the above named plaintiff i.e., Nilesh Kumar Adatiya, S/o Late Sri Pradeep Kumar Adatiya,Age:47 years ,Occ: Bussiness R/O: Plot No 46, Phase III, Bhavana Enclave,Krishnakunj, New Bowenpally, Secunderabad, Hyderabad -500011,has filed the above said suit against the defendants, 1. The Tahsildar, Abdullapurmet Mandal, Rangareddy District,2 All Concerned for legal heir status and declaring that he is the only legal heirs of deceased Smt. Jyotsna Pradeep Kumar W/o. Late Aditya Pradeep Kumar who is his Mother, vide O.S.No.644 of 2025 on the file of the Hon'ble Principal Junior Civil Judge-Cum-XIV Addl. Judicial Magistrate Of First Class,Ranga Reddy District: At: Hayath Nagar, and the same is posted on 22/08/2025 at 10-30 A.M, for submitting your objections i.e., from third parties if any and also appearing either in person or through an advocate. If you fail to appear before the above said Hon'ble Court on that day the case will be decided on merits in your absence.

SCHEDULE PROPERTY
All That Piece and Parcel of the Open land bearing Plot No.101, admeasuring 200 Sq. Yards or 167.23 Sq.mtrs, in Survey No.89, Situated at SAI PAVAN HILLS of KOHEDA Village, Abdullapurmet Revenue Mandal, (formerly HayathnagarRovenue Mandal) Under Turkayamjal Municipality, (formerly Under Koheda Grampanchayath), Ranga Reddy District, within the Regd. Sub-District PeddaAmberpet and bounded by

NORTH::Plot No. 109,SOUTH:: 40 ft. Wide Road,EAST::Plot No. 100,WEST::Plot No. 102

(BY ORDER OF THE COURT)
Sd/
M/s G.Narsing Rao
P.Jayamma,D.Sujatha
Advocates
Off:H.No.9-55/14,Keshavanagar Colony,RoadNo:4,Boduppal, Hyderabad,Telangana 500092
Mobile No. 9604122355,
Email ID:daggumatisujatha932@gmail.com
Counsel for the Plaintiff


## హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్‌సిసి) ఆధ్వర్యంలో వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్




**హుస్నాబాద్ ఆగస్టు 3 (నినాదం ప్రతినిధి) :** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. సాధారణంగా స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులందరూ కలుసుకొని ఆటలు ఆడుకోవడం లేదా సరదాగా గడపడం చేస్తారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ (హెచ్ సిసి) ఆధ్వర్యంలో వన్ డే ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫ్రెండ్షిప్ క్రికెట్ మ్యాచ్ లో సీనియర్, జూనియర్ జట్లు పాల్గొన్నాయి. మ్యాచ్ ను హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. మ్యాచ్ లో జూనియర్ జట్టు విజేతగా నిలువగా సీనియర్ జట్టు రన్నర్ అఫ్ గా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన జూనియర్స్ 15 ఓవర్లలో 159 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ దిగిన సీనియర్స్ టీమ్ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసి ఒక్క పరుగు తేడాతో ఓటమి చెందారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మ్యాచ్ లో ఇరు జట్లు స్నేహపూర్వకంగా ఆహ్లాదంగా ఆడారు. గెలుపోటములు కాకుండా కేవలం ఫ్రెండ్షిప్ మ్యాచ్ మాత్రమే నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి ఫ్రెండ్షిప్ డే మ్యాచ్ నిర్వాహకులు దొడ్ల శ్రీధర్ రెడ్డి,కవ్వ శ్రవణ్, దిలీప్ ఎగురి రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, వంశీ అంపైర్లుగా జాల శ్రీనివాస్, మహేష్, కామెంటార్‌గా శేఖర్ నిర్వహించడం జరిగింది.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి

**కూన శ్రీశైలం గౌడ్ స్థానికుల వినతి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్,దేవభూమి నగర్,పి పి నగర్,చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా కాలనీలలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కూన శ్రీశైలం గౌడ్ కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులు అందజేసిన వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, దేవభూమి నగర్, పి పి నగర్, చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసుల డ్రైనేజీ, రోడ్ల సమస్యను అతిత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంక్షేమా సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## జనాభా ప్రాతిపదికన బిసిలకు 42%రిజర్వేషన్లు కల్పించాలి

**బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నరాములు ముదిరాజ్**



**కొడంగల్, ఆగస్టు 03 (నినాదం):** జనాభా ప్రాతిపదికన బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నరాములు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొడంగల్ పట్టణంలో బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెన్నరాములు మాట్లాడుతూ, ఆర్టికల్ 9 అమలుపరిచి, బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించినప్పుడే బిసి లకు సరైన న్యాయం జరుగుతుందనీ అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం పాలన జరుగుతున్నప్పటికీ రాజకీయంగా బిసి లకు ప్రత్యేక స్థానాలు కల్పించడం లేదని,దేశజనాభాలో అధికశాతం బిసి జనాభా ఉన్నప్పటికీ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయంగా బిసి లను అణచివేస్తూనే అన్నాయనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా బిసిలకు ఎంపీ, ఎమ్మెల్యే సీట్లలో ప్రత్యేక స్థానాలు కేటాయించాలనీ కోరారు.బిసి లకు 42% రిజర్వేషన్లు అమలు పై అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిసి సంఘాలు, ఉపకులాల సంఘాల నాయకులు బోయిని వెంకటయ్య, ఆశప్ప, సుదర్శన్, పాశం కిష్టప్ప, తలారి శేఖర్, అనిల్, మంగళి వెంకట్రాములు, వడ్డె భీంరాజు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ బంధాలు సమాజ నిర్మాణానికి పునాది



**మహేశ్వరం, ఆగస్టు 3 (నినాదం):** శ్రీ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆదివారంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్నేహం అనేది హృదయాలను ఒకదానితో ఒకటి కలిపే బంగారు దారమని పేర్కొంటూ, శ్రీ భగవాన్ ఫౌండేషన్ సంస్థ స్నేహితుల దినోత్సవం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరఫున వారు విడుదల చేసిన సందేశంలో "నా జీవితంలో ఆ బంగారు దారం నీవు అయినందుకు ధన్యవాదాలు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ మన బంధం మరింత బలపడాలి. నిజమైన స్నేహితులు ఎప్పుడూ వేరుగా ఉండరు. బహుశా దూరంగా ఉండొచ్చు కానీ హృదయాలలో మాత్రం ఎప్పటికీ కలిసే ఉంటారు" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. స్నేహితుల మధ్య గల పరస్పర నమ్మకం, గౌరవం, సహకారం వ్యక్తిగతంగా మాత్రమే కాక సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి భావోద్వేగ సందేశాలు స్నేహితుల మధ్య అనుబంధాలను మరింత బలపరిచే విధంగా ఉండేను అని పేర్కొన్నారు.

## క్రీడలతో ఆరోగ్య వంతమైన జీవితం

**30 ఏండ్లు దాటిన వారికి క్రీడా పోటీలు, ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు3,(నినాదం):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జింఖానా గ్రౌండ్స్‌లో ఆదివారం మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సారథ్యంలో జరిగిన క్రీడా పోటీలు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. 30 సంవత్సరాలు పైబడిన పురుషులు మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడలకు వయసుతో సంబంధం లేదని ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలు ఆడటం చాలా మంచిదని దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ఆరోగ్యం మరియు క్రీడా స్ఫూర్తి పెరుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన మెడల్స్ ప్రధానం చేశారు.ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

IN THE COURT OF THE MACT CUM HON'BLE III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
MVOP.NO.OF 566 2025

BETWEEN:
Sabavath Chandar and others.

...Petitioners.

AND
K.Narsimha and others.

...Respondents.

To,
Ayaila Anand S/o Not know to petitioners, Age: Major, Owner of Pulsar bike No. TS-07-HS-0030, R/o H.No.2-122, Kakloor Village, Sardanagar Post, Shabad Mandal, Ranga Reddy District, Telangana State.

...Respondent No.3

Please take notice that the petitioners have filed the above O.P. against you No.3 and other respondents for claiming compensation for the death of deceased Sabhavat Ganesh S/o Sabhavat Chandar in the road accident which was occurred on 19-01-2025 at about 10:30 hours near brick factory turning, Mondoniral Thanda, Kishannagar Village, Faroornagar Mandal, Cyberabad in the limits of P.S.Shadnagar, by respondent's No.1 vehicle i.e., Pulsar bike bearing No. TS-07-HS-0030. The said O.P. is posted to 29.08.2025 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsel, failing which the matter will be decided on yourobsence.

Hence this notice.

//BY ORDER OF THE COURT//

M. VIJAY REDDY,
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad
Ph: 7673904549
9330489999

## అర్హులైన విద్యార్థులకు ఆర్థికసాయం

**'ANTHE' వివరాలు వెల్లడించిన మహబూబ్‌నగర్ సెంటర్ డైరెక్టర్ కృష్ణ బగాడే, బ్రాంచ్ హెడ్ సర్వేశ్ విజ్**




**హైదరాబాద్, ఆగస్టు 3 (నినాదం):** ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (AESL) ANTHE యొక్క 16 విజయవంతమైన సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని ANTHE 2025ను ప్రారంభించింది. రేపటి సమస్యల పరిష్కారకర్తలుగా మారడానికి విద్యార్థులకు సాధికారత కల్పిస్తుంది. 5 నుండి 12వ తరగతి విద్యార్థులకు 100% వరకు స్కాలర్‌షిప్‌లు, రూ. 250 కోట్ల విలువైన నగదు బహుమతులు మరియు రూ. 2.5 కోట్ల వరకు నగదు బహుమతులు ప్రకటించింది. అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో, వారి సామర్థ్యాల మధ్య ఉన్న అంతరాన్ని పూరించడంలో దాని వారసత్వాన్ని కొనసాగించడానికి మహబూబ్‌నగర్ సెంటర్ డైరెక్టర్ కృష్ణ బగాడే మరియు బ్రాంచ్ హెడ్ సర్వేశ్ విజ్ ఈ వివరాలను తెలియజేశారు.

## పరిగి డీఎస్పీపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**



**కొడంగల్, ఆగస్టు 03 (నినాదం):** ఎస్సీ ఎస్టీ కేసులను నిర్వీర్యం చేస్తున్నారనే విషయంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొడంగల్ మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, దుద్యాల గ్రామానికి చెందిన దళిత రైతు లావుని పట్టాభూమిలో సాగుచేసిన వ్యవసాయ పంటను ఇతర కులానికి చెందిన మరోవ్యక్తి నాశనం చేయగా దుద్యాల ఎస్సై కి బాధితుడి ఫిర్యాదు చేశారని,45 రోజులు గడుస్తున్నా కూడా దుద్యాల ఎస్సై పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు. పర్సాపూర్,రేగడిమైలారం గ్రామానికి చెందిన దళిత రైతుల పొలంలో 2013 భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా పొలంలో నుండి రోడ్డు వేసిన విషయంలో కొడంగల్ ,బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ లలో ఫిర్యాదు చేయగా కాంట్రాక్టరు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.కొడంగల్ పట్టణానికి చెందిన ఓ రైతు వారసత్వం గా వచ్చిన పొలంలో పంట వేసుకుంటే హైదరాబాద్ వ్యక్తులు వచ్చి పంటను నాశనం చేయగా కొడంగల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, యు.రమేష్ బాబు, అన్నారం సాయిలు, శివకుమార్, దశరథ్, పకిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ కలకలం..

**డ్రగ్స్ విదేశీ మద్యంతో ఐటీ ఉద్యోగుల హంగామా!**

**పక్కా సమాచారంతో ఎస్ఓటి ఎక్సైజ్ శాఖ పోలీసుల దాడులు**



**చేవెళ్ల ఆగస్టు 03(నినాదం):** చేవెళ్లలో సెరీన్ ఆచార్జ్ ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ కలకలం రేపింది.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని సెరీన్ ఆచార్జ్ ఫామ్ హౌస్‌లో బర్త్డేపార్టీ పేరుతో డ్రగ్స్ విదేశీ మద్యంతో హంగామా చేస్తూగా ఎస్ ఓ టి టీమ్ ఎక్సైజ్ శాఖ పోలీసులు దాడులు జరిపారు. బర్త్డే సందర్భంగా ఐటీ ఉద్యోగి అభిజిత్ బెనర్జీ ఈ ఫామ్ హౌస్ ను బుక్ చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని డెల్ కంపెనీలో పని చేసే ఆరుగురు ఐటి ఉద్యోగులు బర్త్డే పేరుతో దావత్ కోసం ఫామ్ హౌస్ కు వచ్చారు. ఖరీదైన మద్యంతో పాటు 0.5 గ్రామ్స్ 50 గ్రామ్స్ ఎల్ ఎస్ డి బ్లాస్ట్, 20.21 గ్రాముల హరీష్, ఐదు ఖరీదైన మద్యం బాటిల్లతో డ్రగ్స్ తీసుకుంటూ మద్యం తాగుతూ ఎంజాయ్ చేస్తుండగా, అక్క సమాచారంతో ఎస్టీఎఫ్ బీ టీం సిఐ బిక్షపతి ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి ఫామ్ హౌస్ పై దాడి చేశారు.ఈ దాడిలో డ్రగ్స్ను స్వాధీనం చేసుకొని అందరికీ డ్రగ్స్ కిడ్స్ తో పరీక్షలు నిర్వహించగా అందరికీ పాజిటివ్ వచ్చింది.వీరి వినియోగిస్తున్నటువంటి రూ. 50 లక్షల కు పైగా విలువ ఉండే మూడు కార్లను ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.అభిజిత్ బెనర్జీ సింపుల్ ప్రతాప్ గోయల్ జస్వంత్ దినేష్ వ్యక్తులతో పాటు ఫామ్ హౌస్ యజమాని కూడా కేసు నమోదు చేశారు.వీరందరినీ చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.డ్రగ్స్ పార్టీని ఫామ్ హౌస్ లో విఫలం చేసిన హెచ్డిఎఫ్సి ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాస్ ఖాసీం అభినందించారు.

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# నిత్యావసర సరుకుల పంపిణీ






**గుండాల, జులై 03(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంబునిగూడెం, శెట్టి పల్లి గ్రామాలలోని పేద ప్రజలు అయిన 100 కుటుం బాలకు నిత్యావసర సరుకులు రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు డి. యస్. పి. చంద్రభాను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, కందిపప్పు, గోధుమ పిండి వారికి అందజేయడం జరిగింది. అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరినారు. యువత గంజాయి, మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేస్తున్నారు దానివల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు, కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు. ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు గతంలో కూడా మెడికల్ క్యాంపులు దోమతెరలు పంపిణీ, దుప్పట్లు,సోలార్ లైట్లు, నిత్యవసర సరుకులు, యువతకు వాలీబాల్ కిట్లు, పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శంభుని గూడెం,శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వ చ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపినారు. గుండాల సిఐ ఎల్ రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా, ఎస్సై పాల్గొన్నారు.

# రాజకీయ నిబద్ధతే, నాకు గుర్తింపు తెచ్చింది

### సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్

### మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో దండి సురేష్ కు ఘన సన్మానం



**ఖమ్మం, ఆగస్టు 03(నినాదం):** గత నాలుగు దశబ్దాల పాటు రాజకీయ నిబద్ధత, అంకిత భావంతో నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడటం వల్లే తనను జిల్లా కార్యదర్శి పదవి వరించందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. తమ సామజిక వర్గానికి చెంది ఇటీవల నూతనంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దండి సురేష్ ను ఘనంగా సన్మానించేందుకు గానుమున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,మాజీ కార్పొరేటర్, సీనియర్ మున్నూరుకాపు సంఘం నాయకులుశీలం శెట్టి వీరభద్రం పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లకు చెందిన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. తోలుత ఖమ్మం నగరం కాల్వ ఒడ్డు జూబ్లీ క్లబ్ వద్ద నుంచి ఆదివారం వాహనాల ర్యాలీతో ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి, నాయుడు పేట క్రాస్ రోడ్డు మీదుగా ఎదులాపురం గ్రామం లోని దండి సురేష్ స్వగృహానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు తరలి వెళ్లారు. అక్కడ సంఘం జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు అధ్యక్షతన సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆకుల గాంధీ, మేకల బిక్షమయ్య,పొన్నం వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, శీలం శెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరావు, చామాకూరి వెంకట నారాయణ లు మాట్లాడుతూ.....విద్యార్థి దశ నుంచి నేటి వరకు సుమారు నాలుగు దశబ్దాల పాటు నమ్మిన పార్టీ సిద్ధాంతం మేరకు ప్రజా పోరాటాలు నిర్వహించడం వల్లనే దండి సురేష్ కు అపార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించడం తమ సామజిక వర్గానికీ గర్వకారణం అన్నారు. మున్నూరు కాపు సంఘం ప్రజలకు ఏసమస్య ఉత్పన్నామయిన అండగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా బీసీ రిజర్వేషన్ కోటా లో ప్రభుత్వాలు తమకు తీవ్ర అన్యాయం చేశాయని తెలిపారు. తమ జనాభా ప్రకారం, రిజర్వేషన్ వాటా కూడా అంతే కల్పించాలని వారు డిమాండ్ చేశారు.. అనంతరం సన్మాన గ్రహీత దండి సురేష్ మాట్లాడుతూ...తనకంటే ముందు ఎంతో మంది ప్రముఖులు జిల్లా కార్యదర్శి సీటు ను కైవసం చేసుకున్నారని... ఇప్పుడు ఆ సీటు తనకు దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై అదే స్ఫూర్తితో పని చేసి జిల్లా కార్యదర్శి పదవికి గౌరవం పెంచేలా కృషి చేస్తానన్నారు. తనపై అభిమానంతో, తన సామజిక వర్గానికి చెందిన నాయకులు సత్కరించేందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్నూరుకాపు సామజిక ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. అనంతరంమున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సురేష్ దంపతులను శాలువా తో సత్కరించి, పూలా బోకేను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో తాళ్లూరి హన్మాంతరావు,గీతా వెంకన్న, రిటైర్డ్ డిఎస్పీ కేదాసు నర్సయ్య, మాజీ జడ్పిటిసి పసుపులేటి వెంకటి,మాడూరి పూర్ణ చందర్ రావు, ముత్యం ఉప్పల్ రావు, జంగిలి రమణ,పగడాలా మోహన్ రావు,టి యూ డబ్ల్యుయుజె (టి జేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఆకుతోట శేఖర్, దాసరి మధు, ఆకుల సురేష్, మాటేటి రామారావు, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లారీ యజమానుల సంఘం ఎన్నికలు



**ఖమ్మం, ఆగస్టు 03(నినాదం):** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం లారీ యూనియన్ ఆఫీస్ లో జరిగాయి ఇప్పటికే అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఇద్దరు జాయింట్ సెక్రటరీలు పదవులు ఏకగ్రీవం కాగా మరో ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవి కోసం జరిగిన ఎన్నికల పోటీలో ప్రధాన కార్యదర్శిగా బోయ శ్రీను ఉపాధ్యక్షుడు గా ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్లపల్లి సర్వయ్య పై తేజావత్ వీరన్న 78 ఓట్లతో విజయం సాధించారు నాలుగు కీలక పదవులతో పాటు ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్ల పదవులు ఇంతకు ముందే ఏకగ్రీవయ్యాయి ఇందులో అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మస్తాన్ వలి మహమ్మద్ అలీమ్ తో పాటు ట్రెజరర్ గా చంద్ర సీతారాం తో పాటు మరో ఎనిమిది మందిని ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పూర్వ విద్యార్థుల రజతోత్సవ సంబరాలు



**భీమదేవరపల్లి ఆగస్టు3 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ శ్రీ విద్యా భారతి హై స్కూల్లో 25 సంవత్సరాల క్రితం (2000-2001 ) విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రజతోత్సవ వేడుకలను స్నేహితుల దినోత్సవ సందర్భంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగాల పరంపరగా సాగింది. సుమారు 50 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పేరుతో పిలుచుకుంటూ, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. పాత స్నేహితులను ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడం, వారి బాల్యం ఆనాటి అనుభవాలను పంచుకోవడం అద్భుతమైన అనుభూతిని కలిగించిందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. తాము చదువుకున్న రోజులనాటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ఈ వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# గ్రంథాలయ చైర్మన్‌కి అరుదైన గౌరవం

### పూలమాలలతో ఘన సన్మానం ..బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**మణుగూరు ఆగస్టు 3 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతనంగా ఎంపికైన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కి బీసీ సంఘాల ఆధ్వర్యంలో మణుగూరులో ఆదివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి అభిమానులు బీసీ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు గురజాల గోపి ఆధ్వర్యంలో అత్యంత గౌరవంగా పూలమాలతో సత్కరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబును పూలమాలలతో ముంచి చేస్తూ బీసీ సంఘం ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల గోపి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం కార్యాలయంలో సంఘం నాయకులు సోమేశ్వర్ గౌడ్ రెండు జిల్లాల ఉపాధ్యక్షుడు, మరియు బీసీ సంఘం నాయకులు జీవి చారి మరి కొంతమంది నేతలు మండల అధ్యక్షుడు వెంకటరావు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ మణుగూరులో ఇంత అరుదైన గౌరవం లభించడం నా పూర్వజన్మ సుకృతి అని ఆయన అభివర్ణించారు. మొదటిసారి పర్యటనలోనే బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఇంత అరుదైన గౌరవం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నాకు ఈ పదవి లభించడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీసీ సంఘం నేతలు గురిజాల గోపీ ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నాకు ఈ పదవి దక్కడంఎంతో ఆనందంగా ఉందని అని అన్నారు. బీసీ సంఘాలను అట్టడుగు స్థాయి నుంచి పై స్థాయికి తీసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ 42% కేటాయించిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ బీసీలను అనగదొక్కుతూకుల రాజకీయాలకు తిలోదకాలు పలుకుతూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ కి ప్రజలు తగిన శాస్తి చేయటం జరిగిందని ఆయన అన్నారు. నాకు ఈ పదవి చిన్నవయసులో దక్కినందుకు ఆనందంతో పాటు ముఖ్యంగా రాజ్యసభ సభ్యురాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి కిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీనికి తోడు స్థానికంగా ఉన్న బీసీ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురజాల గోపి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గురజాల గోపి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పటి కన్న తల్లిగా పిలవబడే ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి అమ్మ ఆశీస్సులతో గ్రంథాలయ చైర్మన్ పదవి పసుపులేటి వీరబాబు కి రావటం బీసీల తో పాటు నాకు కూడా ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘం నేతలకు ఎక్కడ అన్యాయం జరిగినా గ్రంథాలయ చైర్మన్ తో పాటు నా వంతు సహకారం అందిస్తూ పోరాటానికి కూడా వెనకాడబోమని ఆయన తెలియజేశారు. బీసీ సంఘాల అభివృద్ధికి ఐక్యతకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలియజేశారు. బీసీలు అంటే చిన్నచూపు చూసే గత పాలకులు విధానాలకు తిలోదకాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి సభ్యులు షబానా పూనెం సరోజ రెడ్డి బోయిన రేణుక. బీసీ సంఘం నేతలు జి వెంకటేశ్వర్లు చారి సోమేశ్వర్ గౌడ్ మండల నాయకులు వీరంకి వెంకట్రావు గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీసీ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలి

### ఆకలితో ఉన్నవారికి అండగా నిలుద్దాం

### బాణోత్ మంజుల మదన్ లాల్



**వైరా ఆగస్టు 3 (నినాదం):** వృద్ధుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అండగా ఉండి వారి అభివృద్ధికి చేయూత అందించాలని బాణోత్ మంజుల మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వృద్ధాశ్రమంలో మదన్ లాల్ మనవరాలు మనిషా లక్ష్మి అశోక దంపతుల కూతురు గోహిత లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ తో పాటు బోజానం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధుల మధ్య చిన్నారి గోహిత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ మంజుల మదన్ లాల్ మాట్లా డుతూ. మా మనవరాలు గోహిత లక్ష్మీ పుట్టినరోజు జరుపుకోవడం వృద్ధాశ్రమలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మదన్ లాల్ మన నుంచి భౌతికంగా దూరమైనప్పటికీ నాకు నా కుటుంబానికి నియోజకవర్గంలో పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు వృద్ధుల అభివృద్ధి కోసం ఎవరి వంతు వారు సహకారం అందించాలని వృద్ధాశ్రయం అభివృద్ధికి తోడ్పడు అందిద్దామని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూఎప్పుడు నిరుపేదల కోసం తపించే స్వర్గీయ బానోతు మదన్ లాల్ మనవరాలు గోహిత లక్ష్మి పుట్టిన రోజు వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, బిఆర్ యస్ జిల్లా నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు,బిఆర్ఎస్ పట్టణ అధ్య క్షులు మద్దేల రవి,కొత్తా వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, మాదినేని సునీత,కిలారి కిరణ్,పాముల వెంకటేశ్వర్లు, బాదావత్ బాలాజీ, మిట్టపల్లి కిరణ్ కుమార్,తన్నీరు కిషోర్,ఓంకార్,వీరబాబు యాదవ్ ,వల్లెపు రాము, వజినే పల్లి చక్రవర్తి ,అప్పాం సురేష్ ,బత్తుల లింగారావు, కారుకొండ బోస్ ,అయినాల కనకరత్నం, బొగ్గులు శ్రీనివాస్ రెడ్డి, కొమరనేని వెంకటేశ్వర్లు ఫేక్ సైదా విసం సుబ్బారావు, వీసం శ్రీను ,బత్తిని లక్ష్మణరావు, బంక ఆంధ్రయ ,కొలిమెట్ల శ్రీరాముడు, కంచర్ల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి



**మల్లాపూర్, ఆగస్టు 03 (నినాదం):** స్థానిక ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మాట్లాడారు. మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట, మల్లాపూర్, వాల్గొండ, కొత్త ధాంరాజ్ పల్లి , గ్రామాలలో పలు సంఘాలకు కోసం ఎంపీ నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను ఆయా గ్రామ సంఘాలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, మల్లాపూర్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, బిజెపి ఓ బి సి మండల అధ్యక్షుడు గజ్జి శ్రీను, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి, మామిడాల గంగాధర్, ఆయా కులాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చు

-యోగా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం) :** నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నా ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను ఆదివారం ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు న్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్నా ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం యోగ యోగ గురువులు రంజిత్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవొచ్చు

### ఆరోగ్య యోగా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం) :** నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నా ఈ పరిస్థితుల్లో యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని వినాయక నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.4 లో ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగ కేంద్రంను ఆదివారం ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనువు, మనస్సు, శరీరాన్ని ఏకం చేసి నిర్వహించే యోగ ఆసనాల వలన మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే ఇటువంటి కేంద్రాల స్థాపన ద్వారా ప్రజల ఆరోగ్య అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు రోజు వారి దినచర్యలో యోగాను అలవరుచుకోవాలని సూచించారు. ఇందూర్‌లో ప్రజలకు యోగతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తూన్నా ఈ ఆరోగ్య యోగ కేంద్రం ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం యోగ యోగ గురువులు రంజిత్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, మఠం పవన్, హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ నేట్ జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ తహసీల్దార్



**ఖమ్మం, ఆగస్టు 03(నినాదం):** రఘునాధపాలెం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ యందు శ్రీ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రఘునాథపాలెం డిప్యూటీ తాసిల్దార్ ఖరీదు మురళీధర్ రావు, ఆదివారం ప్రారంభించారు. శ్రీ ఇంటర్ నెట్ సెంటర్ యజమానులు బోడ సైదులు, లకావతు రాజేష్, లు మాట్లాడుతూ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ యందు, భూభారతి, స్లాట్ బుకింగ్, కళ్యాణ లక్ష్మి, ఆన్లైన్ సౌకర్యం , రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల దరఖాస్తులు, మన సెంటర్ యందు. అందుబాటులో ఉంటుందన్నారు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, లామినేషన్ ,కలర్ బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ లు అందుబాటులో ఉంటాయన్నారు.

### విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే
# రాష్ట్ర ప్రభుత్వనికి తగిన గుణపాఠం తప్పదు


### పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.శ్రీకాంత్ పొడపంగి నాగరాజు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం):** విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వనికి తగిన గుణపాఠం తప్పదని పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎస్.వి.శ్రీకాంత్ పొడపంగి నాగరాజులు హెచ్చరించారు. పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశలు ఆదివారం నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుందని, ఎన్నికల కు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుందని విమర్శించారు. విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద,బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జాతీయ నాయకులు పి మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్ ,డి శ్రీకాంత్ ,వి సంతోష్. రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, జి మస్తాన్, జె తిరుపతి ,జి అజయ్ ,డి ప్రణయ్ ,కే శ్రీనివాస్ ,కోశాధికారి రాణా ప్రతాప్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రిన్స్ ,ఎం నాగరాజు, తీగల శ్యామ్, ఝాన్సీ, దీపాలక్ష్మి ,గణేష్ ,సందీప్, వెంకటేష్, రాజేష్ , మహేష్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మానవ జీవితంలో
# స్నేహం అత్యంత విలువైన సంబంధం

### సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 :** స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధమని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం ప్రాంగణంలో ఆదివారం కలం స్నేహం అసోసియేషన్ వారు నిర్వహించిన సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ " కలం ద్వారా స్నేహం పెంచుకుంటూభావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయం" అన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కళలు మానవ వికాసానికి తోడ్పడుతాయన్నారు. కలల పట్ల ఇంత మంది మహిళలు ఆసక్తి కనపరచడం అద్భుతంగా ఉందని మహిళా సాధికారాతలో భాగంగా ఎందరో కవులను తీర్చి దిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్యని, ఉపాధ్యక్షులు హరిప్రియని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవిత్వంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సాహితీ, సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం..

క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమా దంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.



బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. బాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు

### అధికారులకు మంత్రి హెచ్చరిక



**అమరావతి, (నినాదం):** ఏపీలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుందని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ తరుణంలో ఇవాళ(ఆదివారం) మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లిలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలకు సకాలంలో పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

## అట్టహాసంగా క్రీడా కోటా సర్టిఫికెట్స్ పరిశీలన..



**అమరావతి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ 2025 క్రీడా కోటా సర్టిఫికెట్స్ పరిశీలన అట్టహాసంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో రెండు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 3 శాతం క్రీడా కోటా ఉద్యోగాల్లో అన్ని సబ్జెక్టులు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 421 పోస్టులు ఉన్నాయి. ఒక్కో సబ్జెక్ట్ కి ఒక పోస్ట్ కి ఐదుగురు చొప్పున ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం పిలవడం జరిగింది. 421 పోస్టులకు సుమారు 1200 అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారు. వెరిఫికేషన్ కీ వచ్చిన వారికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాప్ అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ను శాప్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెంకటరమణ నాయక్ పర్యవేక్షించారు.

## స్పీకర్‌పై జనసేన కార్పొరేటర్ సంచలన ఆరోపణలు

### సమగ్ర విచారణకు లేఖ



**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలోనే విశాఖ అభివృద్ధి చెందిన సిటీగా పేరుంది. అక్కడ భారీ సంస్థలు సైతం ఉన్నాయి. దీంతో విశాఖతోపాటు పరిసర ప్రాంతాల్లోని భూములు వందల, వేల కోట్లు పలుకు తున్నాయి. దీంతో కబ్జా రాయుళ్లు రెచ్చిపో తున్నారు. ఖాళీ స్థలం కనపడితే చాలు డేగల్లా వాలిపోతున్నారు. యదేచ్ఛగా ఆక్రమించుకుం టున్నారు. అమ్ముకుంటున్నారు. అయితే ఆర్మీ మాజీ సైనికులకు చెందిన భూములకు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు అక్రమాలు జరుగుతున్నాయని విశాఖ కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆరోపించారు. అంతేకాదు ఈ అక్రమాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేరు ప్రస్తావించారు. దీంతో అయ్యన్నపాత్రుడు స్పందించారు. విశాఖలో జరుగుతున్న భూ ఆక్రమణలపై మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. ఎండాడ-2లోని 5.10 ఎకరాల భూమికి ఎన్వోసీ జారీ ప్రక్రియపై సమగ్రంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎవరూ తప్పించుకోలేరు

యూపీఐ చెల్లింపులు చేస్తున్నప్పటికీ.. జగన్ హయాంలో మద్యం షాపుల్లో కేవలం క్యాష్ మాత్రమే తీసుకోవడం ఇందుకు సాక్ష్యమని ఉదహరించారు. క్యాష్ ఇస్తేనే మద్యం అమ్మకాలు అంటూ భారీ ఎత్తున వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని అన్నారు. మద్యం కుంభకోణంపై ఆ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఈ రోజు కాకపోయినా.. రేపో.. ఎల్లుండో నిందితులకు శిక్ష తప్పదని.. ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ కూతురు కవితనే లిక్కర్ స్కాం ఆరోపణలతో జైలుకు వెళ్లివచ్చారని ఉదహరించారు. మహిళలను అసభ్య పదజాలంతో మాట్లాడే వాళ్లను లోపలేస్తే..వైసీపీ వాళ్లు పరామర్శలకు వెళ్తున్నారని మండిపడ్డారు. ఒక పక్క రేపే ఎన్నికలు జరుగుతాయనే రీతిలో వైసీపీ నేతలు హడావుడి చేస్తుంటే.. మరో పక్క ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి రేపే సీఎం అవుతున్నట్లు ఊహా లోకంలో విహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి మంచి జరగకూడదు.. పెట్టుబడులు రాకూడదు.. ప్రజలు సంతోషంగా ఉండకూడదనేదే వైసీపీ కోరుకుంటోందని మంత్రి టీజీ భరత్ ఆరోపించారు.

### శ్రీవారి ఆలయంలో నాలుగురోజుల పాటు

## పలు ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల, (నినాదం):** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాల సందర్భంగా పలు ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. ఆగస్టు 4న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్ల , సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఆగస్టు 5న పవిత్రాల ప్రతిష్ట, ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి ఉంటుందన్నారు. పవిత్రోత్సవాల్లో ఆగస్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను, 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవతో పాటు ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నామని వివరించారు.

## కొడాలి నానిపై మరో కేసు నమోదు..



**అమరావతి, (నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులపై వరుసుగా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే మద్యం, ఇసుక, బెదిరింపులు, దాడుల పేరిట వైసీపీకి చెందిన కీలక నాయకులను అరెస్టు చేసి జైలులో పెట్టిన విషయం తెలిసిందే. వైసీపీకి కీలక నాయకుడు, మాజీ మంత్రి కొడాలి నానిపై తాజాగా ఏపీ పోలీసులు మరో కేసును నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబాన్ని కించపరిచేలా నాని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2024లో విశాఖ వాసి అంజనాప్రియ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును ఆదారంగా చేసుకుని విశాఖ మూడో టౌన్ పోలీసులు 353(2), 352, 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు..


### తల్లి సహా ఇద్దరు కూతుళ్ల హత్య



**కాకినాడ, (నినాదం):** కాకినాడ జిల్లా సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు కలకలం రేపుతున్నాయి. పట్టణంలోని సీతారామ కాలనీలో నివాసం ఉండే తల్లీ కూతుళ్లను దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. మృతులను ములపత్తి మాధురి (30), ఆమె కుమార్తెలు పుష్పకుమారి (5), జెస్సిలోన (4)గా గుర్తించారు. మాధురి భర్త ప్రసాద్ బొలెరో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను రాత్రి డ్యూటీకి వెళ్లి ఉదయం వచ్చేసరికి ఇంకా తలుపులు వేసే ఉన్నాయి. దీంతో చుట్టుపక్కల వారి సాయంతో తాళాలు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లగా.. రక్తపు మడుగులో తల్లీకూతుళ్లు కనిపించారు. తలపై సుత్తితో బలంగా కొట్టి హత్య చేసినట్లు తెలుస్తోంది. తొడల దగ్గర బ్లేడుతో కోసిన ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్ జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించడంతో ఘటనాస్థలిని కాకినాడ ఎస్పీ బిందుమాధవ్ పరిశీలించారు. ఈ హత్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని ఆయన తెలిపారు. త్వరలోనే దోషులను అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఆ ముగ్గుర్ని భర్తే హత్యచేసి ఉంటాడా? మరెవరైనా చంపేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## క్వారీ ప్రమాదంపై ఏపీ సీఎం దిగ్భ్రాంతి

**అమరావతి, (నినాదం):** బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బల్లికురవ మండలంలోని ఓ గ్రానైట్ క్వారీలో ఆదివారం దయం బండరాయి జారి పడటంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 16 మంది గాయపడ్డారు. మృతులను ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం తెలియగానే ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన కార్మికులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో క్వారీలో సుమారు 16 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, గ్రానైట్ క్వారీలో కూలిన శిథిలాలను క్వారీ సిబ్బంది తొలగిస్తున్నారు. క్వారీ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ , దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడారు. గాయపడ్డ వారిపై మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ చేయాలని ఆదేశించారు.



## సామాన్యులకు గంటలో శ్రీవారి దర్శనం అసంభవం..

### తిరుమలలో ఏఐపై మాజీ సీఎస్ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు

**తిరుమల, (నినాదం):** గంటలోనే తిరుమల శ్రీవారి దర్శనం పూర్తయ్యేలా ఏఐ టెక్నాలజీపై ఏపీ ప్రభుత్వం, టీటీడీ చేస్తున్న ప్రయత్నాలపై మాజీ సీఎస్ టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు చేశారు. సామాన్య భక్తులకు రెండు మూడు గంటల్లో దర్శనం అసంభవమని ఆయన స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీ ఉపయోగించినా శీఘ్రదర్శనం కష్టమేనని వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న విధానానికి మించి శ్రీవారి దర్శనంలో మార్పు చేసే అవకాశం లేదని తెలిపారు. తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కోసం టీటీడీ ధనాన్ని వృథా చేయడం మంచిది కాదని హితవుపలికారు. అమలు సాధ్యం కాని ఆలోచనలకు స్వస్తి పలకాలని టీటీడీకి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. దీనికి బదులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఇదిలా ఉంటే..




తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. వేంకటేశ్వరస్వామి దర్శనానికి 20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 83,367 మంది దర్శించుకున్నారు.

## ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం..

### డబ్బులు లెక్కిస్తున్న వీడియో లీక్!

**అమరావతి, (నినాదం):** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలు బయటపడ్డాయి. ఈ కేసులో నిందితుడైన వెంకటేశ్ నాయుడు (ఏ34) నోట్ల కట్టల్ని లెక్కిస్తున్న వీడియో బయటకొచ్చింది. ఇతను కీలక నిందితుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం గమనార్హం. ఇటీవల హైదరాబాద్ శివారులోని శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించిన సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. తాజాగా లీకైన వీడియో చూస్తుంటే ఈ డబ్బు కూడా లిక్కర్ స్కామ్‌కు సంబంధించిందేనని అనుమానిస్తున్నారు. హవాలా రూపంలో అందిన నగదును వెంకటేశ్ నాయుడు, అతని స్నేహితులు లెక్కించి అట్టపెట్టెలో పెట్టడం ఆ వీడియోలో కనిపిస్తుంది. అందులో రూ.500, రూ.100 నోట్ల కట్టలతో పాటు రెండు వేల నోట్ల కట్టలు కూడా ఉన్నాయి. దీన్నిబట్టి ఈ వీడియో 2021 నాటిదని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ డబ్బును అప్పట్లో ఎక్కడికి తరలించారు? ఎవరికి చేర్చారనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. శంషాబాద్‌లోని




ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న రూ.11కోట్ల కట్టలను విడిగా ఉంచాలని, వాటిని ఇతర నోట్లతో కలపవద్దని సిట్ అధికారులు విజయవాడలోని ఏసీబీ కోర్టు శనివారం ఆదేశించింది. సిట్ అధికారులు కొత్త నోట్లను తీసుకొచ్చి సీజ్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఏ1 రాజ్ కేసిరెడ్డి పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది.

## లింగ నిర్ధారణ పరీక్షకు బలైన గర్భిణీ..

### కర్నూలు జిల్లాలో దారుణం

**కర్నూలు, (నినాదం):** లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా ఓ గర్భిణీ బలైంది. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించగా.. అది వికటించి ప్రాణాలు కోల్పోయింది. కర్నూలులో జరిగిన ఈఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది. లింగ నిర్ధారణ పరీక్షకు బలైన గర్భిణీ.. కర్నూలు జిల్లాలో దారుణం లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా ఓ గర్భిణీ బలైంది. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించగా.. అది వికటించి ప్రాణాలు కోల్పోయింది. కర్నూలులో జరిగిన ఈఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు జిల్లా బీరవోలుకు చెందిన ఓ మహిళకు స్థానిక రక్ష హాస్పిటల్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారు. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించుకోవాలని కుటుంబసభ్యులు ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అబార్షన్ కోసం నందికొట్కూర్‌లోని ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. అయితే అబార్షన్ వికటించడంతో తీవ్ర రక్తస్రావమైన గర్భిణీ ప్రాణాలు కోల్పోయింది. దీంతో అబార్షన్ చేసిన ఆర్ఎంపీ డాక్టర్, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన రక్ష హాస్పిటల్ నిర్వాహకులు పరారయ్యారు. ఈ ఘటనపై



స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

## గ్రానైట్ క్వారీ ప్రమాదంపై జగన్ తీవ్ర దిగ్భ్రాంతి


**తాడేపల్లి, (నినాదం):** బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గ్రానైట్ క్వారీ అంచు విరిగిపడి ఒడిశాకు చెందిన కార్మికులు,పొట్టకూటి కోసం వచ్చి మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బల్లికురవ మండలంలోని ఓ గ్రానైట్ క్వారీలో ఆదివారం దయం బండరాయి జారి పడటంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 16 మంది గాయపడ్డారు. మృతులను ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### శ్రీశైలం జలాశయానికి..

# తగ్గిన వరద

### గేట్లను మూసివేసిన అధికారులు

**శ్రీశైలం, (నినాదం):** శ్రీశైలం ప్రాజెక్టు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు డ్యామ్ గేట్లన్నీ మూసివేశారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి జలాశయానికి వరద తగ్గుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,54,454 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయం నుంచి 85,851 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 20వేల క్యూసెక్కులు విడుదలవుతున్నది. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు నీరు దిగువకు వెళ్తున్నది. కుడి గట్టు నుంచి సైతం మరో 30వేలకు క్యూసెక్కులకుపైగానే నీరు సాగర్ వైపు వెళ్తున్నది. శ్రీశైలం



జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 882.10 అడుగులు ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 199.73 టీఎంసీలుగా ఉన్నది. ఇటీవల భారీ వర్షాలు కురువడంతో ఎగువ నుంచి కృష్ణానదికి భారీగా వరద పెరిగింది. దాంతో ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. కృష్ణా పరీవాహకంలో అన్ని ప్రాజెక్టులు నిండడంతో గేట్లను సైతం ఎత్తివేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పడుతుండడంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద తగ్గుముఖం పట్టింది.

# ఏదైనా మన మంచికే

"ఏదైనా మన మంచికే" అనే సూక్తి కేవలం ఒక ఆశావాద వాక్యం కాదు; ఇది మానవ మనస్తత్వం, జీవిత పాఠాలను అర్థం చేసుకునే విధానంపై ఆధారపడిన ఒక సంక్షిప్త తాత్విక దృక్పథం. ఇది ఉప రితలంపై సరళంగా కనిపించినప్పటికీ, దీని వెనుక లోతైన మనోవైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సామాజిక కోణాలు దాగి ఉన్నాయి.

**1. తాత్విక పునాదులు ఆశావాదం:**

ఆశావాదానికి మూలస్తంభం లాంటిది. ఇది జీవితంలో సంభవించే ప్రతి సంఘటన, అది మంచిదైనా చెడుదైనా, చివరికి మనకు మేలు చేస్తుందని లేదా ఒక విలువైన పాఠాన్ని నేర్పుతుందని నమ్ముతుంది. నియంత్రణ అంగీకారం: మన నియంత్రణలో లేని విషయాలపై బాధపడకుండా, వాటిని అంగీకరించే వైఖరిని ప్రోత్సహిస్తుంది. స్టోయిసిజం వంటి ప్రాచీన తత్వశాస్త్రాలు కూడా ఇదే భావనను ప్రతిబింబిస్తాయి. మనకు జరిగిన వాటిని మార్చలేము. కానీ వాటికి మనం ఎలా ప్రతిస్పం దిస్తామనేది మన చేతుల్లో ఉంటుంది. అంతిమ ప్రయోజనం: ఇది బాధను విస్మరించమని చెప్పదు. బదులుగా దీర్ఘకాలికంగా ఆ సంఘటన నుండి ఏదో ఒక ప్రయోజనం లభిస్తుందని చెబుతుంది. ఇది వ్యక్తిగత ఎదుగుదల కావచ్చు, కొత్త అవకాశాలు కావచ్చు, లేదా ఒక కొత్త దృక్కోణం కావచ్చు అని తెలియజేస్తుంది. ఇది "ఒక తలుపు మూసుకుంటే, ఇంకో తలుపు తెరుచుకుంటుంది" అనే భావనకు దగ్గరగా ఉంటుంది.

**2. మానసిక భావోద్వేగ ప్రభావాలు:**

దీనిని నమ్మడం వల్ల మన మానసిక ఆరోగ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావాలు ఉంటాయి. మానసిక స్థితిస్థాపకత: కష్టాలను తట్టుకుని నిలబడటానికి, వాటి నుండి కోలుకోవడానికి ఈ భావన సహాయపడుతుంది. ఒక వైఫల్యం లేదా కష్టం కుంగిపోకుండా, అది ఒక పాఠం లేదా ప్రగతికి సోపానం అని భావించడం ద్వారా, వ్యక్తి మరింత దృఢంగా మారతారు. తగ్గిన ఒత్తిడి, ఆందోళన: భవిష్యత్తు గురించి లేదా జరిగిన వాటి గురించి ఎక్కువగా ఆందోళన చెందకుండా, "అంతా మంచి జరుగు తుంది" అనే నమ్మకం ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. ఇది వర్తమాన క్షణంపై దృష్టి పెట్టడానికి సహా యపడుతుంది. బాధను అర్థం చేసుకోవడం: నష్టం లేదా వైఫల్యం బాధను తక్కువ చేయదు, కానీ ఆ బాధకు ఒక అర్థాన్ని, ఒక ప్రయోజనాన్ని ఆపాదించడానికి సహాయపడుతుంది. "ఈ బాధ నన్ను బలపరుస్తుంది" లేదా "దీని నుండి నేను నేర్చుకోవాలి" అనే ఆలోచన బాధను తట్టుకోవడాన్ని సుల భతరం చేస్తుంది. కృతజ్ఞతా భావం: కొన్నిసార్లు, ఒక చెడు సంఘటన జరిగిన తర్వాత, మనం ఇంతకు ముందు పట్టించుకోని విషయాలపై కృతజ్ఞతా భావాన్ని పెంపొందించవచ్చు. ఉదాహరణకు, అనారోగ్యం తర్వాత ఆరోగ్యం విలువ తెలుసుకోవడం.

**3. ప్రవర్తనాత్మక , కార్యాచరణ ప్రభావాలు:**

కేవలం ఆలోచన స్థాయిలోనే కాకుండా, ఈ సూక్తి మన ప్రవర్తనను, మనం తీసుకునే నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తుంది.
సమస్య–పరిష్కార వైఖరి: ప్రతికూల పరిస్థితిని ఒక సమస్యగా కాకుండా, ఒక సవాలుగా లేదా పరి ష్కరించాల్సిన పజిల్‌గా చూసేలా ప్రోత్సహిస్తుంది. ఇది నిస్సహాయత భావనను తగ్గించి, చురుకైన పరిష్కార మార్గాలను అన్వేషించడానికి దారితీస్తుంది.
వినూత్న ఆలోచన : కొన్నిసార్లు ఒక ప్రణాళిక విఫలమైనప్పుడు, అది మనల్ని కొత్త, వినూత్నమైన ఆలోచనలు చేయడానికి ప్రేరేపిస్తుంది. "ప్రయత్నించి విఫలమవడమే ఉత్తమ మార్గం, ఎందుకంటే అది మీకు కొత్త మార్గాలను చూపిస్తుంది" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది.
పరిస్థితులకు అనుగుణంగా మారడం: జీవితం నిరంతరం మారుతూ ఉంటుంది. "ఏదైనా మన మంచికే" అనే భావన మనల్ని మార్పులకు మరింత సులభంగా అనుగుణంగా మారేలా చేస్తుంది, ఎందుకంటే మనం ఆ మార్పుల వెనుక ఒక ప్రయోజనం ఉంటుందని విశ్వసిస్తాం.

**4. పరిమితులు, అపోహలు:**

ఈ సూక్తి శక్తివంతమైనదైనప్పటికీ, దానిని గుడ్డిగా అనుసరించడం కొన్నిసార్లు తప్పుదారి పట్టించ వచ్చు. నిష్క్రియాత్మకతకు దారి తీయకూడదు: "ఏదైనా మన మంచికే" అంటే మనం ఏమీ చేయకుండా కూర్చోవడం లేదా కష్టాల కోసం ఎదురుచూడటం కాదు. ఇది జరిగిన తర్వాత దాని నుండి పాఠం నేర్చుకోవడానికి ఒక సాధనంగా ఉండటానికి ఉంటుంది, సమస్యలు రాకుండా ఉండటానికి కాదు. మనం ఎల్లప్పుడూ మన వంతు కృషి చేయాలి. బాధ్యతారాహిత్యం: ఈ సామెతను మన తప్పులను లేదా నిర్లక్ష్యానికి సాకుగా ఉపయోగించకూడదు. మన చర్యలకు మనం బాధ్యత వహించాలి. వాటి పర్యవసానాలను అంగీకరించాలి. అతిగా సరళీకరించడం: కొన్ని తీవ్రమైన దురదృష్టాలు లేదా విషాద సంఘటనలను "మంచికే" అని సరళీకరించడం బాధిత వ్యక్తికి అగౌరవంగా అనిపించవచ్చు. ప్రతి సందర్భంలోనూ తక్షణమే సానుకూలతను చూడలేకపోవచ్చు. కొన్నింటిని జీర్ణించుకోవడానికి సమయం పడుతుంది. "ఏదైనా మన మంచికే" అనేది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూల దృక్పథంతో స్వీకరించడానికి, వాటి నుండి పాఠాలు నేర్చుకోవడానికి, మానసిక స్థితిస్థాపకతను పెంపొందించుకోవడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఇది ఒక అంతర్గత శక్తిని, ఆశావాదాన్ని నింపుతుంది. అయితే, ఈ సూక్తిని సరైన సందర్భంలో, బాధ్యతాయుతంగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇది నిష్క్రియాత్మకతకు లేదా బాధ్యతారాహిత్యానికి దారి తీయకూడదు, బదులుగా ప్రతి కూలతలను ప్రగతికి సోపానాలుగా మార్చుకునే స్ఫూర్తిని అందించాలి.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

# సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని

యామినీ కృష్ణమూర్తి. నాట్య కళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భార తీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. నాట్య కళా రీతు లైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదు రాలు. దేశ విదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్ధతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండో నేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్ప తనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతి లకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభిం చింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనా రాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మథన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్దేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహా విష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావ తీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించ బడింది. న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంట ర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సోసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శక త్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ



సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భా మావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖ పట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణ కమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్క రించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరం గానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది. ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) వయస్సురీత్యా అనారోగ్య సమస్యలతో 2024 ఆగస్టు 3న తుదిశ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# బహుముఖ ప్రజ్ఞాశాలి రొట్టె విశ్వనాథశాస్త్రి

తెలంగాణ ప్రాంతంలో అక్కడక్కడా, అప్పుడప్పుడూ, సాహిత్యపు గుబాళింపులే తప్ప, సాంస్కృతిక వికాసం అంతగా లేని రోజుల్లో, జనసామాన్యానికి గ్రామీణ ప్రజానీకానికి, జానపద కళారూపాలు ప్రధాన వినోద సాధనాలుగా ఉన్న కాలంలో, దృశ్య కావ్యం పరంప రకు మెరుగులు దిద్ది, సాంప్రదాయ నాటక రంగానికి వెలుగు బాట చూపిన వైతాళికులు, ధర్మపురి క్షేత్రానికి చెందిన రొట్టె విశ్వనాథ శాస్త్రి... రంగస్థల నటునిగా, ప్రయోక్తగా, దర్శకుడిగా, రచయితగా, కవిగా, పౌరాణిక, సాంఘిక సేవా తత్పరునిగా, దివంగత భారత ప్రధాని పాముల పర్తి వెంకట నరసింహారావుకు అత్యంత అంతరం గికుడిగా, రాష్ట్రపతితో కూడి పలువురు ముఖ్యమంత్రులు, శృంగేరి తది తర పీఠాధిపతులు, ఇతర ప్రముఖులచే సన్మానితులై, లబ్ద ప్రతిష్టులు అయినారు శాస్త్రి. సుప్రసిద్ధ, పౌరాణికులు తెలంగాణలో శిష్య పరంపరను కలిగి, సాంప్రదాయ శ్రీ నర సింహపీఠ నిర్వాహ కులైన రొట్టె చంద్రశేఖర శాస్త్రి, పరమపావని యైన యమునమ్మ లను తొలి సంతానంగా 1936 మార్చి 17న ధర్మపురిలో జన్మించారు విశ్వనాథుడు. తెలంగాణలో మొట్ట మొదటిదై, 85కు పైగా వసంతాలు పూర్తి చేసుకున్న ధర్మపురి 'శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరై, కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రిలతో కూడిన పౌరాణిక త్రయంలో ఒకరైన, తండ్రి చంద్రశేఖర శాస్త్రి నుండి, అనువంశిక కళాత్మకతను సంతరించుకుని, తన 14వ యేట ముఖానికి రంగు పులుముకుని 'లవకుశ', 'భక్త ప్రహ్లాద', 'శ్రీ కృష్ణ తులాభారం', 'చింతామణి', 'వీర కాపయ', 'వీర పాండ్య కట్ట బొమ్మన' ఒక్కటే మిటి వందలాది నాటకాలలో 'శ్రీకృష్ణుడు', ''దుర్యోధనుడు', 'గయుడు', 'బిల్వ మంగళుడు' తదితర పాత్రలకు ఆయన జీవం పోశారు. 1959లో కృష్ణశాస్త్రి నటనకు మంత్ర ముగ్ధులైన పి.వి. నరసింహారావు, విశ్వనాథ శాస్త్రిని 'నటరత్న' బిరుదుతో సన్మా నించారు. శృంగేరి శారదా పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిచే ఉత్తమ పౌరాణికులుగా సన్మానం పొందారు. కుర్తాళం పీఠాధిపతిచే 'వైదిక ఆగమాలంకార బిరుదు పొందారు. 1995లో ఢిల్లీలో ఆగమశాస్త్రం అంశంపై ప్రసంగించి శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీచే సన్మానితులు అయినారు. 1999 మార్చి 18న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవీంద్రభారతిలో శాస్త్రిని సన్మానించారు. 1968 లో దివాకర్ల వెంకటావ ధాని శాస్త్రిని 'అపర పీసపాటి' బిరుదాంచితుల గావించారు. ఈలపాట రఘురా మయ్య, విశ్వనాథ శాస్త్రిచే, పౌరాణిక పద్యాలు చదివించుకుని సన్మా నించారు. ఆంధ్రనాటక అకాడమీ నాటి కార్యదర్శి ఏ. ఆర్. కృష్ణ,



విశ్వనాథ శాస్త్రి పద్య పఠన నైపుణ్యాన్ని కొనియాడారు. 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవ సందర్భంగా, కరీంనగర్ కలెక్టర్ చే వృద్ధ కళాకారునిగా సన్మానించ బడినారు. 1963లో ఆంధ్రప్రభ అనంతరం 'సారస్వత జ్యోతి' 'జయంతి', 'గౌతమి' దేవాదాయ శాఖ వారి 'ఆరాధన' పత్రికలకు పలు అంశాలపై వ్యాసాలు రాశారు. నాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ముదుగంటి రాంగోపాల్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి, రాష్ట్రపతి భవన్లో నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్, దేశ ప్రథమ పౌరుని కోరికపై, శ్రీకృష్ణ రాయబారం లోని పద్యాలను రాగ, శ్రావ్య యుతంగా గానం చేసి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, కృష్ణుడు రాయబారిగా చూపిన సామ దాన భేద దండోపాయాలను వివరించగా, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మంత్ర ముగ్ధులై, తమకు చేసిన సన్మానాన్ని, అభినందించిన సంఘటనను, ఆజన్మాంతం గుర్తుంచు కుంటామని విశ్వనాథ శాస్త్రి చెపుతుండే వారు. 2020 ఆగస్టు 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. కవిగా, పండితునిగా, రచయితగా, పౌరాణిక నటునిగా, పౌరాణికునిగా, దర్శకుడిగా, ఎందరో నటులను, మరెందరో భాషా పండితులను తీర్చిదిద్దిన, సంస్కృతాంధ్ర ఓరియెంటల్ సాయం డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి, తమ సన్నిహితులైన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తోడ్పాటుతో కృషి చేసిన, దివంగత ప్రధాని పి.వి.సన్నిహితుల సమ కాలికులు, శ్రీ నృసింహ గురు పీఠ నిర్వాహకులు, పౌరాణి కులు, రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు, ప్రముఖ పండితులు ధర్మపురి వాస్తవ్యులు రొట్టె విశ్వనాథ శాస్త్రి మృతి ధర్మపురికే గాక, తెలంగా ణకు తీరని లోటు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

## వేదాధారిత సేవా సంస్కృతి సంప్రదాయాలు...

# తిరుమల పవిత్రోత్సవాలు

శ్రీవారి ఆలయ ప్రవేశ ద్వారం లోనే భక్తుని హృదయం నిలకడగా అయ్యేలా చేసే పవిత్రత అనేది అనుభూతి చెందే తత్త్వం. ఆ తత్త్వానికే రూపం – పవి త్రోత్సవాలు. వేద విజ్ఞానంతో, ఆగమ విధానాలతో, భక్తి పారవశ్యంతో తిరు మలలో ప్రతి సంవత్సరం ఆచరించబడే పవిత్రోత్సవాలు ఆలయ నిత్య కైంకర్యాల పరిశుద్ధిని పునఃస్థాపించే ప్రత్యేక ఆధ్యాత్మిక క్రియ. ఈ సంవత్స రంలో ఈ ఉత్సవాలు ఆగస్టు 4వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగ నున్నా యి. వీటిని "దోష నివారక మహోత్సవాలు" అనే ప్రత్యేక నిర్వచనంతో శాస్త్రీయంగా గుర్తించారు. వైదిక సూత్రాలలో, పురాణాలలో, ముఖ్యంగా గరుడ పురాణంలో – "ఆలయ ఆరాధనలలో మానవత్వం వల్ల అపచారాలు జరిగితే, వాటి పరిహారానికి దైవ తృప్తిని కలిగించే శుద్ధి కరణ కర్మలు అవసరం" అని స్పష్టంగా పేర్కొన బడింది. దేవతా మూర్తులకు సమర్పించే సేవలు పవిత్రతతో కూడి ఉండాలని, ఇతరత్రా యాంత్రికత వల్లా, జాగ్రత్తల లేమితోనైనా జరిగే అన్యాయం దేవతా శక్తిలో లోపం కలిగించ కూడదనే ఉద్దేశ్యంతోనే ఈ పవిత్రోత్సవాల సాంప్రదాయ క్రతువు ప్రారంభమవుతుంది. వీటి పరిపూర్ణతకు వైకానస ఆగమ సూత్రాలే ఆధారం. తిరుమలలోని అర్చకులు, వేద పండితులు, ఆగమ విద్యా నిపుణులు కలసి మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. నిత్య పూజలతో పాటు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు ఈ సమయంలో విశేష అర్చన, హోమాదులు స్వీకరిస్తారు. పవిత్రోత్సవాలకు ముందు రోజు (ఈ సంవత్సరం ఆగస్టు 3న) అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రక్రియ వేద మంత్రోచ్చారణల మధ్య విత్తనాలను భూలోకానికి సమర్పించే విధానంగా జరుగుతుంది. ఇది సంకల్పాత్మకమైన కార్యక్రమం. ఆ తరువాతి రోజు (ఆగస్టు 4) మొదటి పవిత్ర సమర్పణ జరుగుతుంది. నాణ్యమైన సువాసన తంతువులతో తయారుచేసిన రంగురంగుల పవిత్ర మాలలను – మూలవి రాట్ స్వామి వారికి, ఉప దేవతలకు, ఆలయ ద్వారాలకు, ధ్వజ స్తంభానికి, కల్యాణ మండపాలకు అర్చకులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. వేద మంత్ర ధ్వనుల మధ్య ఆలయం అంతా ఈ పవిత్రత ధ్వజాలతో కళకళలాడుతుంది. రెండవ రోజు (ఆగస్టు 5) శ్రీవారి విగ్రహాలపై ప్రత్యేకంగా పవిత్ర తంతువు లను చుట్టి, యాగశాలలో సుదర్శన హోమానికి ముందు వేద పారాయ ణంతో పూజా విధానాలు కొనసాగుతాయి. యాగశాలలో 'సుదర్శన చక్రం' ప్రతిష్ఠితమై, "ఓం నమో భగవతే మహా సుదర్శనాయ" మంత్రోచ్చారణలతో హోమంలో పవిత్ర ఆహుతులు సమర్పించ బడతాయి. పవిత్రోత్సవాల చివరి రోజు (ఆగస్టు 6) పూర్ణా హుతితో ఉత్సవానికి ముగింపు పలికినా, ఆ రోజు సాయంత్రం మలయప్ప స్వామివారి ఉత్సవమూర్తిని శ్రీవారి తూర్పు మాడ వీధులలో ఊరేగింపు నిర్వహించ బడుతుంది. ఇది భక్తులకు కన్నుల పండువగా ఉంటుంది. పవిత్రోత్సవాల పరంపర గత మూడు శతాబ్దాలుగా తిరుమలలో నిర్విరామంగా కొనసాగుతుంది. 15వ శతాబ్దానికి చెందిన తాళ్ళపాక అన్నమాచార్యులు తన సంకీర్తనల్లో "పవిత్రతనే భక్తి శ్రేష్ఠత"గా వివరించడంలో విశేషం ఉంది. ఆయన కాలంలో తిరుమల ఆలయ ఆచార వ్యవస్థ మరింత క్రమబద్ధమైనదిగా మారింది. "శుద్ధి చేయి మనస్సు – శ్రీని వాసుని సేవకు సిద్ధమా" అనే భావం అనేక నిర్ణీత కైంకర్యాలకు సంకేతంగా నిలుస్తుంది. ఆయన ఆచారాలపై ఆధారపడి ఇప్పటికీ తిరుమలలోని పవిత్రో త్సవాలు ఆచరించ బడుతున్నాయని అర్చకుల అభిప్రాయం. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పేర్కొన్న గణాంకాల ప్రకారం 2024లో పవిత్రోత్సవాల ముగింపు రోజు సాయంత్రం జరిగిన ఊరేగింపులో దాదాపు 2.6 లక్షల భక్తులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 2025 పవిత్రోత్సవాలకు ఈ సంఖ్యను మించనున్న భక్తజన హాజరును టీటీడీ అంచనా వేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక దర్శన టికెట్లు, వెదురుగడలు, భక్తులకు ఆహ్లాదం, ఆనందం, తన్మయత్వం కల్గించే విధంగా ఆధునిక సౌకర్యాలన్ని సిద్ధం చేస్తున్నారు. అంతే కాక, ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల నాదస్వర వాద్య కళాకారులు, వేదగోష్ఠి, భజనగోష్ఠులు సంపూర్ణంగా ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికంగా నింపనున్నారు. తిరుమల పవిత్రోత్సవాల్లో పాల్గొనడం అంటే కేవలం దైవదర్శనం కాదనేది ఆలయ అర్చకుల ఉద్దేశ్యం. దీని వెనుక అర్థవంతమైన ఒక ఆత్మీయ తపస్సు ఉంది. పవిత్రోత్సవాల సందర్భంలో నియమాలను పాటిస్తూ, శ్రద్ధతో పూజా కార్యక్రమాలలో పాలుపంచు కోవడం ద్వారా భక్తునికి లోప రహితమైన మనస్సుతో స్వామివారి కృపను పొందే మార్గం ఏర్పడుతుంది. ఈ విధంగా తిరుమల పవిత్రోత్సవాలు – వేదానుసారంగా, ఆగమ అనుసారంగా, అనుభవానుసా రంగా – తిరుమల శ్రీవారి ఆలయ ఆధ్యాత్మిక జీవన తంత్రమే అని చెప్పవచ్చు. ఇది కేవలం తంత్రము కాదు, తపస్సు. ఇది కేవలం విధానం కాదు, భక్తి. ఇది కేవలం ఉత్సవం కాదు, ఆధ్యాత్మిక శుద్ధి యజ్ఞం. ప్రతి ఒక్క భక్తుని హృద యంలో భగవంతుని సేవ పవిత్రంగా స్థిరపడేందుకు తిరుమల పవిత్రోత్సవాలు ఒక దివ్య ఆహ్వానం. ఈ మూడు రోజుల పవిత్ర యాత్ర ద్వారా భక్తుని కి దేవతా సాన్నిధ్యం, ఆత్మ శాంతి, సర్వదోష పరిహారం లభిస్తాయి. శ్రీవారికి సమర్పించే పవిత్ర తంతువులు ఒక్క ఆలయ విగ్రహానికి మాత్రమే కాదు – మన జీవితాల్లోని మలిన భావాలకు కూడా అడ్డుగోడగా నిలుస్తాయి. 2025 ఆగస్టు 4న ప్రారంభమయ్యే ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల కొం డ మొత్తం పవిత్రత ప్రవాహంగా మారబోతోంది. ఈ దినాల్లో ఆత్మాన్వేషణ, పాపపరిహారం, దైవానుగ్రహం – ఈ త్రిత్వం మన జీవితంలో స్పష్టంగా ప్రత్యక్షమవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## సమస్యల చట్రంలో

# సింగిల్ వర్కింగ్ మహిళలు



మహిళలు అంటేనే మగమహారాజులకు చులకన. పురుషాధిక్య సమాజంలో మహిళ నేటికీ ద్వితీయ శ్రేణి పౌరురాలే. బాలికలు, యువతులు, మహిళల పట్ల మృగాళ్ల చూపులు నేటికీ ముళ్ల వలె గుచ్చుకుంటున్నాయి. లైంగిక హింసలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ ఉద్యోగ ఉపాధులు, పలు రకాల పనులు చేసుకుంటున్న మహిళలకు భద్రత కరువు అవుతున్నది. పని ప్రదేశంలో వివక్ష కోరలు విప్పుతు న్నారు. కాలక్రమంలో క్రమంగా సమాజ దృక్కోణం మారుతోంది. నేటి విద్యాధికులైన మహిళలకు కొంత ఆదరణ పెరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో వర్కింగ్ వూమెన్స్ లేదా పని చేస్తున్న మహిళలు పలు రకాల సమస్యలకు లోనవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తమ తమ ఉద్యోగ ఉపాధుల్లో ఉన్న సింగిల్ వర్కింగ్ మహిళల వేదనలు వర్ణనాతీతం. పురుషులు లేదా వివాహిత మహిళలతో ధీటుగా లేదా మెరుగైన సేవలు చేస్తున్న ఒంటరి మహిళల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి.

**సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం-2025 :**

వివాహం కాని లేదా చేసుకోని మహిళలు, వితంతువులు పనుల చేసుకుంటున్న వారిని "సింగిల్ వర్కింగ్ వుమెన్స్" లేదా "పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళలు" అని పిలుస్తున్నాం. పలు వర్కింగ్ నూనెని తమ కుటుంబ భారాలను మోస్తూ వృత్తిలో సహితం రాణిస్తున్నారు. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వూమెన్స్ పట్ల సమాజం పలు అపోహలను కలిగి వారిని కించపరచడం జరుగు తోంది." బార్బారా పైనే" అను వ్యక్తి చొరవతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, వారికి ప్రోత్సహించడానికి లేదా అభినందించడానికి ప్రతి ఏట 04 ఆగస్టు రోజున "సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం" పాటించడం జరుగుతోంది. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం. వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం.

**భారత్‌లో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు:**

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు భారతంలో అధికంగానే ఉన్నాయి. సామాజిక దురభి ప్రాయాలు, భద్రత చిక్కులు, వృత్తితో పాటు కుటుంబ వ్యక్తిగత పనుల మధ్య సమతుల్యత లోపించడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, చిన్నచూపు చూడడం, అతి తక్కువ వేతనాలు ఇవ్వడం, వివాహం కాలేదని ఎగతాళిగా చూడటం, ఆర్థిక అభద్రత, విజేతలైన సింగిల్ వర్కింగ్ వుమెన్స్‌కు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం, సమాజ నిరాదరణకు గురవడం, పనిలో పదోన్నతులు కల్పించకపోవడం లాంటి పలు సమాళ్లను నేటి భారత ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్నారు. ఈ విధమైన వివక్షలను ఎదుర్కొంటున్న సింగిల్ వర్కింగ్ వుమెన్స్ మానసిక ఒత్తిడి, ఆందోళన లాంటి అనారోగ్యాలకు దగ్గర అవుతున్నారు. వ్యక్తిగత విషయాలు, కుటుంబ సభ్యుల సమస్యలు, వృత్తిలో వేధింపులు లాంటివి పెరగడంతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల పౌర సమాజం తగిన విధంగా ఆదరించడం, వారి సేవలను కొనియాడడం, వారికి అవసర చేయూతను ఇవ్వడం జరగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పిల్లలకు తగిన అవకాశాలు కల్పించడం కొనసాగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల మానవ దృక్కోణం మారాలి, వారికి అండగా పౌర సమాజం నిలవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

# ఓటమి ఎరుగని నాయకురాలు నందిని సత్పతి

ఆమె ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితురాలు, విశ్వస నీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 – 2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాండి చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమా నికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పత్తి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్ని కయ్యారు. నందిని సత్పత్తిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని 1998 పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే లోనే గాక ఒక రచ యితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సాహిత్య రచనలు ఇతర భాషల లోనికి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, 1998లో సాహిత్య భారతి సమ్మాన్ అవార్డును అందుకుంది. ఆమె ముఖ్య మంత్రిగా పని చేసినప్పుడు ఒడియా జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ, సంస్కృతి, విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణలు చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. నందిని సత్పతి 2006 ఆగస్టు 04 న భువనేశ్వర్ లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**



# ఆడ పిల్లల భవిష్యత్తుకు భరోసా




**బేటీ బచావో బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజనతో ఆర్థిక పునాది**

**పొదుపు పథకంతో ప్రయోజనాలెన్నో**

**తల్లిదండ్రులకు గొప్ప పెట్టుబడి మార్గం**

**అద్భుత పథకాలు అందిస్తున్న కేంద్ర సర్కార్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ఆడపిల్లల భవిష్యత్తు ఆర్థికంగా ఉండాలనే తల్లిదండ్రుల ఆశకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమైన పథకమే సుకన్య సమృద్ధి యోజన... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015 జనవరి 22న 'బేటీ బచావో బేటీ పడావో' పథకాన్ని ప్రారంభించారు. ఆడపిల్లల ఉన్నత చదువులు, పెండ్లి ఖర్చుల కోసం భవిష్యతులో ఆర్థిక ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారు. తక్కువ మొత్తంతో పెట్టుబడి ప్రారంభించి, దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో డబ్బును కూడబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ఈ పథకం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఇది పన్ను చెల్లింపుదారులకు అదనపు ఆకర్షణగా చెప్పచ్చు.**

ఆడపిల్ల భవిష్యత్‌కు ఆర్థిక పునాది...
ఆడపిల్ల పుట్టగానే కొంత ఆర్థికంగా వెనకేసుకోవాలనే ఆలోచన చేస్తుంటారు. భవిష్యత్‌లో ఎలాంటి అవసరాలకైన ఉపయోగపడుతుందనే బావన ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన అనేది కేవలం ఒక పొదుపు పథకం మాత్రమే కాదు.. ఆడపిల్లల సాధికారతకు ఒక సాధనమని చెప్పచ్చు. ఇది మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ, మానవ వనరుల మంత్రిత్వ శాఖల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించబడుతుంది. దీని ద్వారా ఆడపిల్లల పుట్టిన తర్వాత నుంచే వారి భవిష్యత్తుకు ఆర్థిక పునాది వేయడానికి అవకాశం లభిస్తుంది.

**సుకన్య సమృద్ధి యోజన ప్రయోజనాలు...**
సుకన్య సమృద్ధి యోజన పథకం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. తల్లిదండ్రులకు, ఆడపిల్లలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఎస్ఎస్‌వై ఖాతాకు 2శాతం అధిక వడ్డీ రేటు లభిస్తుంది. ఇతర చిన్న పొదుపు పథకాల కంటే చాలా ఎక్కువ. పెట్టుబడిపై మంచి రాబడిని అందిస్తుంది. ఆదాయపు పన్ను చట్టం 80సీ కింద సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు చేసే పెట్టుబడులపై పన్ను మినహాయింపు పొందవచ్చు. మెచ్యూరిటీ సమయంలో వచ్చే మొత్తం కూడా పూర్తిగా పన్ను రహితం. సంవత్సరానికి కనీసం రూ. 250 నుంచి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. చిన్న మొత్తాలతో ప్రారంభించి, దీర్ఘకాలంలో గణనీయమైన మొత్తాన్ని కూడబెట్టుకోవచ్చు.

**ఖాతా ఎవరు ప్రారంభించవచ్చు.. అర్హతలు ఏంటి..**
సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిచే సమయానికి బాలిక వయస్సు 10 సంవత్సరాలు అంతకంటే తక్కువ ఉండాలి. బాలిక 11 సంవత్సరాలు దాటితే అర్హులు కారు. ఒక కుటుంబంలో గరిష్ఠంగా ఇద్దరు బాలికల కోసం ఖాతాను తెరవడానికి అనుమతి ఉంది. కవల పిల్లలు, ట్రిప్లెట్స్ విషయంలో మూడవ సంతానం పేరు మీద కూడా ఖాతా తెరవడానికి అనుమతి ఉంటుంది. బాలిక తల్లిదండ్రులు వారి చట్టపరమైన సంరక్షకులకు మాత్రమే ఖాతాను తెరవడానికి అనుమతి ఉంటుంది. ఈ అర్హతలున్న వారు తమ ఆడబిడ్డ భవిష్యత్తు కోసం ఈ అద్భుతమైన పథకంలో భాగస్వామ్యం కావచ్చు.

**ఖాతాను ఎలా తెరవాలి...**
సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవడం చాలా సులువని చెప్పచ్చు. ఆఫ్‌లైన్ విధానం ఎంచుకుంటే సమీపంలోని ఏదైనా గుర్తింపు పొందిన బ్యాంక్ పోస్టాఫీసుకు వెళ్లి సుకన్య సమృద్ధి యోజన దరఖాస్తు ఫారాన్ని అడగండి. ఫారంలో అడిగిన వివరాలను (బాలిక పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల వివరాలు, చిరునామా మొదలైనవి) జాగ్రత్తగా నింపండి. నింపిన దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన పత్రాలను జతచేసి సమర్పించండి. కనీసం రూ. 250 లేదా అంతకంటే ఎక్కువ మొత్తంతో మొదటి డిపాజిట్ చేయండి. అన్ని వివరాలు సరిచూసుకున్న తర్వాత, మీకు ఎస్ఎస్‌వై ఖాతా పాస్‌బుక్ జారీ చేయబడుతుంది.

**ఆన్‌లైన్ విధానంలో...**
నేరుగా ఆన్‌లైన్‌లో సుకన్య సమృద్ధి యోజన ఖాతాను తెరవడానికి పూర్తి స్థాయి సదుపాయం ఏ బ్యాంకు పోస్టాఫీసు అందించడం లేదు. అయితే, మీరు కొన్ని బ్యాంకుల వెబ్‌సైట్లలో ఆన్‌లైన్‌లో అభ్యర్థన పెట్టుకోవచ్చు. అభ్యర్థన సమర్పించిన తర్వాత, బ్యాంక్ అధికారి మిమ్మల్ని సంప్రదిస్తారు. తదుపరి ప్రక్రియ కోసం మీరు బ్యాంకు లేదా పోస్టాఫీసు శాఖను సందర్శించాల్సి ఉంటుంది. ఒకసారి ఖాతా తెరిచిన తర్వాత, దాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించుకోవచ్చు

**ఖాతాకు అవసరమైన పత్రాలు...**
ఖాతాను తెరవడానికి బాలిక జనన ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రులు/సంరక్షకుల ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, చిరునామా ధ్రువీకరణ పత్రం,బాలిక, తల్లిదండ్రులు/సంరక్షకుల ఫోటోలను సిద్ధంగా ఉంచుకుంటే ఖాతా తెరవడం చాలా సులువు అవుతుంది.

**ఎన్నేళ్ల వరకు డబ్బు జమ చేయాలి...**
పథకంలో డబ్బు జమ చేసే విధానం ప్రత్యేకంగా ఉంటుంది. మీరు ఖాతా తెరిచిన తేదీ నుండి 15 సంవత్సరాల వరకు మాత్రమే డబ్బు జమ చేయాలి. ఆ తర్వాత 21 సంవత్సరాల మెచ్యూరిటీ కాలం పూర్తయ్యే వరకు మీ జమ చేసిన మొత్తంపై వడ్డీ లభిస్తూనే ఉంటుంది. అంటే, మీరు 15 సంవత్సరాలు మాత్రమే పెట్టుబడి పెట్టి, మిగిలిన 6 సంవత్సరాలు వడ్డీ ప్రయోజనం పొందుతారు.

**సుకన్య సమృద్ధి యోజనతో భవిష్యత్తుకు భరోసా...**
సుకన్య సమృద్ధి యోజన అనేది ఆడబిడ్డ భవిష్యత్తుకు ఆర్థికంగా ఒక పటిష్టమైన పునాది వేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఒక సురక్షితమైన, అత్యంత లాభదాయకమైన పథకం. అధిక వడ్డీ రేట్లు, పన్ను మినహాయింపులు, ప్రభుత్వ హామీతో కూడిన ఈ పథకం తల్లిదండ్రులకు ఎంతో ప్రశాంతతను అందిస్తుంది. కుమార్తె ఉన్నత విద్యకు, వివాహానికి అవసరమయ్యే ఆర్థిక అవసరాలను తీర్చడానికి ఇది ఒక గొప్ప మార్గం. కేవలం నెలకు కొద్ది మొత్తంతో పెట్టుబడి పెట్టడం ద్వారా, 21 సంవత్సరాలకు రూ.70 లక్షల వరకు కూడబెట్టుకునే అవకాశం ఉంది.

### బంగారు భవిష్యత్తుకు పునాది



ఆడపిల్లల సంరక్షణ కోసం 'బేటి బచావో బేటి పడావో' అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం "సుకన్య సమృద్ధి యోజన పథకం" ను ప్రవేశ పెట్టింది. పదేండ్ల లోపున్న ప్రతి ఆడపిల్లకి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు కేవలం రూ. 250తో పోస్ట్ ఆఫీస్ లో ఖాతా తెరవవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షలు జమ చేయవచ్చు. ఖాతా తెరచిన తేది నుండి 15 ఏండ్ల వరకు డబ్బులు జమ చేయాలి. ఆడపిల్లకి 21 తర్వాత ఖాతా నిలిపివేయ బడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 8.6% వడ్డీ నిర్ణయించ బడింది. ఆడపిల్లలున్న ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరి ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది వేయండి. అవకాశాన్ని సద్వినియోగపరచుకోండి.

–బుర్రి శ్రీనివాస్, సబ్ పోస్ట్ మాస్టర్ మహాముత్తారం (భూపాలపల్లి)




## త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో

# చికిత్స ప్రారంభం!



ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో.. 23%ప్రతీ %పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రా యాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో, టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాల్‌కృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాల్‌కృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు. పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో ఆధునిక వైద్య వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్స అందించబడుతుందని, వైద్యం పేరుతో కుట్ర, దోపిడీని అంతం చేయడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ బరే?డి, డాక్టర్ విపిన్ కుమార్ జనరల్ సెక్రటరీ ఇంటిగ్రేటెడ్ ఆయుష్ కౌన్సిల్, డాక్టర్ సునీల్ అహుజా, పద్మశ్రీ డాక్టర్ బిఎన్ గంగాధర్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్, డాక్టర్ విశాల్ మాగో ప్రొఫెసర్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి ఎయిమ్స్ రిషికేశ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆయుష్ కార్యక్రమం, మొదటి సెషన్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ గంగాధర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒడిశా ప్రభుత్వ సాధికార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డి గోపాల్ సి నందా అధ్యక్షతన ప్రారంభమైంది. ఇందులో పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లోని గురు రవిదాస్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైద్య రాకేష్ శర్మ, ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఇఎన్‌టి విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ మను మల్హోత్రా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ పులక్ ముఖర్జీ తమ పరిశోధనలను ప్రదర్శించారు.

## ఈపీఎఫ్‌వో మీ పీఎఫ్ డబ్బును

# ఎక్కడ పెట్టుబడి పెడుతుందో తెలుసా..?

ఏదైన సంస్థలో పనిచేస్తే జీతం నుంచి ప్రతి నెలా పీఎఫ్ కట్ అవుతుంది. ఉద్యోగి జీతం నుంచి కట్ చేసిన డబ్బుకు సమానంగా కంపెనీ కూడా పీఎఫ్ కడుతుంది. కష్టకాలంలో పీఎఫ్ ఎంతో ఉపయోగ పడుతుంది. రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ వంటి సౌకర్యాలను అందిస్తుంది. అకౌంట్ ఓపెన్ చేసిన 6నెలల తర్వాత నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు పీఎఫ్ విత్ డ్రా చేసుకోవచ్చు. అయితే పీఎఫ్ డబ్బు ఎప్పటికీ అకౌంట్‌లోనే ఉంటుం దా..? లేదా సంస్థ ఎక్కడైనా పెట్టుబడి పెడుతుం దా అనే డౌట్లు చాలా మందిలో ఉంటాయి. ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈ డబ్బును స్థిర ఆదాయ మార్గాల్లో పెట్టుబడి పెడుతుంది.

మూడు భాగాలుగా పీఎఫ్ డబ్బు
పీఎఫ్ పథకం కింద.. ఉద్యోగులు, యజమానులు ఇద్దరూ ప్రతి నెలా ప్రాథమిక జీతంలో 12శాతం కంట్రిబ్యూషన్ చేస్తారు. ఉద్యోగి జీతం నుండి కట్ అయిన 12శాతం పూర్తిగా మీ ఖాతాలోకి వెళుతుంది. మీరు ప్రతి ఏడాది దానిపై వడ్డీని కూడా పొందుతారు. యజమాని నుంచి జమ చేసింది మాత్రం మూడు భాగాలుగా విభజించారు.
8.33శాతం ఈపీఎస్ (పెన్షన్ పథకం) కు వెళుతుంది.
3.67శాతం ఈపీఎఫ్ ఖాతాకు వెళుతుంది.
దీనితో పాటు (బీమా పథకం) కు కూడా విడిగా ఉంటుంది. ఉదాహరణకు.. మీ ప్రాథమిక జీతం రూ.16,000 అయితే..




రెండు వైపులా రూ.1,920 %-% రూ.1,920 ఖాతాలో యాడ్ అవుతాయి. ఇందులో యజమాని వైపు నుండి రూ.587 మాత్రమే %జూఖీ% లో కనిపిస్తుంది. మిగిలినది పెన్షన్, బీమా పథకానికి వెళు తుంది.
ఈపీఎఫ్‌వో డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతుంది?
ఈపీఎఫ్‌వో మీ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని నేరుగా తన వద్దే నగదు రూపంలో ఉంచుకోదు. సురక్షితమైన, స్థిరమైన రాబడికి అవకాశం ఉన్న పథకాలలో పెట్టుబడి పెడుతుంది.
ప్రభుత్వ బాండ్లు %-% సెక్యూరిటీలు:
గత కొన్ని సంవత్సరాలుగా.. ఈపీఎఫ్‌వో తన నిధులలో 15శాతం స్టాక్ మార్కెట్‌తో అనుసంధానించబడిన %జుఖీ%లలో పెట్టుబడి పెడుతుంది. పెన్షన్, బీమా ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. యజమాని %జూూ%లో జమ చేసిన 8.33శాతం మీ పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్‌కు ఆధారం అవుతుంది. మీరు 10 ఏళ్లు %జూఖీ% పథకానికి నిరంతరం డబ్బు కడుతుంటే, మీరు 58ఏళ్ల తర్వాత పెన్షన్ పొందుతారు. దీనితో పాటు %జుణూ×% పథకం కింద, ఉద్యోగి అకాల మరణంపై కుటుంబానికి బీమా ప్రయోజనం కూడా లభిస్తుంది.
పెన్షన్ మొత్తాన్ని ఎప్పుడు తీసుకోవచ్చు..?
మీరు 10 ఏళ్ల కంటే తక్కువ కాలం పనిచేసి.. మీ పీఎఫ్ ఖాతాను మూసివేస్తే.. ఫామ్ 10%జ% ని ఫిల్ చేసి పెన్షన్ డబ్బును తీసుకోవచ్చు. కానీ 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటే మీరు పెన్షన్ డబ్బును ఉపసంహరించుకోలేరు. కానీ భవిష్యత్తులో పెన్షన్‌కు అర్హులు అవుతారు.

## ఒక్క రోజులోనే 1500 పెరిగిన

# బంగారం ధర



బంగారం ధరలు నమ్మించి దెబ్బకొడుతోంది. తగ్గుతూ వస్తున్న పసిడి ధర.. ఒక్కసారిగా ఎగబాకుతోంది. ధరల విషయంలో స్వల్పంగా తగ్గుతున్న బంగారం ధర.. పెరిగేటప్పుడు మాత్రం భారీగా ఉంటుంది. గత నాలుగైదు రోజులుగా స్వల్పంగానే తగ్గుతూ వస్తోంది. కానీ నిన్నటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రోజులోనే భారీగా పెరిగింది. అంటే తులం బంగారం ధరపై ఏకంగా 1500 రూపాయల వరకు దూసుకుపోయింది. శనివారం 24 క్యారెట్ల తులం బంగారం ధర 99,810 ఉండగా, ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి రూ.1,01,350 ఉంది. అంటే లక్ష దాటేసింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై కూడా అదే రీతిలో పెరిగి ప్రస్తుతం రూ.92,900 వద్ద ఉంది. ఇక వెండి ధర విషయానికొస్తే ఇది పెద్దగా పెరగలేదు. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,13,000 వద్ద ఉంది. ప్రాంతాల్లో రూ.1,23,000 ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,350 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,900 వద్ద ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,350 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,900 వద్ద ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,500 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,050 వద్ద ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,350 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,900 వద్ద ఉంది.

## కస్టమర్లకు అలర్ట్ ఆగస్టులో

# 15 రోజులు బ్యాంకులు బంద్

ఏయే రోజుల్లో అంటే..
చాలా మందికి ప్రతి రోజు బ్యాంకు నిమిత్తం పనులు ఉంటాయి. అలాంటి వారు నెలలో ఏయే రోజుల్లో బ్యాంకులు మూసి ఉంటాయోనన్న విషయాన్ని ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఏయే రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం.
ఆగస్టు 3, ఆదివారం: దేశ వ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది.
ఆగస్టు 8, శుక్రవారం: సిక్కిం, ఒడిశా ప్రాంతాల్లో సెలవు (గిరిజన పండుగ.. టెండాంగ్‌లో రమ్ ఫండ్)
ఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగ
ఆగస్టు 10, ఆదివారం: దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు
ఆగస్టు 13, బుధవారం: మణిపూర్‌లో రాష్ట్ర స్థాయి పండుగ (దేశ భక్తి దివస్)
ఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు
ఆగస్టు 16, శనివారం: జన్మాష్టమి, ఇంకా పార్సీ నూతన సంవత్సర సెలవు
ఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవు
ఆగస్టు 19, మంగళవారం: త్రిపురలో సెలవు (మహారాజా బీర్ బిక్రమ్ కిషోర్ మాణిక్య బహదూర్ జన్మదినం)
ఆగస్టు 23, శనివారం: నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు
ఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు
ఆగస్టు 25, సోమవారం: అసోంలో బ్యాంకులకు సెలవు (శ్రీమంత శంకరదేవుని తిరుభావ తిథి)
ఆగస్టు 27, బుధవారం: గణేష్ చతుర్థి సందర్భంగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులకు సెలవు
ఆగస్టు 28, గురువారం: నువాఖై, గణేష్ చతుర్థి సందర్భంగా గోవా, ఒడిశా ప్రాంతాల్లో సెలవు.

## భారత రైల్వే కీలక నిర్ణయం..

# ఇప్పుడు రైళ్లలో కూడా బ్లాక్ బాక్స్ ఏర్పాటు!

బ్లాక్ బాక్స్.. దీని చాలా సార్లు వినే ఉంటారు. దీనిని విమానాలలో ఏర్పాటు చేస్తారు. బ్లాక్ బాక్స్‌లో పైలట్ మాట్లాడిన మాటలు పూర్తిగా రికార్డు అవుతాయి. దీని వల్ల ప్రమాదం జరిగేందుకు కారణాలను తెలుసుకోవచ్చు. విమానాల మాదిరి గానే ఇప్పుడు ప్రతి రైలులోనూ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయనుంది రైల్వే. ఈ బ్లాక్ బాక్స్ రైలు ఇంజిన్‌లో అమర్చుతారు. లోకో పైలట్ ప్రతి కార్యాచరణ దానిలో రికార్డ్ అవుతుంది. సంభాషణ ఆడియో-వీడియో రికార్డింగ్ ఉంటుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేశారు. కొత్త రైళ్ల ఇంజిన్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయడానికి టెండర్లు కూడా జారీ చేశారు.
**ఇది కూడా :**
అంటే బనారస్ లోకో వర్క్స్ ఈ టెండర్లను జారీ చేసింది.



ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి రవాణా చేయడానికి రైల్వేల భారీ నెట్‌వర్క్ పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో ప్రమాదాలకు కారణాన్ని కనుగొనడంలో, వాటిని నివారించడంలో బ్లాక్ బాక్స్ వంటి సాంకేతికత చాలా సహాయపడుతుంది. హై స్పీడ్ రైళ్ల ఆపరేషన్ కారణంగా దీని అవసరం మరింతగా అనుభూతి చెందుతోంది. రైలు ప్రమాదాలను నివారించడానికి రైల్వేలు ఈ చర్య తీసుకోబోతున్నాయి. విమానాల మాదిరిగానే సుదూర రైళ్ల ఇంజిన్లలో 'బ్లాక్ బాక్స్' ఏర్పాటు చేయనున్నారు. లోకో పైలట్ క్యాబిన్, స్థానిక రైళ్ల మోటార్‌మ్యాన్ క్యాబిన్‌లను క్రూ వాయిస్ అండ్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌తో అమర్చనున్నారు. దీనితో పాటు బోగీ వెలుపల ఆడియో విజువల్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తారు .లోకో పైలట్ క్యాబిన్‌లో కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాల ద్వారా లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ పర్యవేక్షిస్తారు. ఇవన్నీ వ్యవస్థలో నమోదు అవుతాయి. అలాగే విమాన ప్రమాదంలో బ్లాక్ బాక్స్ సహాయపడినట్లే ఈ వ్యవస్థ ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితిలో రైల్వేలకు సహాయపడుతుంది. ఈ సాంకేతికత సహాయంతో రైలు ప్రమాదం జరిగినప్పుడు అసలు కారణాన్ని కనుగొనవచ్చు.

## బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, ఆగస్టు 3 (నినాదం) :** మల్లాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ అమ్మవారిని దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి. శ్రావణమాస బోనాల సందర్భంగా మల్లాపూర్ ఈదమ్మ అమ్మవారి దేవాలయం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్, దంతురి రాజు గౌడ్, కోయిగూర బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి ,మెరుపుల బాలరాజ్ గౌడ్, పర్వతాలు, బెల్లం శ్రీనివాస్, సోనీ, రాంపల్లి సాయి, గుడేసా సాయి, టిల్లు, జయంత్, వినేష్ విక్కి మరియు ఆలయ కామిటి సభ్యులు అచ్చగొని శంకర్ గౌడ్, తీగుల్లా శ్రీనివాస్, యాదగిరి, సతీష్ పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**నాచారం, ఆగస్టు 3 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో జరిగిన బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లురి అంజయ్య బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరీ ప్రవీణ్ పాల్గొన్నారు.

## మా ఆఫ్ సిటిజన్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలు




**అల్వాల్, ఆగస్టు 3( నినాదం):** సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్ లో మా ఆఫ్ సీజన్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 నేషనల్ మాస్టర్ సాథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ తరపున స్టేట్ ఓపెన్ మీట్ 2025 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్స్ మీట్లో 35 సంవత్సరాల నుంచి 90 ఏళ్ల వయసు గలవారు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యంగా ఉండడం గొప్ప స్ఫూర్తిదాయకమని అభినందించి వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, ఒలంపిక్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, లక్ష్మి బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగున్నర ఏండ్లలో 98 కోట్ల అభివృద్ధి పనులు

### కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

**మేడ్చల్ మల్కాజిగిరి,ఆగస్టు3,(నినాదం):** ఉప్పల్ నియోజక వర్గం చిల్కానగర్ డివిజన్ పలు కాలనీలో బస్తీల్లో సుమారు కోటీ ఎనిమిది లక్షల నిధులతో అభివృద్ధి పనులకు వ్యయంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కళ్యాణ్ పూరి లోని ఇందిరా నగర్, జాహిద్ నగర్‌లో బీరప్ప గడ్డలో భూగర్భ డ్రైనేజీ పనులు ఈస్ట్ కళ్యాణపురిలో బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ వర్క్ పనులకు రాఘవేంద్ర నగర్ కాలనీలో చిల్కానగర్ బొడ్రాయి వెనకాల వీధిలో సిసి రోడ్ల పనులకు చిలుకానగర్ మరాలా మైసమ్మ ఆలయం వద్ద స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పైప్ లైన్ల నులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అహర్నిశలు ప్రజలలో ఉంటూ ప్రజలతో మమేకమై బస్తీలలో కాలనీలలో



మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందిస్తున్నానని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి చిల్కానగర్ డివిజన్ కి ఎనలేని నిధులు వస్తున్నాయని చిలుక నగర్



డివిజన్ పట్ల వారు ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు వారికి అభినందనలు తెలుపుతున్నామని కొనియాడారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున బస్తీవాసులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికే తొలి ప్రాధాన్యత





### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసి కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేయడంతో పాటు పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అందులో భాగంగా సాయి గ్రామం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 125 – గాజులరామారం డివిజన్ సాయి గ్రామం కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయంతో పాటు కాలనీలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు.యండమూరి ఎం. గ్రీనరీ అప్షన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజుల రామారం డివిజన్ యండమూరి ఎం.గ్రీనరీ అప్షన్స్ కాలనీలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికే తొలి ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని, గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామని వివరించారు.

### సమస్యలు లేని సముదాయంగా

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్,4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రట్రిస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హనీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమ్ద్, వెంకట రమణ,రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష్ణ, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్‌లో కురుమ సంఘం భవనం ప్రారంభం

**మేడ్చల్ మల్కాజిగిరి,ప్రతినిధి,ఆగస్టు3,(నినాదం):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో కురుమ సంఘం నూతన భవనం ను ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి ,కురుమసంఘం అధ్యక్షులు అల్లం కొమురయ్య, ప్రధాన కార్యదర్శి వనకల్ల వెంకటేష్, కోశాధికారి చేవెల్లి కిషోర్, చెవళ్ళ మల్లయ్య, గుమ్మల కొమురయ్య, దొడ్డి కొమురయ్య, కొయ్యడ మల్లేష్, దొడ్డి వెంకటయ్య, దొడ్డి సిద్దిమల్లేష్, అల్లం నర్సింహా, ఒగ్గు రత్నయ్య, పల్ల మహేందర్,గుడుగుంట్ల శ్రీశైలం, గుడుగుంట్ల చందు, బాను, భాస్కర్, బంటు సందీప్,గుడుగుంట్ల వెంకటేష్, గుముల నారాయణ,వానకల్ల కొమురయ్య,పల్ల బాలయ్య, గుముల అశోక్,ఒగ్గు జంగయ్య, గుడుగుంట్ల జంగయ్య,గొల్ల కొమురయ్య,



గోటికే రామకృష్ణ, గోటికే సత్తయ్య, గుడుగుంట్ల యాదయ్య, గడ్డం రమేష్,వడ్డెపెల్లి స్వామి, దొడ్డి ముత్యాలు మద మహేష్, కురుమ సంఘం సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడీ బోధనలు అనుసరణీయం

### వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### విశ్వశాంతి కోసం 18వ సారి పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

### నీలం మధు ముదిరాజ్

**జిన్నారం ఆగస్టు 3 (నినాదం):** మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయమని ఆ మహాత్ముడు చూపిన సన్మార్గంలో వీరశైవులు పయనిస్తూ లోక కళ్యాణం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పటాన్ చెరు ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వశాంతికి వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగా పాదయాత్రను చేపట్టడం అభినందనీయ మన్నారు. సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ



వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్‌లకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వీరశైవ లింగాయత్ ల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే లింగాయత్ లను ఓసీ నుంచి బీసీ లకు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగాయత్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు,పటాన్చెరువు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, INTUC జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు జలిగారి ఎట్టయ్య, పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, రవి, దేవరాజ్, సాయి, అశోక్, ప్రవీణ్, అనిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించిన కార్పొరేటర్





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు3,(నినాదం):** ఉప్పల్ శాంతినగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఆలయ కమిటీ, కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు మన్నే సిద్దిరాములు, ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ, ఏ వి డి రవేంద్రన్, నడికుడి భాస్కర్, అధ్యక్షులు పబ్బతి వేంకటేష్, ఉపాధ్యక్షులు కొండం రావేందర్ రెడ్డి, తన్నీరు కొండల్ రావు, కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాదే ఆంజనేయులు, సహాయ కార్యదర్శి బచ్చు నర్సింహా, సంబరం శివ కుమార్, కార్యనిర్వాహన కార్యదర్శి అంబంటి సందీప్, గాదెగోని అజయ్, గువ్వల భరత్ కుమార్,ఆలయ అర్చకులు శ్రీమాన్ రాఘవేంద్ర చార్యులు, వల్లపు సాయి కుమార్,ఈగ అంజన్న, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, పసల లూకాస్, సుధాకర్, నాగిరెడ్డి, అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్, అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ,కుశంగల సతీష్,లకన్, కాసోజు సత్తి,భీమ్ సేన, కరుణాకర్ రెడ్డి, మౌలానా,మమతా, పుష లత, మంజుల , చంద్రకళ ,సబితా, రజితమ్మ, శారద, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం

**అల్వాల్, ఆగస్టు 3 (నినాదం):** వీర్ రక్ష ఫౌండేషన్ డైరెక్టర్ సుబేదార్ సంతోష్ కుమార్ మాలి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ మరియు ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్గిల్ లో వీర మరణం పొందిన రామ్ చందర్ తల్లి అయిన బాలమణిని ఘనంగా సన్మానం చేశారు .కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులకు సన్మానించారు. కార్గిల్ యుద్ధ అనంతరం మరణం పొందిన సైనికుల పిల్లలైనా వికలాంగులకు వితంతువులకు నిరాధారమైన సైనికుల కుటుంబమునకు పెన్షన్ కల్పిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొయి సుజాత మాట్లాడుతూ మాజీ సైనికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి, సంతోష్ కుమార్ మాలి, నీరజ్ దూబే, జర్నీల్



సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే పాండే ,స్వర్ణ రెడ్డి, మొయ్యి సుజాత,మాజీ ఆర్మీ ఆఫీసర్స్ సైనికులు పాల్గొన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ ఇందిరా నాగర్ పోచమ్మ తల్లి, రాజీవ్ గాంధీ నగర్ లోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేవత మూర్తుల చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగనాయప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ సలీం, తాజా మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్ సుధాకర్, కో-ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, బీఆర్ఎస్



జెనరల్ సెక్రటరీ దూసుకంటి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బౌరంపేట్ ప్యాక్ డైరెక్టర్ జీతయ్య, నిజాంపేట యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ సిపిఐ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్

**జవహర్‌నగర్, ఆగస్టు3 (నినాదం):** సమ సమాజమే లక్ష్యంగా అభివృద్ధి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజులపాటు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో ఘనంగా జరగనున్నాయని మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిదళిత సంక్షేమ భవన్లో మహాసభలకు సంబంధించిన గోడపత్రికను సిపిఐ కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుమాట్లాడుతూ వందేళ్ళ ప్రస్థానంలో ముందుకు సాగుతున్న సిపిఐ ని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని ఆయన అన్నారు. గడిచిన మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. తద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 240 సీట్లకు కట్టడి చేయడంలో విజయం సాధించామని చెప్పారు. అసంఘటిత కార్మికుల వేతనాల పెంపు కోసము సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న అన్నారు. అయితే అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తూనే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తామని చెప్పారు. ఇకముందు మరింత పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సన్నద్ధం కానున్నామని ఇందుకు మహాసభల వేదికగా



కార్యాచరణను రూపొందించు కొన్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు తదితరులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుక వచ్చిన బీసీ బిల్లు కు బిజెపి పెద్ద అడ్డంకి అని విమర్శించారు. ఒకవైపు బీసీ బిల్లుకు అడ్డు పడుతున్న బిజెపి మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిన బీసీ బిల్లును గత నాలుగు నెలలుగా తొక్కి పెట్టడం ఆర్డినెన్స్ విషయంలో సైతం అదేవిధంగా చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, మహిళా సమైక్య కాప్రా మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ, సిపిఐ గిరిప్రసాద్ నగర్ సహాయ కార్యదర్శి కొండ సత్యం, సాగర్, సిపిఐ నాయకులు కోదాసు గంగారం, పి. నరసింహ, డి .నాగేష్, మల్లికా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నార్ల సురేష్‌కు డాక్టరేట్ రావడం అభినందనీయం

### • శ్రీ మణికంఠ భక్త సమాజం

**అల్వాల్, ఆగస్టు 3(నినాదం):** మచ్చ బొల్లారంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా సామాజిక ఆధ్యాత్మిక వివిధ రకాల సేవలను అందజేస్తున్నాడని తమిళనాడులోని హొసూర్ నగరంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ సాధించిన నార్ల సురేష్ ని శ్రీ మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో అయ్యప్ప దేవస్థానంలో శ్రీ మదన్మోహన్ రెడ్డి గురుస్వామిమరియు ఇతర గురుస్వాములు శాలువతో ఘనంగా సన్మానించారు. మదన్మోహన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ వెంచించిన సమయము ఖర్చుపెట్టిన ధనము ఎప్పటికీ వృధా కాదు. అది ఇచ్చే ప్రతిఫలము ఊహలకు అందనంతగా ఉంటుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా నుండి నార్ల సురేష్ చేస్తున్న సేవలు ఎంతో



అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ రాజు గురుస్వామి, మల్లేష్ గురు స్వామి, రాజన్న గురుస్వామి, వెంకటేష్, భాను, రమేష్, మణికంఠ భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం):** సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ స్నేహం అనే పదంవిశ్వాసానికి,,నమ్మకానికి పునాది స్నేహమని, స్నేహాన్ని మించింది గొప్పది ఈ సృష్టిలో లేదని ఆయన అన్నారు. దివ్యాంగ విద్యార్థులను స్నేహపూర్వకంగా, ప్రేమపూర్వకంగా, వాత్సల్యంతో, అనురాగంతో వారిని అక్కున చేర్చుకుని వారికి తగిన శిక్షణ నిస్తే వారు సంతోషంగా ఆ శిక్షణను స్వీకరిస్తారని ఆయన అన్నారు.ఆశ్రమంలో పని చేసే స్పెషల్ టీచర్స్, ఆయాలు, అటెండర్లు, పిల్లల తల్లిదండ్రులు,తదితర సిబ్బంది అందరూ స్నేహపూర్వక అమృతస్థాన్ని వారికి అందించి, వారి మనోవికాసానికి వారి అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.దివ్యాంగ విద్యార్థులందరూ ఒకరికొకరు స్నేహపూర్వక రక్షాబంధనలు కట్టుకున్నారు.

## పాపయ్య పల్లెలో కోతుల స్వైర విహారం



**జమ్మికుంట, ఆగస్టు 3, (నినాదం) :** జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో కోతులు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు తీవ్రభయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు డీసీఎం వ్యాన్ ద్వారా దాదాపు 1000 కి పైగా కోతులను గ్రామంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఇంకో సంఖ్యలో ఉన్న వానరాలు ఇంటి చుట్టూ తిరుగుతూ ఇంటిలో ఉన్న వస్తువులను చిందర వందర చేయడంతో పాటు చిన్న చిన్నపిల్లలు వాటిని చూసి భయాందోళనల చెందుతున్నారు. గ్రామంలో ఉన్న ప్రజలు ఏవైనా వస్తువులను తీసుకొని వెళ్తున్న తరుణంలో కోతులు గుంపులుగా ఎగబడి వస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు డీసీఎం వ్యాన్ ద్వారా కోతులను తమ గ్రామంలో వదిలిపెట్టి వెళ్లిపోయారని దీనిపై అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఇంటి ఆవరణలో గంజాయి సాగు

### -నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 3( నినాదం) :** ఇంటి ఆవరణలో నే గంజాయి ని పెంచుతున్నాడన్న పక్కా సమాచారం తో సిసిఎస్, రూరల్ పోలీసులు నిందితుడి ఇంట్లో సోదా చేయగా ఆవరణలో 4 గంజాయి మొక్కలను సాగును గుర్తించి నిందితుడు మెతుకు రాజు ను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మెతుకు రాజు అనే వ్యక్తి తన ఇంట్లో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో సోదాలు చేయగా నాలుగు మొక్కలను స్వాధీనం చేసుకొన్నారు. వీటి బరువు 241 గ్రాముల బరువుందని గుర్తించి నిందితుడు రాజును అరెస్ట్ చేశామని సి సి ఎస్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్. ఐ సధాకర్ లు పేర్కొన్నారు. నిందితుడు రాజుపై పలు సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనలో భాగంగా ఈ చర్యలని పోలీసులు తెలిపారు.

## మంత్రులకు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం



**కరీంనగర్ బ్యూరో (నినాదం ):** పెద్దపల్లి జిల్లాలో పర్యటన ముగించుకుని కరీంనగర్ జిల్లా కు హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులకు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. కరీంనగర్ ఎల్ఎండీలోని క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్ చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో శంకరపట్నంలో రేషన్ కార్డుల మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు వెళ్లారు.

## పార్టీలకతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి



**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ అన్నారు. ఆదివారంజమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్ , మర్రి తిరుపతి , పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### -కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



**కోదాడ,ఆగస్టు 3( నినాదం):** గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ఎడ్ల బండి ప్రభను ముస్తాబు చేసి భారీ ఊరేగింపుతో ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు పాడి పంటలకు ఆయుర్ ఆరోగ్యాలకు గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. పట్టణ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్ల బండి ప్రభ ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎడ్ల బండి భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. కాగా తొలుత ఎర్నేని ఇంటి వద్ద ప్రభ బండి ను టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రావెల కృష్ణారావు,పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.



చేవెళ్ల ఆగస్టు 03(నినాదం):- కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిఐటియు సమరశీల పోరాటాలు చేస్తుందని జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ కూడా చౌరస్తా వద్ద సిఐటియు జెండాను సిఐటియు మండల నాయకులు వడ్డే అంజయ్య అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ సిఐటియు జెండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, కార్మికుల హక్కుల కోసం పాలకవర్గాలతో పోరాటం చేస్తూ కార్మికుల గుండెల్లో సిఐటియు ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చారని ఫలితంగా 8 గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు ముఖ్యంగా చందన వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో కంపెనీ కార్మికులకు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ కంపెనీలు వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని అయినప్పటికీ కార్మిక శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ముందుండి ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల కార్యదర్శి సిహెచ్ భీమయ్య, మండల నాయకులు వడ్డే అంజయ్య, రైతు సంఘం నాయకులు బాలరాజ్ షాబాద్ మండల సిఐటియు నాయకులు మానయ్య, సాయిలు నర్సింలు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం) :** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి శెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి మాట్లాడుతూ, సృష్టిలో వెలకట్టలేనిది స్నేహం ఒకటేనని అన్ని బంధాలు దేవుడు కల్పిస్తే ఏ బంధం లేనిది కలకాలం నిలిచి ఉండేది స్నేహం ఒకటే అని అలాంటి స్నేహితుల దినోత్సవాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరు కక్షలు లేకుండా స్నేహపూర్వకంగా ఉంటూ ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉండాలని తెలిపారు. తాత్కాలికమైన అంశాలకు స్నేహితులు దూరం కావద్దని నిజ నిజాలు తెలుసుకొని అర్థం చేసుకుంటే స్నేహితుల మధ్య విభేదాలు రావని వారు తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో, వాసవి వనిత క్లబ్ కోశాధికారి దోమకుంట్ల జ్యోతి మాజీ వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణాదేవి తోపాటు రాధిక లావణ్య వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైనట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 1వ తేదీ రాత్రి బస్టాండ్ సమీపంలో దేవునూరి వినయ్ తన మిత్రుల కోసం బస్టాండ్ వద్ద వేచి చూస్తుండగా ఆకినపల్లి శ్యామ్ ఈవెంట్ కి వెళ్లి తిరిగి వచ్చాడు. ఆకినపల్లి శ్యామ్ తన మిత్రులతో కలిసి స్టేషన్ సమీపంలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో డిన్నర్ చేయడానికి వెళుతున్న క్రమంలో సాయిని రవి అనే వ్యక్తి అడ్డగా వచ్చి మా కాలనీలో బియ్యం పంపిణీ చేస్తావా అంటూ నానా బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బాధితుడు శ్యాం ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కరీంనగర్ పట్టణంలో నాఖాబంది



కరీంనగర్ బ్యూరో (నినాదం): శాంతిభద్రతల పర్యవేక్షణ, పరిరక్షణలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ళ వద్ద దాదాపు 150 మంది పోలీసులతో నాఖాబంది నిర్వహించి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 151 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "ప్రివెంటివ్ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించాం. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, నంబర్ ప్లేట్ లేని లేదా టాంపర్ చేసిన వాహనాలను, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం" అని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల వివరాలను ఆయన వెల్లడించారు:

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడినవి: 53
నంబర్ ప్లేట్ సరిగా లేని లేదా టాంపర్ చేసినవి: 80
సరైన ధ్రువపత్రాలు లేనివి: 11
నంబర్ ప్లేట్ లేనివి: 7

ఈ ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ వాహనాలను సరైన ధ్రువపత్రాలతో, నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచించారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 3( నినాదం):** దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం 20వ విడత కింద రైతుల ఖాతాలలో నేరుగా డబ్బు జమ చేయడం హర్షించదగిందని బిజెపి రాష్ట్ర నాయకుడు మంచే రాజేష్ అన్నారు. ఆదివారం బుగ్గారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు మంచే రాజేష్ మాట్లాడుతూ, "రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని 9.7 కోట్ల రైతుల ఖాతాలో 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపాలన్నదే బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆశయం అన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా సాయం జమ కావడం ఒక్క బిడ్డ లాంటి మోదీ నైతికతకు నిదర్శనం," అని కొనియాడారు. ఇలాంటి గొప్ప రైతు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లడంలో బిజెపి ప్రభుత్వం చూపుతున్న పట్టుదల అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్, ఉపాధ్యక్షులు, కప్పల నరేష్, బండారు సత్తయ్య, కార్యదర్శి ఆకుల రాజు, సుంకం ప్రశాంత్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, భారతపు సంజీవ్, అడ్డగట్ట మహేష్, కందుకూరి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి సాధించిన ఎస్కే నాసియాను అభినందించిన ఎమ్మెల్యే



**దమ్మపేట, ఆగస్టు 3(నినాదం):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని ఎస్కే నాసియా గత పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా మండల టాపర్ గా నిలిచింది. ఈ క్రమంలో బాసర ట్రిపుల్ ఐటీ సాధించించింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం వారి నివాసానికి వెళ్లి విద్యార్థిని నాసియను అభినందించి బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా మండల టాపర్ గా నిలవడం త్రిబుల్ ఐటీ సాధించటం సంతోషకరమైన విషయం అని కొనియాడారు. భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించాలన్నారు.

## విషాదం మిగిల్చిన స్నేహితుల దినోత్సవం



**మంగపేట , ఆగస్టు 3 ( నినాదం ):** స్నేహితుల దినోత్సవం విషాదం మిగిల్చిన సంఘటన ఆదివారం మండలంలోని బిక్షంపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు మండలంలోని బిక్షంపేట గ్రామానికి చెందిన బూర్గుల రమేష్ కుమారుడు అభిషేక్ (22) స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన తోటి మిత్రులతో కలిసి బిక్షంపేట గ్రామానికి సమీపంలో గల గౌరారం వాగు గుండు రాళ్ల వద్దకు ఈతకు వెళ్ళాడు. ఆ ప్రాంతంలో లోతు ఎక్కువగా ఉండడంతో నీటిలో మునిగి అభిషేక్ కనిపించకుండా పోయాడు. దీంతో అతని మిత్రులు అభిషేక్ తల్లిదండ్రులకు గ్రామస్తులకు సమాచారం అందించడంతో.వారు సంఘటన స్థలానికి వచ్చి స్థానిక ఈతగాళ్లతో గాలించగా అభిషేక్ మృతదేహం లభించింది. చేతికి ఎదిగి వచ్చిన కొడుకు మరణించడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి..

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం):** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వైద్యులు మధుకర్ మాట్లాడుతూ.. శిబిరంలో భాగంగా డ్రైడే ఇంటింటిని సర్వే పైరిత్రం ఇండోర్ స్ప్రే చేయడం జరిగిందని, రక్త నమూనాలు సేకరించి సీజన్ వ్యాధుల స్క్రీనింగ్ లను నిర్వహించమని,ఈ సందర్భంగా నీటి నిల్వలను తొలగించి సీజన్ వ్యాధులకు కారణమయ్యే దోమల సంతతిని నివారించే చర్యలు చేపట్టామని డాక్టర్ మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పల్ నర్సింగాపూర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వైద్యులు స్నిగ్ధ, హెచ్ ఈ ఓ విజేందర్ రెడ్డి, ఏ ఎన్ ఎం పద్మ,కవిత, హెల్త్ అసిస్టెంట్ సత్యం, ఆశ కార్యకర్తలు మంజుల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలి

**మిర్యాలగూడ ఆగస్టు 31(నినాదం):** అంగన్వాడీ టీచర్స్ ను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఐఎన్టీయు జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య కోరారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు యుపిఎస్ లో ఇందిర ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టీయుసి) మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రేట్యూటీ చెల్లించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలో చేర్చుకుంటున్నారని అడ్డుకోవాలని సోమయ్య కోరారు. మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కు రూ. 18,000లు గౌరవ వేతనం చెల్లించాలని ఐఎన్టీయుసి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు ఎండి.మొయినుద్దీన్ కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రూ. 2లక్షలు, ఆయాకు లక్ష రూపాయలివ్వాలని, రిటైర్మెంట్ వయస్సు 65 నుండి 60కు తగ్గించాలని కోరారు. సర్వీస్ ఆధారంగా టీచర్లకు సూపర్వైజర్ పదోన్నతి కల్పించాలని కోరారు.

## దోస్తులను కలిస్తేనే మానసిక ఉల్లాసం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 3( నినాదం )నిత్యం రాజకీయ వ్యవహారాలతో బిజీగా నాలాంటి రాజకీయ నాయకులకు దోస్తులు కలిస్తేనే ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవము ను పురస్కరించుకొని తన ఇంట్లో స్నేహితులతో కలిసి కేక్ఎం కట్ చేసి స్వీట్లు పంచుకొని స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తీరిక లేకుండా, బిజీ షెడ్యూల్ ఉన్న సమయంలో అనుకోని రీతిలో చిన్ననాటి స్నేహితులు కలిస్తే పాత జ్ఞాపకాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అలాగే ప్రతి వ్యక్తి విజయంలో మిత్రుల సహకారం గొప్పదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిన్న నాటి స్నేహితులు పాల్గొన్నారు.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ..

### -మంత్రులకు స్వాగతం పలికిన యువనేత ప్రణవ్.

### - రేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ.



**జమ్మికుంట, ఆగస్టు 3 (నినాదం):** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని, పదేళ్ల నిరీక్షణకు 18 నెలల్లో పరిష్కారం చూపించామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులకు హెలిప్యాడ్ వద్ద సాదరంగా స్వాగతం పలికారు ప్రణవ్.ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండాలని నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియా ప్రారంభించిందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం




**నేరేడుచర్ల ఆగస్టు 03(నినాదం):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడు కను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు పాల్గొని స్నేహితుడి విలువను వివరించారు.నిజమైన స్నేహితుడు జీవితం లో కలగడం ఓ అదృష్టం.స్నేహం అనేది అపురూపమైన బంధం.ఇది మన జీవన ప్రయాణాన్ని ఆనందంగా మారుస్తుంది అని వారు అన్నారు.క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్,కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నీళ్లు లేక ఎండిపోతున్న నారుమళ్ళు

## ఆందోళనలో రైతన్న



**నర్సంపేట, ఆగష్టు 3(నినాదం):** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలోని చిలుకమ్మ నగర్ శివారులోని పాకాల సరస్సు ఉన్న కాలువల్లో నీళ్లు రాక వరి నాట్లు ఎండి పోతున్నాయి.పాకాల సరస్సులో 25 ఫీట్ల 6 ఇంచుల నీరు ఉన్న కాలువల్లో నీరు పారించలేని చేతగానితనంలో ప్రభుత్వం, అధికారులు ఉండడం బాదాకారం. పాకాల సరస్సు చివరి పారకం గ్రామాలైన రాగంపేట, కొత్తూరు, రంగాపురం రైతుల పొలాలకు నీరంధక ఎండిపోతున్నా యి. నాట్లు వేసి నెల రోజులు కావడంతో నారుమళ్లు నెర్రబట్టి పోయాయి. తలాపున నిండుకుండలా పాకాల సరస్సు ఉన్న ప్రధాన ఆయకట్టు కాలువైన తుంగబంధం, సంగెం, జాలుబంధం కాలువల ద్వారా సాగునీటిని అందించే నాథుడే లేడు. కాలువల కింద నారుమడుల కోసంముందస్తు సాగు అంటూ అధికార పార్టీ నాయకులు ఆర్భాటాలు, ప్రగడ్బాలతో జూలై రెండో తారీఖున నీటిని నర్సంపేట అధికార పార్టీ ఎమ్మెల్యేతో విడుదల చేస్తే నేటికీ సరిగ్గా నెల మీద నాలుగు రోజులైంది.కాలువల కింది పారకం వరకు నీరు పారలేదంటే అధికారులు అలసత్వం, ప్రభుత్వ నిర్లక్ష్యం,స్థానిక అధికార పార్టీ చేతకానితనం ఎట్లా ఉందో అర్థం చేసుకోవచ్చని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.ముందస్తు సాగు అని నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే అడ్రస్ లేకుండా పోయిందని,కాంట్రాక్టు పనుల కోసం ఎదురుచూసే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను పట్టించుకునే పరిస్థితిల్లో లేరని చివరికి రైతులు ఆదిలోనే ముంచే దాఖలాలు స్పష్టంగా కనబడుతున్నాయని బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆరోపించారు.మండలంలోని రైతులందరూ వానల కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో 336 కోట్లతోగోదావరి జలాలనుతీసుకువచ్చి పాకాల సరస్సును నింపడం జరిగిందని ప్రకాష్ రావు వివరించారు. వరి నారుమళ్ళకే వర్షా కాలంలోనే సాగునీటి కొరత ఇంత ఇబ్బందిగా ఉంటే, రాబోయే ఇంకెంత ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులను, స్థానిక నాయకులను నమ్ముకొని సాగు చేస్తే నిండా మునుగుతామని భావించి రైతులు పంటల సాగును వదిలి పెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి

*- వేములపల్లి ప్రకాష్ రావు, ఖానాపురం మాజీ ఎంపీపీ*



ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించాలి. పాఖాల సరస్సు చివరి ఆయకట్టు వరకు గల వరి నారుమళ్ళకు సాగు నీరు అందేలా కాలువల ద్వారా నీరు విడుదల చేయాలి. లేని ఎడల పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాము.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం):** అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అవుట్సోర్సింగ్ జేఏసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా, మండల శాఖ కమిటీలకు ఎన్నిక నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షులు ముక్లోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మలహర్ మండలం అడువలపల్లి గ్రామానికి చెందిన హాట్కర్ అక్కిరాం నాయక్, భూపాలపల్లి మండలం మండల అధ్యక్షునిగా దూదేకులపల్లి గ్రామానికి చెందిన లావుడియా తిరుపతి నాయక్, మలహర్ మండల అధ్యక్షుడిగా అజ్మీర సమ్మయ్య నాయక్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షునిగా నునావత్ రాజు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర దరంసింగ్ నాయక్, లావుడియా భాస్కర్, హాట్కర్ పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతో ప్రజాసేవ చేయాలి



**నర్సంపేట, ఆగష్టు 3(నినాదం):** రాజకీయ నాయకులు సామాజిక బాధ్యతతో ప్రజాసేవ చేయాలని బీ ఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్లా మనోహర్ రెడ్డి, లెక్కల విద్యా సాగర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన పట్టణ పార్టీ సన్నాక సమావేశాం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయిడి రవీందర్ రెడ్డి , నల్ల మనోహర్ రెడ్డి , లెక్క విద్యా సాగర్ రెడ్డి లు మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ బోతున్న మెగా రక్తదాన శిబిరాన్నీ విజయవంతం చేయాలని పట్టణ పార్టీ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం ఏర్పాటుచేయడమైనది. ఆగస్టు 6న, గ్రీన్ స్టార్ హాస్పిటల్ ఆవరణంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలో గల యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి , క్లస్టర్ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, అన్ని వార్డుల అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, పట్టణ పార్టీ బాధ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పల్లె పల్లెకు బిజెపి



**కోదాడ,ఆగష్టు 3 (నినాదం):** ప్రభాస్ యోజన (పల్లె పల్లెకు బిజెపి ) కార్యక్రమం అనంతగిరి మండలంలో గోండ్రియాల గ్రామంలో నాలుగు బూత్ లలో ఆదివారం ప్రారంభించారు. మండల అధ్యక్షులు చింతకుంట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ఉన్నటువంటి నాలుగు బూతులలో పర్యటించారు. అనంతరం జల్లా నరసింహారావు ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని గెలిపి లక్ష్యంగా పనిచేయాలని, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఈ పథకాలలో కొన్ని బెనిఫిషర్స్ కలసి వారి యొక్క సలహా సూచనలు కూడా తీసుకొని అదే విధంగా వారికి పథకాల యొక్క ఔన్నత్యాన్ని వివరించారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కన్వీనర్ అక్కిరాజు యశ్వంత్, కోకన్వీనర్ మల్లెబోయిన వెంకటేష్ బాబు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ నారాయణ, మాజీ కోకోనర్ బొలిశెట్టి కృష్ణయ్య , ఎంపీటీసీ ఇంచార్జ్ చిలుకూరు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్లపల్లి వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామారావు, నాలుగు బూత్ అధ్యక్షులు జిల్లా నరసింహారావు, అరుణ, నాగేంద్ర చారి, వెంకటేశ్వర్లు, గోర్రపాటి పాపారావు తదితరులు ఉన్నారు.

## మెడికల్ బోర్డు నిర్వాకం వల్ల ఆందోళనలో కార్మికులు

**నిమ్స్‌కు పంపిన 47 మంది కార్మికులను అన్ఫిట్ చేయాలి**

**ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలి**

**కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్**




**భూపాలపల్లి, ఆగస్టు 3(నినాదం):** సింగరేణి మెడికల్ బోర్డు విధానాల వల్ల కార్మికులు ఆందోళనలో ఉన్నారని, హయ్యర్ సెంటర్ పేరుతో నిమ్స్ కు పంపిన 47 మంది కార్మికులను వెంటనే మెడికల్ బోర్డులో అన్ఫిట్ చేసి వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 2018 నుండి ప్రతి నెల మెడికల్ బోర్డు ద్వారా 85 శాతం అన్ఫిట్ అయ్యేవారని, ఈ మధ్యకాలంలో ఆగస్టు 2024 నుండి మెడికల్ బోర్డు కొరకు 52 మందిని హయ్యర్ సెంటర్ పేరుతో అధునాతనమైన వైద్యశాల నిమ్స్ కు రిఫర్ చేసి పంపించారని, అందులో నలుగురిని మాత్రమే అన్ఫిట్ చేశారని, మరో 30 మందిని ఫిట్ ఫర్ సేమ్ జాబ్, ఏడుగురికి సర్ఫేస్ జాబు ఇచ్చి అందులో 47 మందికి అన్యాయం చేశారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి 8, మందమర్రి 4, ఇల్లందు 1, కార్పొరేట్ ఆఫీస్ 4, ఆర్జిటు 4, ఆర్ జి వన్ 10,అర్జీత్రీ2, ఎస్ఆర్పి 10, ఆడ్రియాల 1,బెల్లంపల్లి 1,కొత్తగూడెం 5, మణుగూరు3 ఇట్లా 52 మందిని మెడికల్ బోర్డుకు పంపితే నలుగురిని మాత్రమే అన్ఫిట్ చేశారని అన్నారు. సింగరేణిలో ఏదో కొత్తగా అవినీతి జరిగినట్లుగా మెడికల్ బోర్డు వ్యవహరించడం ఏఐటీయూసీ గుర్తింపు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏసీబీ సోదాలని విజిలెన్స్ సోదాలని కార్మిక వర్గంలో ఇతరుల మీద సోదాల నిర్వహించి భయాందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఏఐటీయూసీ డైరెక్టర్ పా తో చర్చించడం జరిగిందన్నారు. వెంటనే 47 మందిని బే షరతుగా అన్ఫిట్ చేసి వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి నెల గతంలో మాదిరిగానే మెడికల్ బోర్డు నిర్వహించాలని, ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతుంటే అన్ఫిట్ చేయకుండా ఇన్ వ్యాలిడిటీ పేరుతో కాలయాపన చేస్తూ వారి కుటుంబంలో అటు సర్వీసు ఇటు ఉద్యోగం పిల్లలకు రాక అయోమయ పరిస్థితిలో కార్మిక వర్గం ఉందని వెంటనే 47 మందిని అన్ఫిట్ చేసి ఉద్యోగాలు కల్పించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, ఎం విజేందర్, తాళ్ల పోశం పాల్గొన్నారు.

## పాతికేళ్ల జ్ఞాపకాలను గుర్తు చేయడం అభినందనీయం

**రియాన్ కాలేజీలో పాతికేళ్ల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**హాజరైన విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు పుప్పాల సత్యం**



**మిర్యాలగూడ ఆగష్టు 3 (నినాదం):** పాతికేళ్ల నాటి విద్యార్థులు చేసిన అల్లరి, చూపిన ఆప్యాయత అనురాగాలతో పాటు నాటి తీపి జ్ఞాపకాలను నేడు గుర్తు చేయడం ఎంతో ఆనందంగా ఉందని విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు పుప్పాల సత్యం అన్నారు. ఆదివారం 1999 - 2000 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు కేశవ్ నగర్ లోని రియాన్ బీఈడీ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం పదో తరగతి చదువుకున్న ప్రతి విద్యార్థి తనకు జ్ఞాపకం ఉన్నారని ఆనాటి విద్యార్థులు నేడు ఎంతో ప్రయోజకులుగా మారి తన ముందు నిలబడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్తలుగా, విదేశాల్లో స్థిరపడిన వారుగా అన్ని రంగాల్లో నాటి విద్యార్థులు నేడు ఎదగడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికీ ప్రతి ఒక్కరూ అన్యోన్యంగా ప్రేమ ఆప్యాయతలతో ఒకరినొకరు పలకరించుకోవడం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలబడడం సంతోషదాయకమన్నారు. టెక్నాలజీ మారిన మన సంస్కృతి సాంప్రదాయాలను మరవరాదని మాతృభాషను సైతం విస్మరించకుండా తమ చిన్నారులను పెంచాలని కోరారు. ఎంత ఎత్తుకు ఎదిగిన వచ్చిన స్థానాన్ని మరవకుండా భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవడంతోపాటు మీ యొక్క క్రమశిక్షణ, పట్టుదల, ప్రేమ ఆప్యాయతలను మీ వారసులకు సైతం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం నాటి విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో తమ వయసును మరిచిపోయి ఆహ్లాదకరంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు. ఎం లక్ష్మీనరసింహారెడ్డి. పుప్పాల యాదగిరి, రాపోలు శ్రీనివాస్, ఎస్కే ముస్తఫా, వెంకట్ రెడ్డి , డి సత్యనారాయణ రెడ్డి , రాజేశ్వరరావు పున్నమ్మ, గీతాంజలి. అమృతమ్మ. నీరజ. ప్రమీల. కమలలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీ. శోభారాణి, జి.అర్చన, డి. మంగ్తా నాయక్,ఎన్ శ్రీనివాస్, నరసింహ, ఎస్కే నాగూర్ తదితరులున్నారు.

## బీజేపీలో చేరికలు



**నర్సంపేట, ఆగష్టు 3(నినాదం):** చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శనివారం రాత్రి సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీచేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని రాణా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ ,కిసారి సాంభరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,శంకరం తండా బూత్ అధ్యక్షులు భూక్యా లచ్య ,లింగన్న,మహిళా మోర్చా మండల నాయకురాలు బానోత్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ గ్రంధాలయంగా మార్చుతాం



**కమలాపూర్ ఆగస్టు 3 (నినాదం):** మండలంలోని మర్రిపల్లి గూడెంలో పున ప్రారంభించిన గ్రంధాలయంను రాబోయే రోజుల్లో డిజిటల్ గ్రంధాలయంగా మార్చుతామని మర్రిపల్లి గూడెం ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బద్దీపడుగు రమేష్,ఎం డి అజ్మీత్ పాషా లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ విద్యార్థులు, ఉద్యోగ గార్ధుల కోసం పుస్తకాలు సమకూర్చి గత కొంత కాలంగా మూసిఉన్న గ్రామ గ్రంధాలయం ఆదివారం పున ప్రారంభించామని దీనిని విద్యార్థులు, యువత, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ గ్రంధాలయంను రాబోయే రోజుల్లో డిజిటల్ గ్రంధాలయంగా మార్చడానికి ఆలోచన చేస్తున్నామని వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మాసు చొక్కారావు, ఎం డి హుస్సేన్, కందుగుల రవిందర్, యార ఐలయ్య, గట్టు అచ్యుత్, యార శ్రీనివాస్, కొలను రాములు, ఏలిమి మహాజన్, గాండ్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారికి వీల్‌చైర్ అందజేత



**మహాముత్తారం, ఆగస్టు 03 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఓ దివ్యాంగ చిన్నారికి మా సామాజిక సేవ యూత్ సభ్యులు వీల్ చైర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వికలత్వంతో బాధపడుతున్న విషయాన్ని గుర్తించి మా సామాజిక సేవ యామన్‌పల్లి యూత్ సభ్యులు స్పందించి వీల్ చైర్‌ను అందజేశారు. వీల్ చైర్ అందజేసిన యూత్ సభ్యులు రత్నం లక్ష్మణస్వామి, జనగం రాజారాం, రత్నం రఘు, జాడి తరుణ్, జాడి మంజునాథ్, రత్నం సిద్ధూ, అంతర్గాం రామకృష్ణ, అంతర్గం లక్ష్మీరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కన్నెపల్లి పంపుహౌజ్‌కు

# మాజీ మంత్రులు

### విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపు

**మహాదేవపూర్ ఆగష్టు 3, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంపుహౌజ్‌ను సోమవారం రాష్ట్ర మాజీ మంత్రులు సందర్శించనున్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ , ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి , కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , కోరుకంటి చందర్ , దాసరి మనోహర్ రెడ్డి , రసమయి బాలకిషన్ , వోడితల సతీష్ బాబు , సుంకే రవి శంకర్ ,మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ లు జక్కు శ్రీహర్షిణి రాకేష్ , దావ వసంత సురేష్ , వేములవాడ నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చెలిమెడ లక్ష్మీ నరసింహ రావుతో పాటు పలువురు పంపుహౌజ్‌ను సందర్శించనున్నారు. అయితే మంత్రుల పర్యటన సం దర్భంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.

### మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి

## 'కంకణాల' చేయూత



**చింతపల్లి, ఆగస్టు 3( నినాదం):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాదులోని మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమానికి ఆదివారం చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమానికి బియ్యం అందజేశారు. కంకణాల వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకుడు పూల యాదయ్య వృద్ధాశ్రమానికి 21116 రూపాయలు విరాళంగా అందజేశారు.మోగుతాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాతృదేవోభవ మానసిక అనాథ ఆశ్రమంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మానసిక వికలాంగులను,వృద్ధులను పరామర్శించి వారికి మనోధైర్యాన్నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్,సిమర్ల శ్రీను యాదవ్,ధన్ రాజ్,నందు రెడ్డి,లికిత్ రెడ్డి,పవన్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కోల నాగేశ్వరరావుకు "తెలంగాణ ఐకాన్" అవార్డు

**రవీంద్రభారతిలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి చేతులు మీదుగా పురస్కారం అందజేత**



**హుజుర్‌నగర్ ఆగష్టు 03 (నినాదం):** హుజూర్‌నగర్ ప్రాంతంలో రెండున్నర దశాబ్దాలుగా జర్నలిజంలో విశేష సేవలు అందించడమే కాకుండా సమాజ హితం కోసం నిరంతరం పనిచేస్తున్న.సూర్యాపేట జిల్లా టియు డబ్ల్యూజె ఐజెయు యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావు కి తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ మరియు, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతదేశ స్వతంత్ర దినోత్సవ సంబరాలు సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించగా అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో కోలా నాగేశ్వరరావుకి తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు ను శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ స్పీకర్ మధుసూదనా చారి చేతులమీదుగా అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేస్తున్నారని అభినందించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు ప్రత్యేకంగా మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి, విన్నపం ఒక పోరాటం స్వచ్చంద సంస్థ అధ్యక్షురాలు లీలావతి, బీసీ సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, బాలకృష్ణ , పరమేశ్వరి, నామోజీ, నవిత, బాగమ్మ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి తరలివెళ్లిన వైశ్య సోదరులు



**చింతపల్లి, ఆగష్టు 3( నినాదం):** హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య సోదరులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వివిధ వాహనాల్లో ఆర్యవైశ్య సోదరులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనుంజయ్య, స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, ఉరే శ్రీనివాస్, వంగాల రమేష్, ఆకుతోట జంగయ్య, వీరమల్ల యాదయ్య, కొమిరిశెట్టి వినోద్ కుమార్, మంచుకొండ జంగయ్య, తెరేడ్పల్లి కిషోర్, తదితరులు ఉన్నారు.

# 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ

## వైద్య శిబిరానికి విశేష స్పందన



మంథని ఆగస్టు 3( నినాదం): ఆర్యవైశ్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నలమాస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం మంథని పట్టణం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ వారి సౌజన్యంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు నలమాస్ ప్రభాకర్ ప్రారంభించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ ఫిజీషియన్ పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కోలేటి రమేష్, జనరల్ సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి, కోశాధికారి ఎల్లంకి రాజేందర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్, మహిళ కార్యవర్గ విభాగం అధ్యక్షురాలు రావర్ల తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## మంథని హమాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక



మంథని ఆగస్టు 3 ( నినాదం): మంథని పట్టణం హమాలి సంఘం కార్యాలయంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని కార్మికులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొత్తెం సురేష్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా మిట్ట గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా రంగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిగా మర్రిపెల్లి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుర్రాల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా బిరుదు శంకర్, మండల శ్రీనివాస్, నరెడ్ల రవి, ఒడ్డుల మహేష్, కొత్త రవి, బుక్క పుల్లయ్య, లక్కం రాజేందర్, కొట్టె మల్లయ్య, ఉడుత రవి, కటుకు అనిల్, మేడ రవిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మిట్ట గట్టయ్య మాట్లాడుతూ కార్మికుల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని, కార్మికుల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తామని వారు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో
## గుడుంబా విక్రయ దారుడు అరెస్ట్



నినాదం కాగజ్ నగర్: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం బిబ్రా గ్రామంలో గుడుంబా విక్రయానికి పాల్పడుతున్న నిందితుడిని పట్టుకున్నా టాస్క్ ఫోర్స్ అధికారులు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం దారవత్ తారచంద్ గ్రామం: మర్రిపల్లి నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా సుమారు గుడుంబా: 8 లీటర్లు వాటి విలువ 3,500 రూపాయలు,380 పాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దహెగాం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.ఇలాంటి నిషేధిత పదార్థాల తయారీ, రవాణా, విక్రయంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు ఈ కార్యక్రమంలో టాస్కోర్స్ సిబ్బంది వి. మధు విజయ్ మహమూద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై స్తంభం.. రాకపోకలకు గండం



మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 3, (నినాదం): నస్పూర్ పట్టణంలో నస్పూర్ గేటు వద్ద రోడ్డుపైన స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇటీవల అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కానీ విద్యుత్ స్తంభం అలాగే ఉంచారు. ఈ మార్గంలో నిత్యం రద్దీ ఎక్కువగా ఉంటుంది. రాత్రివేళల్లో అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. విద్యుత్తు అధికారులు స్పందించి స్తంభాన్ని పక్కకు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

ధర్మపురిలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు

ధర్మారం మండలం,ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులను పంపిణీ



పెద్దపల్లి ప్రతినిధి,ధర్మారం, ఆగస్టు03(నినాదం) ప్రజా ప్రభుత్వం వచ్చిన అనంతరం నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు,లతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటీఐ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా రావడం అదృష్టమని అన్నారు.ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా 40 సం,రాల పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని,పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు.నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి గా నేడు లక్ష్మణ్ ఉన్నారని,ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం సమీపంలో గోదావరి నది పారుతున్నా ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు.శ్రీ.లక్ష్మీ నరసింహా స్వామి పత్తిపాక రిజర్వాయర్ డి.పి.ఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని అన్నారు.బొమ్మరెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తికి 5 కోట్ల రూపాయలు, ఎస్సారెస్పీ స్టేజ్ 1 మేడారం లింక్ కెనాల్ పూర్తి చేసేందుకు రూ.3 కోట్ల 26 లక్షలు,యశ్వంత్ రావు పూర్ చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు,ధర్మారం లో ఉన్న 6 లిఫ్ట్ నిర్వహణ,మరమ్మత్తు పనులకు 82 లక్షలు,అక్కపల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడతామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్లు ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వ్యాప్తంగా అదనంగా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రూ.8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్వామి లక్ష్మణ్ కుమార్ ఎదిగారని అన్నారు.ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని అన్నారు.గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుంటానని అన్నారు. సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని,రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి,పత్తి,మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి,ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు.మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు.ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని,అనిల్ లో మాజీ సీఎం కేసీఆర్ సైతం ప్రకటించారని అన్నారు.మా ప్రాంతం నుంచి నీళ్లు ఇతర ప్రాంతాలకు తరలించారని,ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదని అన్నారు. ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసేవారని అన్నారు. ప్రజా ప్రభుత్వం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటి 10 లక్షల మంజూరుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వాసం కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమవడంతో ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం,మండల కార్యదర్శుల సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీ ఖాన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ లో జరుగనున్నాయని ఈ మహాసభల ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు,మిట్టపల్లి వెంకటస్వామి, బోల్లం పూర్ణిమ,రేగుంట చంద్రశేఖర్,చిప్ప నర్సయ్య,దాగం మల్లేష్, జోగుల మల్లయ్య,మిట్టపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను జయప్రదం చేయండి

సుల్తానాబాద్, ఆగస్టు 03(నినాదం): ఈనెల 5న, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ చంద్రరావు పెద్దపల్లి లోని ఎంబి గార్డెన్ లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరవుతున్నా రని బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్య క్రమానికి ఉదయం 9.45 నిమిషములకు సుల్తానాబాద్ కు చేరుకుం టారని, పార్టీ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికి న అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి,కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లా డిన అనంతరం పెద్దపల్లికి భారీ కాన్వాయ్ తో బ యలుదేరి వెళ్తారని మహేందర్ యాదవ్ తెలిపా రు.

## పత్తిపాక రిజర్వాయర్‌ను కట్టి తీరుతాం

ధర్మారంలో తుమ్మల, ఉత్తం, పొన్నం, అడ్లూరి వెల్లడి

గత ప్రభుత్వంలో మోసపోయిన రైతాంగం

రేషన్ కార్డుల పంపిణీ లో మంత్రులు



ధర్మారం, ఆగస్టు3 (నినాదం) ధర్మారం మండల కేంద్రంలో ఈరోజు చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు ఉత్తం కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ లతో నియోజక వర్గ ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ శాఖ మాత్యులు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అల్లూరి మాట్లాడుతూ ధర్మారం మండలం నాకు రాజకీయ జీవితం ప్రసాదించింది 2016లో నన్ను జెడ్పిటిసిగా ఇక్కడి నుండి గెలిపించారు. అలాగే వారి యొక్క రుణాన్ని నేను బతిపాక రిజర్వాయర్ నిర్మించి రైతులకు నీళ్లు అందించి వారి కళ్ళలో ఆనంద భాష్పాలు చూసి నేను రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రతిభ కార్యదర్శి ప్రకటించిన అప్పటి సీఎం కెసిఆర్ ప్రజలను మభ్య పెట్టడం తప్ప ఏం చేయలేదని అన్నారు. నా నియోజకవర్గంలో ఇరిగేషన్ కు సంబంధించిన పనులు చాలా పెండింగ్ ఉన్నాయని సంబంధిత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారం తో నేను పూర్తి చేస్తానని అన్నాడు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 3500 ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటే దక్కుతుందని గత ప్రభుత్వంలో ఒక ఇల్లు ఇచ్చిన సందర్భాలు లేవని అన్నాడు అలాగే ఆడపడుచులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ఎందుకు గాను ప్రభుత్వం ఆర్టీసీ సంస్థకు ఇప్పటివరకు 6,800 కోట్లు చెల్లించిందని పేదవాడికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కూడా మా ప్రభుత్వా నిదే అన్నాడు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పనులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని లక్షల కోట్ల అప్పులకు మేము మిత్తి చెల్లించడానికి సరిపోతుందని అన్ని ప్రాజెక్టులను ఇప్పుడు మా ప్రభుత్వం పూర్తి చేయడానికి సంబంధిత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పైన సీఎం రేవంత్ రెడ్డి ఉంచాడని అన్నాడు. అలాగే రైతులు ఇప్పటికైనా మేల్కొని వరి సాగును తక్కువగా చేస్తూ ఆయిల్ ఫామ్పై మొ గ్గుచుపాలని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మించి తీరుతామని మీ పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు శంకుస్థాపన చేయడం కూడా జరిగిందని అన్నారు.చివరగా ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు విషయంలో పార్లమెంట్లో కీలక పాత్ర వహించిన వ్యక్తి అంటే పొన్నం ప్రభాకర్ అని టక్కున గుర్తొస్తాడు అన్నాడు. లక్ష్మణ్ కుమార్ 1984లో ఎన్ ఎస్ యు ఐ, ద్వారా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన వింతైన మాదిరిగా క్యాబినెట్ హోదా మంత్రి ఖమ్మం జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా కూడా ఇప్పుడు మీ ముందున్నడంటే అంత మీ నియోజకవర్గ ప్రజల చలవేనని ఈ సందర్భంగా అన్నాడు. పత్తిపాక రిజర్వాయర్ కు సర్వే కోసం ప్రత్యేక జీ ఓ ద్వారా ఒక కోటి పది లక్షల రూపాయలను లక్ష్మణ్ కుమార్ సాంక్షన్ చేయించుకున్నాడు అలాగే నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులకు సహకారం అందిస్తానని అన్నాడు ధర్మారం మండలానికి కొత్తగా రేషన్ కార్డులు 1400 వచ్చాయని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నాడు.

## స్వాధీనం చేసుకున్న పోడుభూముల చుట్టూ ట్రెంచ్



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 03(నినాదం): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కర్జెల్లి అటవీరేంజ్ పరిధిలోని దిందా, బండెపల్లి శివారులో ఇటీవల అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న పోడు భూములను చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సిసిఎఫ్) శాంతారాం ఆదివారం పరిశీలించారు. స్వాధీనం చేసుకున్న పోడుభూముల చుట్టూ ట్రెంచ్ (కందకాలు) పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పోడుభూముల విషయంలో రైతులు, అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా అటవీ సంరక్షణపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు.

## సీనియర్ నాయకులు వెంకటేష్ వినూత్న బైక్ ర్యాలీ





కాంగ్రెస్ పార్టీ నినాదాలతో మారుమోగిన బైక్ ర్యాలీ

గోదావరిఖని ఆగస్టు 03 (నినాదం): ఆదివారం అంతర్గాం మండలం లోని గోలివాడ వద్ద రామగుం డం ఎత్తిపోతల పథకాన్నీ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగే శ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హార కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు అంతర్గం మండలం పొట్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదలాపురం వెంకటేష్, వినూత్నంగా స్థానిక ఎమ్మెల్యే ఫోటోలతో ఉన్న టీ షర్ట్ లు ధరించి సుమారు 200 మందితో డీజే సౌండ్లతో, కాంగ్రెస్ పార్టీ నిన్ను నినాదాలతో భారీ ర్యాలీగా సభ వద్దకు తరలివచ్చారు. ఈ ర్యాలీని చూసి పలువురు ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే సైతం ఆశ్చర్యానికి గురై వెంకటేష్ ని అభినందించారు.

## బిజీ డికెఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్ మల్లేశం, సమ్మయ్య

జిడిఎస్ఉద్యోగులను8 పే కమిషన్‌లో కలపాలని డిమాండ్



సుల్తానాబాద్, ఆగస్టు 03(నినాదం): భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గాఎన్ మల్లేశం,యం.స మ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివా రం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో భారతీయ మజ్దూర్ సం ఘ్, భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అ నుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ యూనియన్ పెద్దపల్లి డివిజన్ సమావేశం సర్కి ల్ కార్యదర్శి విజయ్,సుధీర్ అధ్యక్షతననిర్వహిం చారు. ఈ సమావేశంలో బీజీ డి కే ఎస్ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్, మల్లేశం, కార్యదర్శిగా యం స మ్మయ్య, కోశాధికారిగా కే శ్రావణ్ కుమార్, డిప్యూ టీ కార్యదర్శిగా బి హరిహరన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, గ్రామీణ డాక్ కర్మ చారి సంఘ్ ఉద్యోగులను 8 పే కమిషన్ లో కలపాలని కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ పరిధిలోని పోస్టల్ ఎంప్లాయిస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మెగా క్యాంప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (నినాదం) : ఉచిత మెగా క్యాంప్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు.జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ మున్నూరు కాపు సంఘంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు రామర్తి గోపి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి స్థానికంగా అనుహ్య స్పందన లభించింది. మెగా వైద్య శిబిరాన్ని నుడా చైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు విజృంభిస్తున్న సమయంలో కాలానుగుణంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని వైద్యుల సూచనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు.ఇలాంటి మెగా క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన వెల్లడించారు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు ఈ శిబిరంలో పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి కావలసిన మందుల ను ఉచితంగా అందించారు. ప్రముఖ జనరల్ ఫిజీషియన్ విశ్వ తేజ్, గుండె వైద్య నిపుణులు రవి కిరణ్, ఆర్థోపెడిక్ సర్జన్ హర్షవర్ధన్ గౌడ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ రాహుల్, ప్రసూతి వైద్య నిపుణురాలు శైలజ, సేవలు అందించారు.

## ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే తప్పని తిప్పలు



కాగజ్ నగర్ (నినాదం) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాఅభివృద్ధి పనులు చేసే సమయంలో నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులకు చుట్టుపక్కల ఉండే నివాస ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేయవలసిన అవసరం ఉంది కానీ కాగజ్ నగర్ పట్టణం వార్డు నెంబర్ 06 కాపు వాడాలో రైల్వే మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ పక్కనే మున్సిపల్ ప్రధాన రహదారి ఉంది రెండిటి మధ్యలో రైల్వే అభివృద్ధిలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి భవన నిర్మాణాలు చేపడుతున్నారు ఈ టెండర్ దక్కించుకున్న సిద్దిపేట కాంట్రాక్టర్ పనులు ప్రారంభించిన నాటినుండి నిబంధనలు పాటిస్తూ పనులు చేయవలసిన సూపర్వైజర్లు అంతా మా ఇష్టం అన్న రీతిగా ప్రవర్తిస్తున్నారు దీంతో మున్సిపల్ అధికారులు వర్షాల వల్ల మూడు వార్డులను కలుపుకొని పోయే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పడ్డ రోడ్డు మరమ్మతులు చేసేందుకు పోసిన కంకర ను మొత్తం మట్టి పాలు చేయడమే కాకుండా నిత్యం వందలాది మంది రైల్వే స్టేషన్ కు వెళ్లే ప్రధాన రహదారి అదే సమయంలో జెసిబి, ట్రాక్టర్లు రోడ్డుపై ఉండడం మట్టి ప్రధాన రహదారిపైనే ఉండడం వర్షం పడి ప్రయాణికులు నడవలేని స్థితి మోటార్ సైకిల్తో జారీ కింద పడడం జరుగుతుంది ఈ విషయంపై త్వరలోనే మున్సిపల్ కమిషనర్ మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జై చందర్ ఆధ్వర్యంలో వారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని కలిసి వాసులు తెలిపారు.

## జాతీయస్థాయిలో కరాటే మెడల్స్ సాధించిన విద్యార్థులు



గుండాల, ఆగస్టు 03(నినాదం): జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన రెడ్ స్టార్ కుంగుపు విద్యార్థులు ఖమ్మం న్యూస్ సౌత్ ఇండియా వరల్డ్ షోటోకాన ఆధ్వర్యంలో జరిగిన కరాటే టోర్నమెంటులో భాగంగా గుండాల మండలంలోని ఎం పీ పీ ఎస్ స్కూల్ అండ్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థులు పాలొనడం జరిగింది ఇందులో భాగంగా చరణ్ తేజ ఉదయ్ కిరణ్ గోల్డ్ మెడల్స్ గౌతం సిల్వర్ మెడల్ అనుజ్ఞ చైనీస్ బ్రాంజ్ మెడల్ వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్ సుధాకర్ ఇన్చార్జి మాస్టర్ సమ్మయ్య గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబు హై స్కూల్ హెడ్మాస్టర్ పార్వతమ్మ ప్రాథమిక స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ కరాటే నేర్చుకున్న వారు యొక్క శరీరాన్ని దృఢపరుచుకోవడం అలాగే ఆరోగ్యవంతంగా ఉండడం దానితోపాటు క్రమశిక్షణ కలిగి ఉండడం సెల్ఫ్ డిఫెన్స్ లో ఆత్మస్థైర్యాన్ని నింపుకొని ఉండడం అని మండల విద్యాశాఖ అధికారి మాట్లాడడం జరిగింది అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లలను అభినందించారు అదేవిధంగా గుండాల గ్రామ పెద్దలు పత్రికా విలేకరులు కూడా అభినందించడం జరిగింది

## ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతినిధులను ఎన్నుకుంటే మరింత అభివృద్ధి

రూ.1 కోటి 3 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం...

కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం...

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు



సుల్తానాబాద్, ఆగస్టు 03 (నినాదం): రాబయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతినిధులను ఎన్ను కుంటే మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందు కెళ్తాయని పె ద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారా వు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం సుల్తా నాబాద్ మండలం రెబల్దే వ్ పల్లి, చిన్న బొంకూర్, మియాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పం పిణీ, ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ,ఎన్నికల మేని ఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా పది కి పైగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిర మ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికి ఇండ్లను మం జూరు చేస్తామని ఆయన అన్నారు. ప్రజలు రానున్న రోజుల్లో మరి న్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టేందుకు రా బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసు కువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎం పీడీఓ దివ్య దర్శన్, ప్రభుత్వ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మం డల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, మండల రై తు నాయకుడు పన్నాల రాములు, మాజీ సర్పం చ్ లు, ఎంపీటీసీ లు మహిళలు లబ్ధిదారులు త దితరులు పాల్గొన్నారు.

# శ్రామిక స్నేహ శీలి 'పింగిళి'

## జనరంజక నేతగా రమేష్‌కు గుర్తింపు

పింగిళి రమేశ్.. ఈ పేరు వింటే చాలు కార్మిక, కర్షకుల మోములో చిరునవ్వు విరబూస్తుంది. పాతికేండ్ల ప్రాయంలో ప్రజాప్రతినిధిగా ప్రజాజీవితంలో ఉన్న ఆయన నిత్యం ప్రజా పలవరింతతో జనక్షేత్రంలో ముందుకు సాగుతున్నారు. సామాన్య టీడీపీ కార్యకర్తగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం జనం మద్దతుతో కేడీసీసీ బ్యాంక్ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ వరకు చేరుకుంది. జనమే తన బలం, బలగంగా ముందుకు సాగే రమేశ్ అరుదైన నాయకుడే కాదు సేవకుడు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. జమ్మికుంట మండలం విలాసాగర్ ప్రథమ పౌరుడిగా(సర్పంచ్) ప్రారంభమై రాజకీయంగా ఆయన ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ.. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా పార్టీ ప్రజాప్రతినిధిగా పలు పదవులు చేపడుతూ.. అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. రమేశ్ తన రాజకీయ జీవితంలో ఇప్పటి వరకు చేపట్టిన పదవులన్నింటికీ వన్నె తేవడమే కాదు.. తన పదవీకాలంలో ప్రజలకు శ్రేయస్సు అందేలా కృషి చేసి తనదైన మార్క్‌ను వేసుకున్నారు. కార్మిక, కర్షక పక్షపాతిగానే కాక, వ్యాపారస్తుల మదిలోనూ గొప్పనేతగా స్థానం పొందటం విశేషం.ఏమాత్రం అవినీతి మచ్చ అంటని నేతగా ముందుకెళుతున్న లీడర్ పింగిళి రమేశ్ పుట్టిన రోజు సందర్భంగా నినాదం ప్రత్యేక కథనం....

– జమ్మికుంట,ఆగస్టు 3(నినాదం)

- అన్ని వర్గాల జనం ఆయన బలం
- యువత,విద్యార్థుల శ్రేయస్సుకు కృషి
- అవినీతి అంటని అరుదైన నాయకుడు
- పాలిటిక్స్ అతీతనేతగా అందరిఆదరణ





### ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు.....

జమ్మికుంట పట్టణమే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగానూ పలుకుబడి కలిగిన పింగిళి రమేశ్.. రాబోయే లోకల్ బాడీ పోల్స్‌లో జెడ్పీటీసీగా బరిలో, రిజర్వేషన్ అనుకూలిస్తే నిలబడాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. కష్టజీవి శ్రమ విలువ తెలిసిన నాయకుడైన పింగిళి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు అలంకరించాలని, అందుకు తమ వంతుగా మద్దతు నిలుస్తామని ఆయన అనుచర వర్గాలు పేర్కొంటున్నాయి.




### కార్మిక వర్గాల్లో చక్కటి గుర్తింపు......

ఏటా మేడే సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పింగిళి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేకమైనవి. రాష్ట్రం మొత్తం జమ్మికుంట వైపు చూసేలా హమాలీ, కార్మిక సంఘాలతో అత్యంత ఘనంగా వేడుకలు రమేశ్ సారథ్యంలో జరుగుతాయి. హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, హుజూరాబాద్ ఆర్టీసీ డిపో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడిగా పలు పదవులు అధిష్ఠించిన రమేశ్ కార్మికులతో ప్రత్యేకమైన అనుబంధాన్ని కలిగి ఉన్నారు. వారి సాదకబాదకాలలో, కష్టనష్టాలలో అండగా నిలిచి కార్మిక పక్షపాతిగా పేరు గడించారు. అదే సమయంలో పైసా అవినీతికి తావులేకుండా వ్యాపారస్తుల మెప్పు సైతం రమేశ్ పొందడం విశేషం. జమ్మికుంట పట్టణంలోనే కాదు ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగానూ ఆయనకు వ్యాపార, రాజకీయ వర్గాల్లో చక్కటి పరిచయాలు, పలుకుబడి ఉండటం విశేషం.కాగా రమేశ్ తన పలుకుబడి, పదవిని ప్రజలు ముఖ్యంగా కార్మిక, కర్షకుల శ్రేయస్సు కోసమే ఉపయోగిస్తూ.. ప్రజాప్రతినిధిగా జనంతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ఇల్లందకుంట సింగిల్ విండో చైర్మన్‌గా పింగిళి రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికై తనదైన మార్క్‌ను సహకార రంగంలోనూ వేసే ప్రయత్నం చేశారు. ఇల్లందకుంట పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం) డైరెక్టర్లు 25 గ్రామాల్లో ఏకగ్రీవం కాగా, సింగిల్ విండో చైర్మన్‌గా రమేశ్ ఎన్నికయ్యారు. అనంతరం కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్‌గా, కొండూరి రవీందర్‌రావు కమిటీలో వైస్ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. సహకార సంఘం ద్వారా అన్నదాతకు వ్యవసాయంలో తోడుగా నిలిచేందుకు తన వంతుగా కీలక పాత్రను రమేశ్ పోషిస్తున్నారు.

### అధిష్ఠానం ఆదేశిస్తే 'స్థానిక' బరిలో.....

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశిస్తే రిజర్వేషన్ అనుకూలిస్తే.. పింగిళి రమేశ్ జమ్మికుంట జెడ్పీటీసీగా బరిలో నిలవబోతున్నారని తెలుస్తోంది. అయితే, రమేశ్ పోటీలో నిలిస్తే గెలుపు ఖాయమని రమేశ్ అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ఎదురు నిలిచి గెలవడం అంత సులువు కాదని, ప్రజల మనిషి, అవినీతి మచ్చ అంటని ఆయన గెలుపు కోసం తాము సైనికులమై ముందుకు నడిచి..తప్పనిసరిగా గెలిపిస్తామని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

### సేవా కార్యక్రమాల్లోనూ ముందంజ....



పింగిళి రమేశ్ సేవాకార్యక్రమాల్లోనూ ముందుం టారు. ఆయన సతీమణి రమాదేవి విలాసాగర్ మాజీ సర్పంచ్. కాగా, ఆమె పదవీ కాలంలో 'బంగారు తల్లి' పేరిట ఆడపిల్లలకు వారి చదువు, ఇతర అవసరాలకు రూ.5 వేలు పదులు సంఖ్యలో పలువురికి అందజేశారు. రమేశ్ తండ్రి విలాసాగర్ గ్రామసేవకుడిగా సేవలందించగా, ఆయన మాత్రం ప్రజాప్రతినిధిగా పలు పదవులు చేపట్టారు. కాగా, తనను ఇంతస్థాయికి తీసుకొచ్చిన ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, కార్మిక, కర్షకుల సంక్షేమమే' ధ్యేయంగా ముందుకు సాగుతానని పింగిళి రమేశ్ వెల్లడించారు. తాను జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతులకు పత్తి కొనుగోలు సందర్భంగా తరుగు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామని, అది తనకు రాజకీయ జీవితంలో సంతృప్తినిచ్చిన సంఘటన అని రమేశ్ వెల్లడించారు. తద్వారా రైతులకు నేటికి రైతంగానికి మేలు జరుగుతున్నదని, అన్నదాతకు రూ.లక్షలు, కోట్లలో లాభం వస్తోందని వెల్లడించారు.

# 'బృందావనం' ప్రతీవేడుక ఘనం

## ఆధునిక, సంప్రదాయాల కలబోతకు వేదిక

### 24/7 అందుబాటులో బృందావనం ఈవెంట్స్
### జమ్మికుంట ప్రాంత ప్రజలకు సరసమైన ధరల్లో సేవలు

జమ్మికుంట, జూన్ 3 (నినాదం) :
వేడుక ఏదైనా సరే పది మంది చెప్పుకునేలా,ఘనంగా ఆప్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల నడుమ నిర్వహించుకునేందుకు జనం ప్రాధాన్యత ఇస్తుంటారు. ఈ క్రమంలో ఈవెంట్స్ ను వైభవోపేతంగా చేసేందుకు కరీంనగర్, హనుమకొండ, వరంగల్ వంటి పట్టణాలలో నిర్వాహకులను జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సంప్రదిస్తుంటారు. స్థానికంగా ఆ మేరకు ప్రత్యేకత కలిగిన కొంత సామగ్రి లేకపోవడంతో ఆయా ప్రాంతాల వారిని పిలిపించుకుంటారు. కాగా, ఇకపై అంత సుదూరంలో ఉన్న వారిని పిలవాల్సిన అవసరం లేదు. జమ్మికుంట పట్టణంలోనే వివిధ రకాల భిన్నమైన ప్రత్యేకతలతో ఈవెంట్స్ నిర్వహించేందుకు 'బృందావనం' ఈవెంట్స్ వారు ముందుకొచ్చారు. హల్దీ మంగళ స్నానాల నుంచి మొదలుకుని గుర్రపు బగ్గీలు, లైటింగ్, రష్యన్ భామలతో వెల్‌కమ్, బౌన్సర్స్, లైవ్ ఆర్కెస్ట్రా, బెస్ట్ డ్యాన్సర్స్.. ఇలా ఒక్కటేమిటి.. రకరకాల ప్రత్యేకతలలో ప్రజల ప్రతి వేడుకను పండుగలా నిర్వహించేందుకు అందుబాటులోకి వచ్చారు. యెనగంటి శ్రీనాథ్.ఆయన సారథ్యంలో ఈ 'బృందావనం' ఈవెంట్స్ సంప్రదాయ, ఆధునికతల కలబోత గా జనం ముందుకొచ్చింది.






### అందుబాటులోకి అనేక ప్రత్యేకతలు...

బృందావనం బాధ్యులు వై శ్రీనాథ్ ప్రతీ ఈవెంట్ లో అందరి మెప్పుపొందేలా అనేక ప్రత్యేకతల్ని అందుబాటులోకి తెచ్చారు. హౌస్ డెకరేషన్స్, పాండల్స్, కపుల్ వెల్‌కమ్, వెల్ కం ధాండియా, ఎంగేజ్‌మెంట్,ధోతి ఫంక్షన్, సన్నాయి.. ఇలా ప్రతి ప్రత్యేక సందర్భంలో తగిన విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. జమ్మికుంట పట్టణంలోని మురళీ థియేటర్ ఎదురుగా గల బృందావనం ఈవెంట్స్ ఆఫీసు 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది. డోర్ డెలివరీ సౌకర్యం సైతం కల్పించారు. ఇకపై స్థానికంగా రష్యన్ భామలు ఈవెంట్స్ లో భారతీయ సంప్రదాయాల ప్రకారం చీరకట్టులో కనిపించనున్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజల బడ్జెట్ ఆధారంగా ప్రత్యేకంగా వారి జీవితంలో గుర్తుండిపోయేలా శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తామని బాధ్యులు చెబుతున్నారు.

### అన్నివర్గాల వారికి అందుబాటులోనే ధరలు.
### నిర్వాహకుడు వై శ్రీనాథ్



అన్ని వర్గాల ప్రజలకు వారి ప్రతి వేడుకను పండుగలా అంగరంగ వైభవంగా నిర్వహిచేందుకు కృషి చేస్తాం. సరసమైన ధరలో ఆయా ఈవెంట్స్‌ను ఆర్థికంగా వారి బడ్జెట్ ఆధారంగా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందకు ప్రాధాన్యతనిస్తాం. జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల ప్రతీ ఆనందోత్సాహాల్లో "బృందావనం" ఈవెంట్స్ భాగమయ్యేందుకు,వారికి మరింత సంతోషాన్ని, ఆనందాన్నిచ్చే తోడుగా నిలిచేందుకు మా వంతు ప్రయత్నాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తాం. ప్రతి వేడుకను అత్యంగా ఘనంగా నిర్వహిస్తాం.

NINADAM CINEMA

# రామ్‌చరణ్‌తో ఆగిపోయిన సినిమా..

## స్పందించిన 'కింగ్డమ్' డైరెక్టర్

'మళ్లీ రావా', 'జెర్సీ' చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఆయన, హీరో రామ్‌చరణ్ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వెలువడినా.. అది కార్యరూపం దాల్చలేదనే సంగతి తెలిసిందే. దీంతో, చరణ్‌కు చెప్పిన కథతోనే విజయ్ దేవరకొండ (%ఎఱయుఖఎ ణవజవత్ముఎశీఅఖు%) హీరోగా 'కింగ్డమ్' తెరకెక్కించారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఆ రెండూ వేర్వేరు కథలని స్పష్టం చేసిన గౌతమ్.. చరణ్‌తో సినిమా ఆగిపోవడానికి కారణమేంటో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.



"సినిమాకు సంబంధించి ఓ పాయింట్‌ను రామ్‌చరణ్‌కు చెప్పా. ఆయనకు నచ్చింది. అదే ఐడియాతో కథ సిద్ధం చేశా. ఆయనకు అది సెట్ కాదేమో అని తర్వాత నాకే అనిపించింది. చరణ్‌తో సినిమా తెరకెక్కించడం ఎప్పుడో ఒకసారి లభించే అవకాశం కాబట్టి కంగారులో ఏదో ఒకటి తీయాలనిపించలేదు. అదే విషయాన్ని ఆయనకూ తెలియజేసి, మరో కథతో వస్తానని చెప్పా. ఆ స్టోరీ ఎప్పుడు పూర్తయితే అప్పుడు సినిమా చేస్తా. చరణ్, నేను తరచూ మాట్లాడుకుంటూనే ఉన్నాం" అని తెలిపారు.


ఆ కథను విజయ్ వినలేదు! "పెళ్లి చూపులు' సినిమా విడుదలైన రోజు.. 'మళ్లీ రావా' స్టోరీ ఫస్ట్ వెర్షన్‌ను విజయ్ దేవరకొండకు చెప్పే ప్రయత్నం చేశా. 'పెళ్లి చూపులు' విజయోత్సాహంలో ఉన్న విజయ్ 'మళ్లీ రావా' కథను వినే పరిస్థితిలో లేరు. తర్వాత వింటానని చెప్పారు. ఆ తర్వాత ఇతర హీరోలూ 'మళ్లీ రావా'ను రిజెక్ట్ చేశారు" అని గౌతమ్ గుర్తుచేసుకున్నారు.

3 రోజుల్లో రూ.67 కోట్లు
ఎమోషన్, యాక్షన్ మిళితంగా గౌతమ్ తెరకెక్కించిన 'కింగ్డమ్' జులై 31న విడుదలైంది. మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు (గ్రాస్) వసూలు చేసిందని నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది.

# ఓటీటీలోకి రొమాంటిక్ కామెడీ మూవీ..

## స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు వినోదం పంచేందుకు రొమాంటిక్ కామెడీ మూవీ సిద్ధమైంది. థియేటర్లలో తమిళ్‌లో విడుదలకాగా.. ఓటీటీలో తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీలో సందడి చేయనుంది. ఆ సినిమానే 'ఓహో ఎంథన్ బేబీ' . 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వివరాలు వెల్లడిస్తూ సదరు సంస్థ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. 'రొమాన్స్ ఉంది. ట్విస్టు ఉంది. డ్రామా ఉంది. హ్యాపీ ఎండింగ్ ఉందా?' అంటూ సినిమా కథాంశాలను ప్రస్తావించింది.



# ఈ సినిమాని పవన్ చూడాలని కోరుకుంటున్నా: అల్లు అరవింద్

హైదరాబాద్: తన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పరిచయం ఉన్నవారందరిలో సనాతన ధర్మం గురించి పవన్ కల్యాణ్ కు తెలిసినంతగా మరెవరికీ తెలియదని నిర్మాత అల్లు అరవింద్ అభిప్రాయపడ్డారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ సనాతన ధర్మం గురించి ప్రసంగిస్తే అందరూ ముగ్ధులవుతారని పేర్కొన్నారు. 'మహావతార్ నరసింహ' చిత్రాన్ని ఆయన చూడాలని, దాని గురించి మాట్లాడాలని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా తెరకెక్కిన యానిమేషన్ మూవీ ఇది.



కన్నడ దర్శకుడు అశ్విన్ కుమార్ రూపొందించిన ఈ సినిమాని తెలుగులో అల్లు అరవింద్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మంచి విజయాన్ని అందుకున్న సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో అరవింద్, అశ్విన్ కుమార్, నటుడు, రచయిత తనికెళ్ల భరణి, గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.


అరవింద్ మాట్లాడుతూ.. "హొంబలే ఫిల్మ్స్ సంస్థతో నాకు అనుబంధం ఉంది. నిర్మాత విజయ్ ఫోన్ చేసి, "మహావతార్ నరసింహ'ను తెలుగులో మీరు విడుదల చేయాలి' అని అడిగారు. అంతకుమించి ఏం మాట్లాడుకోలేదు. వెంటనే ఓకే అన్నాను. సినిమా విడుదలైన రోజు మార్నింగ్ షోకి వచ్చిన ప్రేక్షకాదరణను దృష్టిలో పెట్టుకుని ఈవెనింగ్ కొన్ని షోస్ పెంచాం. మరుసటి రోజు నుంచి మరిన్ని స్క్రీన్స్ పెంచుకుంటూ వెళుతున్నాం. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ మల్టీప్లెక్స్‌లో 200 మంది స్వాములు ఈ చిత్రాన్ని చూశారు. ఈ సినిమాకి ప్రమోషన్స్ చేయాల్సిన అవసరం లేదనిపించింది. ఈ సినిమా దర్శక, నిర్మాతలు ఎంతో కష్టపడ్డారు. 2021లో ఈ చిత్రానికి బీజం పడింది. ఒడిదొడుకులు ఎదుర్కొని, పట్టుదలతో సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు" అని పేర్కొన్నారు.

ఇలాంటి సినిమాని నిర్మించే అవకాశం వస్తే పవన్ కల్యాణ్‌తో చేస్తానని అల్లు అరవింద్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సినిమాలను లైవ్ యాక్షన్‌తో తెరకెక్కించడంతో పోలిస్తే యానిమేషన్‌తో తేలిక అని దర్శకుడు అశ్విన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రీసెర్చ్‌లో భాగంగా తెలుగు సినిమా 'భక్త ప్రహ్లాద'నూ చూశానని తెలిపారు. జులై 25న విడుదలైన ఈ సినిమా ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా రూ.79o కోట్లు (గ్రాస్) కలెక్షన్స్ చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా ఇప్పటికే రికార్డు నెలకొల్పింది. అమెరికాలోనూ ఈ చిత్రానికి గొప్ప స్పందన దక్కింది.

నన్ను పిలిచి లగేజ్ మోయమన్నాడు..

# తీసుకెళ్లిన తర్వాతే అతనెవరో తెలిసింది: రజనీ

ఒకానొక సమయంలో తాను కూలీగా లగేజ్ మోయాల్సి వచ్చిందని, ఆ తర్వాత ఆ వ్యక్తి అన్న మాటలకు ఎంతో బాధపడ్డానని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం చెన్నైలో ట్రైలర్ విడుదల వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్ మాట్లాడుతూ.. ఒక సందర్భంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నారు.



"ఒకరోజు నేను రోడ్డుపై నిలబడి ఉంటే, ఒక వ్యక్తి నన్ను పిలిచి, 'నా లగేజ్‌ను టెంపో వరకూ తీసుకెళ్తావా' అని అడిగాడు. నేను సరేనన్నాను. అతన్ని పరిశీలించి చూస్తే, తెలిసిన వ్యక్తిలా అనిపించాడు. కొన్ని క్షణాల తర్వాత తను నేనూ ఒకే కాలేజ్‌లో చదువుకున్నామని అర్థమైంది. అప్పట్లో అతడిని నేను సరదాగా ఆటపట్టించేవాడిని. లగేజ్ టెంపో దగ్గరకు తీసుకెళ్లిన తర్వాత అతడు రూ.2 చేతిలో పెడుతూ ఒక మాట అన్నాడు. 'అప్పట్లో నీకున్న అహంకారం ఎవరికీ లేదు. నీకు ఆ రోజులు గుర్తున్నాయా?' అని అడిగాడు. నాకు కన్నీళ్లు ఆగలేదు. నా జీవితంలో ఎంతో బాధపడిన సందర్భమది" అని రజనీకాంత్ గుర్తు చేసుకున్నారు.

ఎన్టీఆర్ అన్న కోసం మా మూవీ టైటిల్ మార్చుకున్నాం: విజయ్ దేవరకొండ
అనంతరం 'కూలీ' దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌ను రియల్ హీరో అంటూ అభినందించారు. "కూలీ' సినిమాకు సంబంధించి రియల్ హీరో లోకేశ్ కనగరాజ్. ఈ మూవీపై అంచనాలను పతాకస్థాయికి తీసుకెళ్లారు. ఒక విజయవంతమైన కమర్షియల్ దర్శకుడితో పనిచేయడం ఆనందంగా ఉంది. ఇందులో నటీనటులతో ఒక తుపాను సృష్టించాడు. లోకేశ్ ఈ కథ చెప్పడానికి నా దగ్గరకు వచ్చినప్పుడు మాట్లాడుతూ.. 'నేను కమల్ ఫ్యాన్ సర్' అన్నాడు. 'నేను నిన్ను అడిగానా' అని అన్నాను. 'లేదు సర్. మామూలుగా చెప్పాను' అన్నాడు. 'ఈ స్టోరీలో పంచ్ డైలాగ్‌లు ఉండవు' అని ముందే చెప్పాడు. అప్పుడే అర్థమైంది ఇదొక ఇంటెన్సిటీ డ్రామా" అని రజనీకాంత్ అన్నారు.

ఇందులో కీలక పాత్ర పోషించిన ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ.. 'లోకేశ్ నన్ను కలిసినప్పుడు ఈ కథ, రిలీజ్ డేట్ గురించి ఆయన్ను అడగలేదు. ఎందుకంటే ఇది రజనీసర్ ఫిల్మ్. అంతకుమించిన అంశం ఇంకేముంటుంది. నేను లోకేశ్‌ను అడిగింది ఒక్కటే.. 'షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నాం" అని చెప్పుకొచ్చారు. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై అంచనాలను పెంచేసింది. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741